https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ✍ ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

**తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి**

సరుకు రవాణాకు ఇరాన్ అనుమతి



02


సంపుటి 13 | సంచిక 198 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 26

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | శుక్రవారం, మార్చి 27, 2026

## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

**ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి**

**త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక**



**వాషింగ్టన్, మార్చి26 (ప్రజా ప్రతిభ):** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి మిగతా 2లో..

## నేడు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

**ప్రధాని వీడియో కాన్ఫరెన్స్**

**పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాకు వివరించే ఛాన్స్**



**న్యూఢిల్లీ, మార్చి26 (ప్రజా ప్రతిభ):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ మిగతా 2లో..

## ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ

**ఇజ్రాయెల్ దాడిలో నేవీ చీఫ్ అలీరెజా దుర్మరణం**



**టెహ్రాన్, మార్చి26 (ప్రజా ప్రతిభ):** ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నేవీ చీఫ్ అలీరెజా తంగ్సిరిని ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు ఇజ్రాయెల్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ తీర ప్రాంత నగరమైన బందర్ అబ్బాస్‌పై జరిపిన దాడుల్లో అలీరెజాతో పాటు మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు మృతి చెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఈ విషయంపై ఇరాన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. 2018 నుంచి అలీరెజా ఐఆర్‌జీసీ నేవీ చీఫ్ మిగతా 2లో..



## చిన్నారులకు నాణ్యమైన విద్య..

# పోషకాహారం

**ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి**

**సమగ్ర మానవాభివృద్ధి అంశంపై సమీక్ష**



**హైదరాబాద్, మార్చి26 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0-10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యలోపాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు మిగతా 2లో..

## భద్రాద్రికి.. మహర్దశ!

**అభివృద్ధికి రూ. 351 కోట్లు విడుదల**

**ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ**

**మరో హామీ నిలబెట్టుకున్న సీఎం రేవంత్**

**నేడు (శుక్రవారం) రాములోరికి రేవంత్ పట్టు వస్త్రాలు సమర్పణ**

**వివరాలు వెల్లడించిన దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్**



**హైదరాబాద్, మార్చి 26 (ప్రజా ప్రతిభ):** భద్రాచలం దేవస్థానం, పట్టణ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర సర్కారు ముందడుగు వేసింది. దేవాదాయ శాఖ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ, భద్రాచలం పునరాభివృద్ధి పునరుజ్జీవన కార్యక్రమాల కోసం మొదటి దశలో భాగంగా రూ.351 కోట్ల పరిపాలనా అనుమతిని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు మిగతా 2లో..

## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

**శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ**

**పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు**



హైదరాబాద్, మార్చి26 (ప్రజా ప్రతిభ): శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ మిగతా 2లో..


## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

**సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు**

**ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం**

**ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, మార్చి26 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన మిగతా 2లో..

## గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

**ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు**

**ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం**

**విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం**

**సీఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు**

**అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం**

**అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, మార్చి26 (ప్రజా ప్రతిభ):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ మిగతా 2లో..

## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

**విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన శ్రీధర్ బాబు**



హైదరాబాద్, మార్చి26 (ప్రజా ప్రతిభ): దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మిగతా 2లో..

## శాసనసభ్యులకు క్రీడా పోటీలు

**28 29 తేదీల్లో రెండ్రోజుల పాటు నిర్వహణ**

**మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి వెల్లడి**

హైదరాబాద్, మార్చి26 (ప్రజా ప్రతిభ): రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల మిగతా 2లో..



## భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల పర్యవేక్షణలో భద్రాచలం**

**2000 మంది పోలీసులతో ప్రత్యేక నిఘా**

**భక్తుల సౌకర్యం కోసం క్యూ ఆర్ కోడ్, ఆన్లైన్ లింక్ ఏర్పాటు**

**ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి**

**ఇతర శాఖలతో సమన్వయం : ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాచలం, మార్చి26 (ప్రజా ప్రతిభ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా మిగతా 2లో..

# భద్రాద్రికి.. మహర్దశ!

(మొదటిపేజీ తరువాయి)

దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది భద్రాచలం పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈ నిర్ణయం వెలువడటం విశేషం. ఈ ప్రక్రియలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నిరంతర పర్య వేక్షణ, కృషి కీలక పాత్ర పోషించాయి. ఆమె తీసుకున్న ప్రత్యేక చొరవతో ప్రతిపాదనలు వేగంగా ఆమోదం పొందగా.. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది.

**మూడు దశల్లో అమలు..**

మొదటి దశలో గోదావరి ఘాట్ విస్తరణ, ఆధునిక వసతులతో అభివృద్ధి, ఆలయ సముదాయం విస్తరణ, పరిసర ప్రాంతాల సదుపాయాల మెరుగుదల వంటి ప్రధాన పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం గోదావరి ఘాటు రూ.75 కోట్లు, ఆలయ సముదాయానికి రూ.180 కోట్లు, పరిసర అభివృద్ధికి రూ.96 కోట్లు కేటాయించారు. మొత్తం మూడు దశల్లో అమలు కానున్న ఈ ప్రాజెక్టులో రెండో దశలో కాపా రామలక్ష్మమ్మ భూమిలో రూపాంతరాత్మక అభివృద్ధి, మూడో దశలో భద్రాచలం పట్టణ సమగ్ర అభివృద్ధి చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.586 కోట్లుగా అంచనా వేయబడింది. ఆగమ శాస్త్రాలకు అనుగు ణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టబడతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పనుల అమలును రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తూ.. నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించింది. హర్షం వ్యక్తం చేసిన మంత్రి ఈ ఉత్తర్వుల పట్ల మంత్రి కొండా సురేఖ సంతోషం వ్యక్తంచేశారు.

తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, భద్రాచలం క్షేత్ర వైభవాన్ని మరింత అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో పర్యాటక రంగానికి కొత్త ఊపు లభించడంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుతుందని తెలిపారు. ఈ నిర్ణయం భద్రాచలం అభివృద్ధి చరిత్రలో కీలక మలుపుగా నిలుస్తూ, ప్రాంతానికి నిజమైన మహర్ధశకు నాంది పలుకుతోంది.



రేవంత్ రెడ్డిది పెద్ద మనసు: తుమ్మల నాగేశ్వరరావు

శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్ల డించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టేప నులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలి పారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయం తోపాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కల్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకుసంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు.

**రామయ్యకు రేవంత్ పట్టు వస్త్రాలు..**

అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామ చంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరపున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు.

**భక్తులకు సౌకర్యానికి ఏర్పాట్లు..**

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

## భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వెల్లడించారు.

శుక్రవారం జరగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, శనివారం నిర్వహించనున్న పట్టాభిషేక మహోత్సవాలను పురస్కరించుకుని భారీగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తూ ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. సుమారు 2000 మంది పోలీసులతో పాటు ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

భద్రాచలం పట్టణం మొత్తం డ్రోన్ కెమెరాలు, సీసీటీవీలతో నిరంతరం పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి, భక్తుల సౌకర్యార్థం క్యూ ఆర్ కోడ్, ఆన్లైన్ లింక్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు.

ఈ రెండు రోజుల పాటు విధించే ట్రాఫిక్ ఆంక్షలను ప్రజలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100 ద్వారా పోలీసు సేవలను పొందాలని సూచించారు.

## గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు.

## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దావోస్ పర్యటనల్లో తెలంగాణకు రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకుందని వెల్లడించారు. ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనల్లో 44 ఎంవోయూలు ప్రభుత్వం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. అసెంబ్లీలో దావోస్ పెట్టుబడులపై శ్రీధర్ బాబు మాట్లాడారు. పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయని, 2024 దావోస్ లో 18 ఎంవొయూలు.. రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలియజేశారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయింపు జరిగిందని, భూముల కేటాయింపుతో ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం కేటాయించామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తింపు చర్యలు చేశామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో 11 కంపెనీలు కార్యకలాపాలు జరిగాయని అన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

(మొదటిపేజీ తరువాయి)



ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి కృష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు


(మొదటిపేజీ తరువాయి)



శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

## శాసనసభ్యులకు క్రీడా పోటీలు

(మొదటిపేజీ తరువాయి)



క్రీడోత్సవాలు నిర్వహించ బోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

## తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

### సరుకు రవాణాకు ఇరాన్ అనుమతి

**టెహ్రాన్, మార్చి26 (ప్రజా ప్రతిభ):** భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు. దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు. 'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు, అభద్రతతో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు.

## ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

పదవిలో కొనసాగుతున్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను ఆయనే పర్యవేక్షిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇరాన్-అమెరికా మధ్య ఒకవైపు చర్చలు జరుగుతుండగానే మరోవైపు దాడులు కూడా కొనసాగుతున్నాయి. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా ఇజ్రాయెల్‌లోని కెఫర్ ఖాసీం ప్రాంతంలో ఐదుగురు, టెల్ అవీవ్‌లో ఇద్దరు గాయపడ్డారు. ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణు మౌలిక సదుపాయలకు సంబంధించిన పరిశ్రమలపై దాడులు చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటన చేసింది.

## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

(మొదటిపేజీ తరువాయి)

పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది (ఎసజీని జా ఇఃనీన్గా÷తిఇఃబి). ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.

## నేడు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

(మొదటిపేజీ తరువాయి)

అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

(మొదటిపేజీ తరువాయి)

చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్-డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 26, ( ప్రజా ప్రతిభ )

మండల కేంద్రంలో ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల కు వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు సర్పంచు నరేష్ కుమార్ అన్నారు. గురువారం కౌకుంట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, వార్డ్ మెంబర్లు రవీందర్ రెడ్డి, బాబుజని గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వేలం పాటలు..

### పశువుల సంత వేలం రూ 57 లక్షల29 వేలు





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 26, (ప్రజా ప్రతిభ )

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గురువారము పశువుల సంత గొర్రెల సంత తై బజార్ సంత కోళ్ల సంత వేలం పాటలు ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ నరేష్ బాబు సమక్షంలో పశువుల సొంత వేలం నిర్వహించగా కుర్వ రాందాస్ 57 లక్షల 29 వేలకు పశువుల సంత పాట పాడి దక్కించుకున్నారు. గొర్రెల సంతకు సంబంధించి గ్రామానికి చెందిన రామదాసు 40 లక్షల ఒక వెయ్యి రూపాయల పాట పడి దక్కించుకున్నారు. తై బజార్ వేలం పాటలను గ్రామానికి చెందిన ఖాజా ఖుద్బుద్దిన్ 10 లక్షల 4 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. కోళ్ల సంతను గ్రామ సత్యనారాయణ 12 వేల116 రూపాయలకు పాట పాడి దక్కించుకున్నారు. నిర్వహించిన వేలం పాటలు ప్రశాంతంగా జరిగాయి. ఈ వేలం పాటలో వైస్ చైర్మన్ యుగేంధర్ రెడ్డి, పాటదారులు పాల్గొన్నారు. వేలం పాట వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై నాగన్న పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

### మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి మార్చి 26 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి తాలూకా తలకొండపల్లి గ్రామపంచాయతి బద్నాపూర్ గ్రామం లో తోటపల్లి జంగయ్య (వాటర్ మెన్ ) మరణించడం జరిగింది, నాయకుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మెన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండ పల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న 3000/- రూపాయలు మరియు, 12 వ వార్డు మెంబర్, నాయిని లక్ష్మీకాంత్ గౌడ్ 2000 / గ్రామపంచాయతీ తరపున 10,000 రూ,ఆర్థిక సాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమశీలో సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్యా, వార్డ్ మెంబర్, ఇటమోని వెంకటేష్ యాదవ్,మాజీ వార్డు సభ్యులు నాయిని గణేష్ గౌడ్, దశరథ, రాములు, దేవేందర్,ఆంజనేయులు, మల్లేష్,గంగ రాములు, తోటపల్లి వేంకటయ్య, కృష్ణయ్య,గ్రామ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఇంటి నిర్మాణానికి

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

### అరుణ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి మార్చి 26 ప్రజాప్రతిన





రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల్ లో గర్వ్య తండా గడ్డమీది తండా గ్రామపంచాయతీ ఇస్లావత్ జానీ తండ్రి కృష్ణ. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇవ్వడం జరిగింది నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న తన ట్రస్టు ద్వారా స్సిమెంట్, ఇప్పించడం జరిగిందిఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్న కి ధన్యవాదాలు తెలిపారు మాజీ సర్పంచ్ ఈశ్వర్ బిమ్లాల్ శ్రీరామ్ చక్రితదితరులు పాల్గొన్నారు

## రైతులు తీసుకున్న రుణాలను

# సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలి

దేవరకద్ర ప్రతినిధి,మార్చి 26, (ప్రజా ప్రతిభ )



సహకార సంఘం పరిధిలోని రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక రైతు తోడ్పడాలని
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక అధికారి శిరీష, సీఈఓ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా గురువారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన మహాజన సభలో వారు మాట్లాడుతూ. సహకార సంఘం ద్వారా అందించే రుణాలను ప్రతి ఒక్క రైతు కూడా వినియోగించుకోవాలన్నారు. రైతులకు అన్ని రకాల రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణాలతో పాటు ఎల్టి లోన్లను కూడా అందిస్తున్నాము కావలసిన రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని రైతులకు సూచించారు. రైతులు సంఘం నుంచి తీసుకున్నటువంటి రుణాలు సకాలంలో చెల్లించేనే మరోసారి రైతులకు అందించి రైతు అభివృద్ధి కోసం తోడ్పడేందుకు ఆస్కారం ఉంటుందని కావున రైతులు రుణాలు మరియు వడ్డీలను ఆరు నెలలకు ఒకసారి చెల్లించాలన్నారు రైతులు చెల్లించే రుణాల ద్వారానే సంగం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కావున ప్రతి రైతు తమ పంటలు పండించిన తర్వాత పంటలను విక్రయించిన తర్వాత తీసుకున్న రుణాలు చెలించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదేవిధంగా కొంతమంది రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు కావాల్సిన యురియా యాప్ ను ఏర్పాటు చేయడంతో చాలామంది రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పై అధికారుల దృష్టికి తీసుకెల్లి ఎప్పటిలాగానే సహకార సంఘం వద్దనే రైతులకు కావలసిన యూరియా సరఫరా చేయాలనే రైతులు కోరారు. కార్యక్రమంలో అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల లెదర్ పార్కును ప్రారంభించండి

జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 26, ప్రజా ప్రతిభ



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్ల లెదర్ పార్కును ప్రారంభించండి.చెత్త కాలుస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోండి.ఉదండాపూర్ వద్ద టూరిజం హోటల్ మంజూరు చేయండి.అసెంబ్లీ జీరో అవర్ లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.ఉదండాపూర్ రిజర్వాయర్ వద్ద పర్యాటకులను ఆకర్షించే విధంగా ఒక టూరిజం హోటల్ నిర్మించాలని, పర్యాటకుల కోసం బోట్లను ఏర్పాటు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. అలాగే పోలేపల్లి సమీపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసిన లెదర్ పార్కును తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో పాటుగా ఫార్మా సెజ్ ప్రాంతంలోని కొన్ని పరిశ్రమలు పొలాల్లో చెత్తను డంప్ చేసి దాన్ని కాలుస్తుండటంతో వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందని, దీనికి కారణమైన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కూడా ఎమ్మెల్యే కోరారు.గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశం జీరో అవర్ లో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. ఉదండాపూర్ రిజర్వాయర్ వద్ద పర్యాటకులు బస చేయడానికి ఒక టూరిస్ట్ హోటల్ ను ఏర్పాటు చేయాలని, అటవీ ప్రాంతం కూడా రిజర్వాయర్ కు సమీపంలోనే ఉన్న కారణంగా పర్యాటకులు ట్రెక్కింగ్ చేసుకోవడానికి కూడా అవకాశం ఉంటుందని చెప్పారు. జడ్చర్ల ప్రాంతం హైదరాబాద్ నగరానికి కేవలం 80 కి.మీ.ల దూరంలోనే ఉంటుందని, విమానాశ్రయం నుంచి కేవలం 40-50 నిమిషాల్లోనే ఉదండాపూర్ రిజర్వాయర్ వద్దకు చేరుకోవచ్చునని చెప్పారు. ఈ కారణంగా వారాంతపు సెలవు దినాల్లో ప్రజలు ఇక్కడకు వచ్చి సెలవు రోజును గడపడానికి ఈ ప్రాంతం అనువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సోమశిల తరహాలోనే ఉదండాపూర్ రిజర్వాయర్ లో నీళ్లు వచ్చిన తర్వాత టూరిజం బోట్ల ను కూడా ఏర్పాటు చేయాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ సౌకర్యాలు కలిగిస్తే ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాంతం కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని చెప్పారు. ఈ ప్రాంతంలో టూరిస్ట్ హోటల్ ను మంజూరు చేయాలని టూరిజం శఆఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. అలాగే 2002 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం హయాంలో పోలేపల్లిలో 25 ఎకరాల్లో లెదర్ పార్కును మంజూరు చేయడం జరిగిందని, ఈ లెదర్ పార్కును ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కూడా అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాంతంలోని భూముల్లో ఫార్మా సెజ్ లో ఉన్న సుప్రీమ్, ఆమ్నెల్, శిల్పా అనే కంపెనీలకు చెందిన వారు చెత్తను భారీ స్థాయిలో డంప్ చేసి, రాత్రి వేళల్లో ఆ చెత్తను కాలుస్తున్నారని, దీని వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందని ఫిర్యాదు చేసారు. అక్రమంగా అక్కడ చెత్తను డంప్ చేసి వాతావరణ కాలుష్యానికి కారణమౌతున్న ఈ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని తాను కాలుష్య నియంత్రణ మండలికి కూడా ఫిర్యాదు చేసానని చెప్పారు. ఈ విషయంగా చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి కోరారు.

## కొత్త రూట్లు ఇవ్వండి

# బస్టాండులను ఆధునీకరించండి

జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 26, ప్రజా ప్రతిభ



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం కొత్త రూట్లు ఇవ్వండి.బస్టాండులను ఆధునీకరించండి.అవసరమైన అన్ని ప్రాంతాల్లో బస్ స్టాపులు పెట్టండి.కొత్త బస్ సర్వీసులను ప్రారంభించండి.జడ్చర్లకు బస్ డిపో మంజూరు చేయండి.మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.జడ్చర్ల నియోజకవర్గంలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన కొత్త బస్ రూట్లను, బస్ స్టాపులను మంజూరు చేయాలని, ఇప్పటికే ఉన్న బస్టాండ్లను అధునీకరించి ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపర్చాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సమర్పించారు.ఆర్టీసీ సమస్యల విషయంగా అసెంబ్లీ ప్రాంగణంలో గురువారం మంత్రి పొన్నంతో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేల సమావేశంలో అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలో ఆర్టీసీ రవాణా వ్యవస్థ ను మరింత మెరుగు చేయాల్సిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు. రాజాపూర్ మండలానికి సంబంధించి రంగారెడ్డి గూడ వద్ద బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని, రంగారెడ్డి గూడ నుంచి అగ్రహారం పొట్లపల్లి, కల్లేపల్లి, మోదంపల్లి, ఈద్గానిపల్లి, మల్లేపల్లి, రాజాపూర్ మీదుగా కొత్త బస్ రూటును మంజూరు చేయాలని కోరారు. రాజాపూర్ నుంచి కుచ్చర్కల్, చెన్నవెల్లి, తిర్మలాపూర్, దోండ్లపల్లి, కుత్నేపల్లి మీదుగా నవాబుపేటకు కొత్త బస్ సర్వీసును ప్రారంభించాలని కోరారు. మిడ్జిల్ మండలంలో బైరంపల్లి-కంచనపల్లి-దోనూరు-వస్పుల-వల్లభ రావు పల్లి- రాణిపేట వరకు ఒక కొత్త రూటు, చిల్వేర్-అయ్యవారిపల్లి-వెలుగొమ్ముల-కొత్తూరు-మల్లాపూర్- మిడ్జిల్ వరకూ మరో రూటు, మిడ్జిల్-వాడ్యాల-వేముల-మసిగుండ్లపల్లి-చెన్నవ్పల్లి-వెంకటాపూర్-అంతారం-వెల్జాల-హైదరాబాద్ వరకూ మరో కొత్త రూటును ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. జడ్చర్ల మండలానికి సంబంధించి జడ్చర్ల పట్టణంలో ఉన్న పాత బస్టాండ్ లోకి బస్సులు వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, పట్టణంలోని కొత్త ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునీకరించి ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపర్చాలని, పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ప్లాట్ ఫాంల సంఖ్యను పెంచాలని కోరారు. జడ్చర్ల పట్టణంలోని నిమ్మబాయిగడ్డ, గవర్నమెంట్ హాస్పిటల్, హౌసింగ్ బోర్డ్ కాలనీల వద్ద బస్ స్టాపులను ఏర్పాటు చేయాలన్నారు. జడ్చర్ల నుంచి గంగాపూర్ మీదుగా బస్ సర్వీసులను పెంచాలన్నారు. జడ్చర్ల ప్రజలు చిరకాలంగా కోరుతున్న విధంగా జడ్చర్ల బస్ డిపోను మంజూరు చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి మంత్రి పొన్నంను కోరారు. అలాగే నవాబుపేట మండలంలో జడ్చర్ల నుంచి నవాబుపేట మీదుగా కారూర్-- ఇప్పటూర్-యన్మన్గండ్ల- మహబూబ్ నగర్ వరకు ఒక కొత్త బస్ రూటు, షాద్ నగర్- ఉడిత్యాల- నవాబుపేట- మహబూబ్ నగర్ వరకూ మరో రూటు, రాజాపూర్ నుంచి లోకిరేవు మీదుగా నవాబుపేట వరకూ మరో రూటు, రాజాపూర్-దోండ్లపల్లి-లోకిరేవు-నవాబుపేట వరకూ ఇంకో కొత్త రూటును కూడా మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. చెన్నవెల్లి, రాజాపూర్, కుచ్చర్కల్, కారూర్, ఇప్పటూరు, చెన్నారెడ్డిపల్లి, యన్మన్ గండ్ల, రుద్రారం, కాకర్లపాడు లలో బస్ స్టాపులను ఏర్పాటు చేయాలని కోరారు. బాలానగర్ మండలంలోని ఈదమ్మగడ్డ తాండా, ఉడిత్యాల, వీరన్నపల్లి, గుండేడ్, నేరెళ్లపల్లి, దేగావత్ తాండ, వాయిల్ కుంట తాండా, మోతీఘన్ పూర్, గంగాధరపల్లి, గౌతాపూర్, బోడజానంపేట, అప్పాజీపల్లి, బోడగుట్ట తాండ, పలుగుమీది తాండ, అప్పాజీపల్లి తాండ, పెద్ద రేవల్లి, మోదంపల్లి, ఏడుగుట్ల తాండ, తిర్మలగిరి, చిన్నరేవల్లి, పెద్దబాయి తాండ, పెద్ద చెల్క తాండ, పోచమ్మగడ్డ తాండ, హేమాజీపూర్, లింగారం, గాంధీపాలెం, తిమ్మారెడ్డిపల్లి, బిల్డింగ్ తాండా, మన్నెగూడ తాండ, అమ్మాయిపల్లి, చెన్ననాగుల తాండ, ఎక్వాయ్ పల్లి తాండ, చింతకుంట తాండ, ఎర్రకుంట తాండ, గాలిగూడ, పెద్దాయిపల్లి, షేరిగూడ, గుండేడ్ కట్ట మైసమ్మ, జీడిగుట్ట తాండ, మేడిగుట్ట తాండ, మాచారం, నందారం, కుంతలోపు తాండ, గుదిబండ తాండలలో బస్ స్టాపులను ఏర్పాటు చేయాలని అనిరుధ్ రెడ్డి మంత్రి పొన్నం ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనిరుధ్ రెడ్డి కోరిన విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

## బిజెపి ఎంపీ అరుణమ్మ సహకారంతో

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 26, ప్రజా ప్రతిభ



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం తేదీ: 26-03-2026మిడ్జిల్ మండలంలోని బోయినపల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల సురేష్, సామ స్వప్న ఎంపీ అరుణమ్మ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 26500 రూపాయలను మంజూరు చేయించి చెక్కులను మిడ్జిల్ మండల కేంద్రంలో బిజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి లబ్ధిదారులకు చెక్కులను అందచేయడం చేయడం జరిగింది.ఎల్లప్పుడు అండగా నిలుస్తున్న ఎంపీ కి మిడ్జిల్ మండల శాఖ తరుపున ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నరేందర్,సురేష్,మల్లేష్,నరేష్ చారి, అరవింద్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఉచిత వైద్య శిబిరం...

## సర్పంచ్ కొత్త శృతి అరవింద్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి,మార్చి 26 (ప్రజా ప్రతిభ )



గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో ఉచిత వై ధ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్సర్పంచ్ కొత్త శృతి అరవింద్ రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో వైద్య అధికారులతో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శృతి అరవింద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్యం పై అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యమని గ్రామం లోని ప్రతి ఒకరు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా డాక్టర్ వైద్యాధికారి రాధిక మాట్లాడుతూ పేరూరు





ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రత్యేక వైద్య నిపుణులైన గైనకాలజిస్ట్, కంటి నిపుణులు, చిన్న పిల్లల వైద్యులు, దంత వైద్యులు, ఎముకల ఆర్థోపెడిక్, ఫిజిషియన్, క్షయ నియంత్రణలో భాగంగా ఉచిత ఎక్స్ రే ద్వారా క్షయ పరీక్ష నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు ఈ పాల్గొని రోగులను పరీక్షించి, అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వివిధ వ్యాధులపై పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. అనంతరం ఉచిత మెగా శిబిరానికి విచ్చేసిన సర్పంచ్ శృతి అరవింద్ రెడ్డిని, డాక్టర్ వైద్యాధికారి రాధిక, ఎంపీడీవో శివప్రసాద్ కు, పంచాయతీ కార్యదర్శి అశోక్ కు శాలువాతో ఘనంగా సన్మానించిన వైద్య బృందం. ఈ కార్యక్రమంలో అరవింద్ కుమార్ రెడ్డి, డాక్టర్ వైద్యాధికారి రాధిక, డాక్టర్ రఘువరన్, డాక్టర్ షఫీ, రాజన్న, ఎంపీడీవో శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో బిజెపి నాయకుడు ఇంజమురి నర్సింహా

### వెల్జాల్ చలివేంద్రం,3రోజులుగా మజ్జిగ పంపిణి

### ప్రజా సేవలో బిజెపి నాయకులు ఇంజమూరి నరసింహ ముదిరాజ్

తలకొండపల్లి మార్చి 26 ప్రజా ప్రతిభ




రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ బీజేపీ నాయకుడు ఇంజమురి నర్సింహా వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు మజ్జిగ పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంజమురి నర్సింహా మాట్లాడుతూ వెల్జాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని,భారతీయ జనతా పార్టీ నేర్పిన స్ఫూర్తితోఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్,శ్రీశైలం గౌడ్,చింతకాయల రాము,ఆయిల్ రాఘవేందర్ గౌడ్,శివ విజయ్ కుమార్, సత్యం గౌడ్,గుంత రవికుమార్,షఫీ,లింగమయ్య, బాలస్వామి,ఆంజనేయులు,కృష్ణ,రాజు,చందు,అయ్యపు రెడ్డి,పృధ్వి,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ 15వ వర్ధంతి

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ మార్చి 26 (ప్రజా ప్రతిభ) :



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు గీత పనివారల సంఘం వ్యవస్థాపకులు, కామ్రేడ్, బొమ్మ గాని ధర్మ బిక్షం మాజీ ఎంపీ గారికి ఘన నివాళులు అర్పించారు, ఎం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్షణాచారి భవన్లో బొమ్మగాని ధర్మం బిక్షం గారి వర్ధంతి చిత్రపటానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ, తెలంగాణ రాష్ట్ర గీత పనిమారల సంఘం రాష్ట్ర వర్గ సభ్యులు కౌకుంట్ల కేశవులు గౌడు, అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ బిక్షం గారు, చేసిన పోరాటాలు స్వతంత్రానికి పూర్వం సూర్యాపేటలో నిరుపేద విద్యార్థులకు హాస్టల్ ను ప్రారంభించి విద్యానందించిన విద్యావేత్తగా పేరుగాంచారు, నిరుపేదలు విద్యకు దూరమైతున్న తరుణంలో విద్యను అందించాలని విద్య వ్యవస్థలను నిర్మించడం జరిగింది, ఆనాడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి ప్రజల మనుమలు పొంది సూర్యాపేట నుండి నల్గొండ జిల్లా నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు, తదనంతరం రెండు పర్యాయాలు ఎంపిక గెలుపొందారు, ఆనాడు క్లోరైడ్ బాధితుల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు నిర్మించి ఫ్లోరైడ్ సమస్యను తగ్గించే వరకు అలిపెరగని ఉద్యమాలు నిర్మించిన ప్రదాత ప్రజా పోరాటాలు ఊపిరిగా జీవితం కొనసాగించిన మహానేత కామ్రేడ్ బొమ్మ గాని ధర్మం బిక్షం గారి వర్ధంతి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, అనేక పోరాటాలు ద్వారా ఉద్యమాలు నిర్మించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతాము అని ఏం బాల నరసింహ అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్, మారేడు శివశంకర్, తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం జిల్లా నాయకులు రామన్ గౌడు, సురేందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, కేసు మల్ల శివకృష్ణ, అనంత శ్రీనివాసులు, కపిలవాయి గోపి చారి దాంగట్ల వెంకటస్వామి, ఈర్ల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 26,(ప్రజా ప్రతిభ)



రంగారెడ్డి జిల్లా వ్యాపితంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం హాస్టల్లో పనిచేసే కార్మికులు శంషాబాద్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని అసెంబ్లీలో తమ సమస్యలు చర్చించడం కోసం కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వినతి పత్రం అందజేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ కచ్చితంగా మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేస్తానని ఏఐటియుసి ఆధ్వర్యంలో కూడా జిల్లా వ్యాప్తంగా సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# జానకిరామ్ రెడ్డిని కలిసి సన్మానించిన

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మార్చి 26 (ప్రజా ప్రతిభ )

తలకొండపల్లి మండల్ పోలీస్ స్టేషన్కు నూతనంగా విధులు నిర్వహిస్తున్న జానకిరామ్ రెడ్డి సార్ ని స్థానిక ఎస్సై శేఖర్ సార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించిన తలకొండపల్లి మండల్ బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవుని పడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి రవి మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ దేవుని పడకల్ ఒకటో వార్డ్ మెంబర్ స్వామి గౌడ్ జాల జంగయ్య కుమ్మరి రవి పద్మ ఆంజనేయులు శ్రీశైలం విజయ్ సాయిరాం మల్లేష్ పాల్గొనడం జరిగింది

# మెదక్ పల్లి అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అన్నప్రసన్న కార్యక్రమం



తలకొండపల్లి మార్చ్ 26 ప్రజా ప్రతిభ

తలకొండపల్లి మండలంమెదక్ పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం వేడుకలు అలాగే అన్న ప్రసాన్న వేడుకలు అంగన్వాడి టీచర్ జయమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్ పాల్గొని చిన్నారులను ఉద్దేశించి మొట్టమొదటగా చిన్నారులు అంగన్వాడి కేంద్రాల్లోనే అభ్యసిస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. .చిన్నారుల మొదటి మెట్టు అంగన్వాడి కేంద్రం నుండే అభ్యాసం ప్రారంభం అవుతుందని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీల అంగన్వాడి పిల్లల తల్లులతో ఏదైనా సమస్యలు ఉంటే గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్ లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు అని గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఫ్యాన్ ఇప్పియడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిపిఓ శ్రీశైలం అంగన్వాడి టీచర్ జయమ్మ పంచాయతీ కార్యదర్శి జంగయ్య ఆశావర్కర్లు వార్డు సభ్యులు తిప్పిరెడ్డి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# 1 నుండి"చికెన్"షాపుల బంద్ నిర్వహిస్తాం

### ఇస్నాపూర్ మున్సిపాలిటీ

### చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రకటన



అమీన్పూర్ ,మార్చ్ 26 (ప్రజా ప్రతిభ):

చికెన్ వ్యాపార కార్పొరేట్ సంస్థల కుట్రలో భాగంగా రాష్ట్రంలోని చికెన్ వ్యాపారులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటి నుండి చికెన్ షాప్ ల నిరవధిక బందు కు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఇస్నాపూర్ మున్సిపాలిటీ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రకటించింది. ఇందులో భాగంగా గురువారం ఇస్నాపూర్ లో అసోసియేషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్ వ్యాపార కార్పొరేట్ సంస్థలు కుట్రలో భాగంగాఏకం కావడం వల్లా చికెన్ వ్యాపారంలో మార్జిన్ తగ్గడంతో చికెన్ వ్యాపారులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని వారు తెలిపారు. అంతే కాకుండా చికెన్ షాపుల అద్దే చెల్లించలేని స్థితి నుండి షాపుల్లో పనిచేసే కార్మికులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని వారు వాపోయారు. అంతే కాకుండా చికెన్ షాపులను ఇదేవిధంగా నిర్వహించినట్లయితే తాము పెద్ద ఎత్తున నష్టపోవడమే కాకుండా, చికెన్ వ్యాపారులు అప్పుల పాలయ్యే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటి నుండి చికెన్ షాప్ ల ను నిరవధికంగా మూసివేయునున్నట్లు వారు ప్రకటించారు. తమ డిమాండ్లు నెరవేరేవరకు ఈ నిరవధిక చికెన్ షాప్ ల బంధు కొనసాగుతుందని వారు తెలిపారు. అన్ని చికెన్ షాప్ ల యజమానులు తమ భవిష్యత్తు కార్యాచరణ గురించి ఈ బందు కు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సమావేశంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్, ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యదర్శి మల్లేష్ గౌడ్, సభ్యులు ఆరిఫ్, ఎం.డి ఇబ్రహీం, ఎం.డి హబీబ్, ఎం.డి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
శుక్రవారం
27 మార్చి 2026

# ఆలస్యంగా వెలుగులోకి

### పిల్లలకి ఆశ చూపించి పనికి తీసుకెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టాడు

### పిల్లలతో పని చేయించుకున్న మిడ్జిల్ గ్రామానికి చెందిన వ్యక్తి

### 8 ఏళ్ల బాలుడు చేతి చిటికెన వేలు కట్ అయిపోయింది



జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 26, ప్రజా ప్రతిభ



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలంలోని మిడ్జిల్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం మిడ్జిల్ గ్రామానికి చెందిన ఎలికంటి రమేష్ కొడుకు ఎలికంటి కార్తీక్ను ఇంటి దగ్గర ఉంచి ఎప్పటిలాగే పనులను చేసుకోవడానికి భార్యాభర్తలిద్దరూ వెళ్లారు. ఇదే విషయాన్ని గమనించిన మిడ్జిల్ గ్రామానికి చెందిన పట్నం జంగయ్య అనే వ్యక్తి వారి పోలం దగ్గర యూరియా చల్లడానికి ఇదే గ్రామానికి చెందిన ఇద్దరి పిల్లలను బొండాలు తిని పెడతానని ఆశ చూపించి ట్రాక్టర్పై ఎక్కించుకొని పొలం దగ్గరికి తీసుకెళ్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి తాటిచెట్టును ఢీకొనడం జరిగింది. ఈ ట్రాక్టర్ పైన ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరు ఎలికంటి కార్తీక్కు పూర్తిగా కుడి చేతి చిటికెన వేలు పూర్తిగా తెగిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ పట్నం జంగయ్య అనే వ్యక్తి కార్తీక్ వాళ్ళ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి వచ్చి బాబును చూసి బోరున విలపించారు. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన విషయంపై ట్రాక్టర్ డ్రైవర్ పట్నం జంగయ్య అనే వ్యక్తి పూర్తిగా హాస్పిటల్ కి సంబంధించిన ఖర్చులను భరిస్తానని చెప్పి ఎలాంటి ఖర్చులు భరించకుండా కాలయాపన చేస్తూ వారిని దురుసుగా ప్రవర్తిస్తూ బూతులు తిట్టడంతో పాటు కొట్టడానికి ప్రయత్నం చేశారని బాధితుడి తల్లిదండ్రులు తెలిపారు. గత 15 రోజుల నుంచి నేను ఏదో ఒక సహాయం చేస్తా అని చెప్పి బొకాయిస్తూ వస్తు ఆసుపత్రికి సంబంధించిన ఖర్చులను భరించలేకుండా ఉండి మమ్మల్ని ఘోరంగా తిడుతున్నారని కార్తీక్ కుటుంబ సభ్యులు పత్రికారూపకంగా తెలిపారు. చేతే పోయింది కదా ఎందుకు బాధ పడుతున్నారు పింఛన్ ఇప్పిస్తా అని విడ్డూరంగా మాట్లాడడం కార్తీక్ కుటుంబ సభ్యులను మరింతగా బాధించాయని తెలిపారు. అసలు బాబుని ట్రాక్టర్ పై ఎందుకు ఎక్కించుకొని వెళ్లాడు. మా బాబును చంపడానికే ప్రయత్నం చేశాడనీ కార్తీక్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి విషయంపై మాకు చట్టపరమైన న్యాయం కావాలని మిడ్జిల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విధంగా పిల్లలతో పని చేయించుకుంటూ బాల కార్మికులుగా చేస్తున్న ఇలాంటి వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటే ఇంకొకరు ఈ విధంగా చేయారని గ్రామస్తులు మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి

# సర్పంచ్ భూమి పూజ



నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ మార్చి 26 (ప్రజా ప్రతిభ) :

వెల్దండ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నాలుగో వార్డులో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ గురువారం అంతర్గత రహదారుల నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేసి ప్రారంభించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రాధాన్యత క్రమంలో గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్, కూన సావిత్రమ్మ, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు జంగిలి సునీత ఆనంద్, పాలాది మల్లీశ్వరి రంగనాథం, ముదిగొండ కవిత రమేష్, వాణి పురుషోత్తం చారి, గోసుల కొండయ్య, మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి మంజుల శ్రీను, పిల్లి దేవేందర్, శేఖర్, రాఘవరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మట్ట భరత్ గౌడ్, రాజు, వెంకటేష్, కొండల్, ప్రశాంత్, నాగార్జున, భరత్, డేవిడ్, నాని, బన్నీ మహేందర్, చిన్న కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి, సీతారామ కళ్యాణం సందర్భంగా

## పురాతన శ్రీరామాలయం అంగరంగ వైభవంగా ముస్తాబు

### కళ్యాణ మహోత్సవంలో భాగంగా

### భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహణ




నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ మార్చి 26 (ప్రజా ప్రతిభ) :

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీభక్తులందరూ ఈ పుణ్య కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కమిటీ విజ్ఞప్తిశ్రీరామ నవమి కమిటీ 2026 అధ్యక్షుడిగా పాలమూరు సతీష్ఉపాధ్యక్షుడిగా కానాపురం ప్రవీణ్ ఎంపిక ప్రధాన కార్యదర్శిగా తోట శివ బాధ్యతలు కోశాధికారిగా తీగల రంజిత్ నియామకం ముఖ్య సలహాదారులుగా తీగల జగదీష్, శివ పాలమూరుకార్యదర్శులుగా మల్లేష్ పాలమూరు, రాగిశెట్టి పాండు, ముఖేష్ కానాపురం, మూలింటి వెంకటేష్ప్రకాష్ ఉప్పల, మధు జాజుల, శ్రీను రాజమౌనీ, కిట్టు కందూరీ, లక్ష్మీనారాయణ తీగల, శంకర్ మాదాసు కీలక పాత్రఅన్నప్రసాద కార్యక్రమానికి సహకరించిన మున్నూరు కాపు సోదరులకు కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు

## అంగన్వాడి కేంద్రాలను

## ఒంటిపూట మాత్రమే నిర్వహించాలి

### తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ

### జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్

టేకులపల్లి, మార్చి 26(ప్రజా ప్రతిభ ):



రాష్ట్రంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను నిర్వహిస్తున్నట్లుగానే తెలంగాణలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఒంటిపూట మాత్రమే నిర్వహించేటట్లుగా ఉత్తర్వులు ఇవ్వాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ 6 నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన ప్రాథమిక,ప్రాథమి కోన్నత ,ఉన్నత పాఠశాలల విద్యార్థుల కు వేసవి ఎండల దృష్ట్యా ఒంటి పూట బడులు నిర్వహించి,వారి కంటే తక్కువ వయసు కలిగిన 3 నుండి 5 సంవత్సరాల లోపు అంగన్వాడీ కేంద్రాల చదువుకునే పిల్లలకు మాత్రం రెండు పూటలు నిర్వహించడం సరైనది కాదని,అరకొర వసతులతో విద్యార్థులు ఈ ఎండలను తట్టుకొని రెండు పూటలు అంగన్వాడీ కేంద్రంలో ఉండలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పిల్లలకు వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురవుతారేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని,ఈ ఎండ వేడిమి దృష్ట్యా పిల్లలను కేంద్రంలో రోజంతా ఉంచడం తల్లిదండ్రులకు ఇష్టం లేక ఇండ్లకు తీసుకు వెళుతున్నందున అంగన్వాడి కేంద్రాలను ఒంటి పూట మాత్రమే నిర్వహించేటట్టు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వేసవి ఎండల దృష్ట్యా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు సరైన వసతి సౌకర్యాలు,చల్లటి మంచినీటి సౌకర్యంతోపాటు చల్లటి మజ్జిగ ఇవ్వాలని కోరారు.

## సలేశ్వరం జాతర భక్తులకు అసౌకర్యం

# లేకుండా సలేశ్వరం జాతరకు విస్తృత ఏర్పాట్లు

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ మార్చి 26 (ప్రజా ప్రతిభ) :



ఏప్రిల్ 1 నుంచి 3 వరకు సలేశ్వరం జాతర నిర్వహణ రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా భక్తుల రాక అంచనాఅన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశాలునల్లమల అడవిలో క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పరిశీలనట్రెక్కింగ్ మార్గాల్లో భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టిప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుతాగునీరు, వైద్య సేవలు, తాత్కాలిక శిబిరాల ఏర్పాటుఅడవి మార్గాల్లో మార్గదర్శక సూచికలు ఏర్పాటుఅవసరమైన చోట సిబ్బంది నియామకంశుభ్రత నిర్వహణపై ప్రత్యేక చర్యలుచెత్త నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లుఅత్యవసర పరిస్థితులకు సిద్ధంగా వైద్య బృందాలుఅగ్నిప్రమాద నివారణకు ఫైర్ సిబ్బంది, ఇంజిన్లు సిద్ధంభక్తుల రద్దీ నియంత్రణకు మైక్ సిస్టమ్ ఏర్పాటుపోలీస్ ఔట్‌పోస్ట్‌తో భద్రత కట్టుదిట్టంతప్పిపోయిన భక్తులను గుర్తించి కుటుంబాలకు చేరవేత చర్యలువేసవి నేపథ్యంలో చల్లని నీడ, నీటి సదుపాయాలువిశ్రాంతి కోసం షెడ్లు, టెంట్లు ఏర్పాటు మహిళలకు ప్రత్యేక సౌకర్యాల కల్పనవైద్య శిబిరాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలుగర్భిణీలు, వృద్ధులు జాతరకు రాకుండా కలెక్టర్ విజ్ఞప్తిశ్వాసకోశ సమస్యలున్నవారు జాగ్రత్తగా ఉండాలికఠినమైన ట్రెక్కింగ్ మార్గాలపై అప్రమత్తంగా ఉండాలిభక్తుల భద్రతే ప్రధాన లక్ష్యం -- కలెక్టర్ బాదావత్ సంతోష్సురక్షితంగా స్వామి దర్శనం చేసుకోవాలని సూచన....

# మాదిగలను బహిష్కరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### . డిప్యూటీ తాహసీల్దార్ మహమూద్ అలీకి వినతి పత్రం



నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ మార్చి 26 (ప్రజా ప్రతిభ) :

వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ పేరుతో మాదిగ కులాన్ని తీవ్రంగా అవమానించి, బహిష్కరించే కుట్రలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ అలీకి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై కురుమూర్తికి ఫిర్యాదు అందజేశారు. అదే గ్రామానికి చెందిన కాయితి యాదవ రెడ్డి, పబ్బు చక్రవర్తి గౌడ్, చిన్నోజు ప్రసాద్ చారి, దెంది సుధాకర్ రెడ్డి, దెంది రాంరెడ్డి అనే వ్యక్తులు మాదిగలు బొడ్రాయి పండుగలో పాల్గొనద్దని కుట్రలు చేస్తున్నారని, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాదిగల దేవాలయాల నిర్మాణం కొరకు ఆరు నెలలు గడువు కావాలని, ఆ తర్వాత బొడ్రాయి పండుగను నిర్వహించాలని కోరినప్పటికీ.. మా నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకోకుండా, ఏకపక్ష నిర్ణయాలతో మాదిగలను అవమానపరిచి, బహిష్కరించే విధంగా కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ లేనిపక్షంలో దళిత సంఘాలను కలుపుకొని రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు తక్కల్లపల్లి శేఖర్, జగన్, కొప్పు వెంకటేష్, తక్కల్లపల్లి మహేష్, కాటిక శివకుమార్, తక్కల్లపల్లి అరుణ్ కుమార్, కొప్పు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో

# కొత్తగా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 26 (ప్రజా ప్రతిభ )



నియోజకవర్గంలోని కౌకుంట్ల, మూసాపేట మండలలను కొత్తగా గత ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని దీంతో ఆయా మండలాల్లో మండల కేంద్రాలలో ప్రభుత్వ భవనాలు లేకపోవడంతో ప్రైవేటు భవనాలను అద్దెకు తీసుకొని కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రభుత్వశీ కొత్తగా భవనాలు నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అసెంబ్లీలో కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూమూసాపేట్, కౌకుంట్ల మండలాలలో ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని ప్రభుత్వం ఈ రెండు మండలాలలో మండల కాంప్లెక్స్ లను మంజూరు చేయాలన్నాని సభలో తెలిపారు. అదేవిదంగా అసెంబ్లీ లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన టెక్నికల్ ఇష్యులపై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఎల్ 3 లిస్ట్ లో ఉన్న టెక్నికల్ ఇష్యులను త్వరితగతిన పరిష్కరించాలి. ఎల్ 2 లిస్ట్ కు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, ఫ్లాట్స్ లేక లబ్ధి దారులు ఇల్లు కట్టుకోలేక పోతున్నారు. త్వరితగతిన అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్న గ్రామాలలో ఇల్లు లేని వారికి ఫ్లాట్స్ శాంక్షన్ చేస్తే, వాళ్ళు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటారని సభ సమావేశంలో ఎమ్మెల్యే తెలియచేశారు.

# సన్ రైజ్ సంస్థ వారి సేవలు

## అభినందనీయం, తల్లాడ ఎం పి ఓ



**తల్లాడ, మార్చి 26( ప్రజా ప్రతిభ ):**

మండల పరిధిలోని రామానుజవరం గ్రామం లో బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు సోదరి కట్టా జ్యోత్స్న జన్మదిన సందర్భంగా సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో పేదరికం లో ఉన్న సాదం రమ్య తనుజ కు జీవనోపాధి కోసం కుట్టు మిషన్ ను, ఉపాధి అవకాశాలు దొరికే వరకు అవసరమయ్యే నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల పంచాయతీ అధికారి ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ సన్ రైజ్ సంస్థ సేవలు అభినందనీయం అని, అవసరమైన వారికి అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం స్ఫూర్తి నిచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, సంస్థ ప్రతినిధులు శోభన్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఎఫ్ ఎ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం

## వైరా ఏసీపీ సారంగపాణి



**తల్లాడ, మార్చి 26( ప్రజా ప్రతిభ ):**

డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా, వైరా ఏసీపీ పర్యవేక్షణలో తల్లాడ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో తల్లాడ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్, ఎస్సై వెంకటకృష్ణ లు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మబిక్షం వర్ధంతి వేడుకలు




**బోనకల్, మార్చి 26(ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో కామ్రేడ్ ధర్మ భిక్షం 15వ వర్ధంతినీ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కామ్రేడ్ ధర్మ బిక్షం చేసిన సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ధారగాని నాగేశ్వరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం నాగేశ్వర రావు , గీత పని వాళ్ళ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంధం నాగేశ్వరావు, మోకు దెబ్బ సంఘం జిల్లా నాయకులు బంధం బాబు, సురభి వెంకన్న , అనిల్ గౌడ్, దోప్ప ప్రసాద్ ,ముదిరాజ్, పండగ శేషాద్రి యాదవ్, భాస్కర్ ముదిరాజ్ , మైనార్టీ సెల్ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమికి
# 50 కేజీల బియ్యం అందజేత

## అందజేసిన సామాజిక సేవకులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## నాగటి ప్రసాదరావు



**బోనకల్, మార్చి 26(ప్రజా ప్రతిభ):**

శ్రీరామ నవమి సందర్భంగా ఖమ్మం సాయి గణేష్ నగర్ నందు గల రామాలయంనకు అన్నదాన కార్యక్రమం కొరకు మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకులు, ఖమ్మంలో వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగటి ప్రసాద్ రావు 50 కేజీల సూపర్ రైస్ ను అందజేశారు. ఈ సందర్భంగా నాగటి మాట్లాడుతూ... అన్ని మతాల సారాంశము ఒక్కటేనని, అది భగవంతుని లీల మాత్రమేనని , ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో మానవీయ కోణంలో ఒకరినొకరు సహకరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కొరకు తన వంతు సహాయ సహకారం అందించుటకు ఆ భగవంతుడు నన్ను కోరుకున్నాడని, తన జీవితం ధన్యమైనదని అభిప్రాయపడ్డారు. ఈ రైస్ ను తన సహోదరుడు ఉపాధ్యాయుడు సుబ్బారావు ద్వారా అందజేసినట్లు తెలియజేశారు.

## పీఎం స్వనిధి లబ్ధిదారులకు
# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**ఖమ్మం బ్యూరో మార్చి 26 ప్రజా ప్రతిభ**






రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, ఖమ్మం మెప్మా సమన్వయంతో పీఎం స్వనిధి లబ్ధిదారులైన వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక 'ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం' నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ ఏజీఎం శ్రీ యశ్వంత్ సాయి, ఖమ్మం ఎల్‌డీఎం ఏ. రవి ప్రసాద్, టీఎంసీ సుజాత, టీజీబీ రీజినల్ మేనేజర్ శ్రీ ప్రసన్న కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎం శ్రీ హరినాథ్, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీ శ్రీనివాస్ మరియు ఇతర బ్యాంక్ అధికారులు, సీఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులు వీధి వ్యాపారులకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు:పొదుపు అలవాటు: వ్యాపార లాభాల్లో కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేయడంలోని ప్రాముఖ్యత.డిజిటల్ లావాదేవీలు: నగదు రహిత చెల్లింపుల ద్వారా లభించే క్యాష్‌బ్యాక్ మరియు ఇతర ప్రయోజనాలు.కేవైసీ ఒ సైబర్ మోసాలు: బ్యాంకు ఖాతాల భద్రత, ఓటీపీ ఎవరికీ చెప్పకూడదని మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బీమా పథకాలు: పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన మరియు పీఎం సురక్ష బీమా యోజన ద్వారా తక్కువ ప్రీమియంతో లభించే రక్షణ.అదనపు రుణాలు: రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా తదుపరి విడతల్లో పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశం.ఈ సదస్సులో సుమారు 100 మంది లబ్ధిదారులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది.

# బోళ్ళ రామారావు
# పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం బ్యూరో మార్చి 26 ప్రజా ప్రతిభ**

వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు గారి రెండో అన్నయ్య కీ××శే×× బోళ్ళ రామారావు గారు అకాలమరణం చేశారు ఆ విషయం తెలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గార్లు వారి స్వగృహానికి చేరుకుని కీ××శే×× బోళ్ళ రామారావు గారికి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని., అనంతరం వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాంపూడి రోశయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి దొబ్బల సౌజన్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, మట్టూరి వెంకటేశ్వరరావు,మచ్చ బుజ్జి, రత్నం, కొల్లి రమేష్ పాలేటి నరసింహరావు,పల్లపు కొండలు,కర్నాటి హనుమంతరావు, గొల్లపూడి కృష్ణ రావు,రంగా జనార్ధన్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,తేళ్లూరి వీరయ్య మేకల మల్లిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, చింతనిప్పు మాధవ రావు,వేల్పుల మురళి, వేముల రత్నాకర్, అనిల్ కుమార్, కంభంపాటి సత్యనారాయణ, తదితర గార్లు పాల్గొన్నారు...



## ఉపాధి అవకాశాల కోసం
# యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

## పివైఎల్ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పర్సిక రవి.

**ఇల్లందు ప్రతినిధి,మార్చి 26( ప్రజా ప్రతిభ ):**



భగత్ సింగ్, రాజాగురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సభలు, సమావేశాలు, కాగడాల ప్రదర్శన లు మార్చి 23 నుండి 30 వరకు జరపాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణం లో భగత్ సింగ్, రాజగూరు, సుఖదేవ్ ల వర్ధంతిని ఇల్లందు లో కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ చింత నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పర్సిక రవి, రాష్ట్ర కమిటీ సభ్యుడు వాంకుడోతూ మోతిలాల్ లు మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ మరణించి 95 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో నిజమైన స్వాతంత్ర్యం లేదన్నారు. భగత్ సింగ్ లాంటి పోరాట చైతన్యం కలిగిన యువతరం ఈ దేశానికి అవసరం అన్నారు. , పెట్రోల్,అయిల్, గ్యాస్ సంపద పై అధిపత్యం కోసం ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ లు దాడులు చేస్తుందని, ప్రపంచంలో అమెరికా ఆయుధాలా వ్యాపారం కోసం నూతన మార్కెట్ లను చూస్తున్నదని, దానిలో భాగమే ఇరాన్ పై దాడి అని, గతంలో క్యూబ, ఇరాక్, ఆఫఘనిస్తాన్, దేశం పై యుద్ధం చేసిన అమెరికా ఏమి సాధించలేదని, వెంటనే ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకొని యుద్ధం ని ఆపాలని,భారత దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న తప్పుడు చట్టాల మూలంగా దేశ సంపద మొత్తం కార్పోరేట్ శక్తుల చేతిలోకి వెళ్లిందన్నారు. దేశ వనరులను, దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారులకు గంప గుత్తగా అప్పగించే దళారీ ప్రభుత్వాలను యువతరం ప్రశ్నించాలన్నారు. దేశంలో చమురు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతూ ప్రజల జీవనం స్తంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మరో పక్క రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతుందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలను చేసి అమలు జరపడంలో విఫలం అవుతున్నారన్నారు. దేశంలో స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమానికి యువత సిద్ధం కావాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాడి దేశ భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘశీ జిల్లా నాయకులు కామ్రేడ్ యనగంటి లాజర్, అటికం శేఖర్, కోడెం రవి, పూనెం సమ్మయ్య, రావూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లలో విస్తృతంగా అభివృద్ధి చెందిన శివాలయం

## - చైర్మన్ నరాటి ప్రసాద్
## - శివాలయం నాలుగవ వార్షికోత్సవం.
## - మార్చి 31 నుండి ఏప్రిల్ 4 వరకు.

**ములకలపల్లి , మార్చి 26, (ప్రజా ప్రతిభ):**



దిన దినాభివృద్ధి చెందుతూ భక్తులు కోరిన కోరికలు కొంగు బంగారం లా తీర్చి తున్న శ్రీ ఉమా పృథ్వి రామలింగేశ్వర స్వామి ఆలయం. గడిచిన నాలుగు ఏళ్ల లో విస్తృతం గా అభివృద్ధి చెందిన శివాలయం ను అనేక మంది ప్రముఖులు మంత్రి తుమ్మల, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ నామా, మాజీ ఎమ్మెల్యే తాటి, మెచ్చా, ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆది నారాయణ, సినీ హీరో సుమన్, ఎన్నారై తాండ్ర వెంకటేశ్వరావు, మారగాని శ్రీనివాస్, సద్గురు జాగర్ల వీరభద్రం. ఏపీ రెవిన్యూ కార్యదర్శి జేవీ మురళి అనేకమంది సందర్శించుకున్నారు.ఆలయంలో కొలువైన శివ పార్వతులు. గణపతి స్వామి, సుబ్రమన్య స్వామి, నందీశ్వరుడు కాలభైరవ స్వామి, జంట నాగులు, సండిశ్వర స్వామి నవగ్రహం, హోమ శాల, శ్రీ భక్త ఆంజనేయ స్వామి. కళ్యాణం మండపంతో పాటు ఏప్రిల్ 1 న నూతనంగా పంచముక ఆంజనేయ స్వామి విగ్రహ వాయు లింగ ప్రతిష్ఠ జరగనున్నది. ప్రతి ఏడాది దసర నవరాత్రులు, కార్తీక మాసం, శివరాత్రి వార్షికోత్సవం కార్యక్రమాలు నిర్వహణ అంగరంగ వైభవంగా జరుగుతుంది. ప్రతి ఏడాది 10 వేల మందికి వివిధ సందర్భాలలో అన్నదానం జరుగుతుంది. ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, కమిటీ సభ్యులు, అర్చకులు సురేష్ శర్మ ఆలయం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు అని తెలిపారు.

## భలే 'భద్రగిరి మార్ట్'..!

# గిరిజన ఉత్పత్తులకు కొత్త వేదిక

- అటవీ వస్తువులు లభ్యం
- గిరిజన ఉత్పత్తుల మార్కెట్
- గ్రామీణ జీవనోపాధికి సాధికారత
- ఐటీడీఏ పీవో రాహుల్ మరో నూతన ఆవిష్కరణ






**భద్రాచలం మార్చి 26 ( ప్రజా ప్రతిభ )**

భద్రాచలంలో గిరిజన మ్యూజియం హాట్ టాపిక్. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు సజీవ సాక్ష్యం.ఇక ఇప్పుడు గిరిజన ఉత్పత్తులకు భద్రాచలం మార్కెట్ కానుంది. అదే భద్రగిరి మార్ట్. ''నూతన ఆవిష్కరణల ఆఫీసర్'' గా పేరొందిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ మరో అద్భుత సృష్టి భద్రగిరి మార్ట్. గ్రామీణ జీవనోపాధికి సాధికారత కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ మార్ట్ నెలకొల్ప బడింది.గిరిజన స్వయం సహాయక బృందాల ఉత్పత్తులను ప్రోత్సహించటం, మార్కెటింగ్ చేయటం ఈ గిరి మార్ట్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశం. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

### భద్రాచలంలో గిరి మార్ట్ ...

భద్రాచలం పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో భద్రగిరి గిరిమార్ట్ ను ఏర్పాటు చేశారు. గతంలో గిరిజన బజారుగా ఉన్న భవనాన్ని అందచందంగా తీర్చిదిద్దారు. ఇందుకోసం ఐటీడీఏ నిధులను వెచ్చించింది. పట్టణాలకు మాత్రమే పరిమితమైన వివిధ రకాల మార్ట్ లు భద్రాచలంలో కూడా అందుబాటులోకి తీసుకురావాలని ఐటిడిఏ పిఓ బి. రాహుల్ ఐఏఎస్ భావించారు. నూతన వ్యవస్థల సృష్టికర్తగా పేరుందిన రాహుల్ ఐఏఎస్ భద్రగిరి మార్ట్ కు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ఐటీడీఏ అధికారుల,ఉద్యోగుల సేవలను వినియోగించారు. గిరిజన మార్ట్ లో సకల సౌకర్యాలు కల్పించారు. అద్భుతంగా భవనాన్ని తీర్చిదిద్దారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ భద్రగిరి మార్ట్ స్థానికులకు ఎంతగానో ఉపకరించనుంది

### గిరిజన ఉత్పత్తుల మార్కెట్ :

భద్రాచలంలో భద్రగిరి మార్ట్ ఏర్పాటు అద్భుతమనే చెప్పాలి. అడవిలో దొరికేటువంటి ప్రయోజనకరమైన ఎన్నో రకాల అవసర వస్తువులు ఇక్కడ లభ్యం కానున్నాయి. గిరిజన ఉత్పత్తులు, స్వయం సహాయక బృందాల ఉత్పత్తులు, సాధారణ వస్తువులు, వెదురు వస్తువులు, అటవీ తేనే, అడవి పసుపు, పచ్చళ్ళు,స్నాక్స్, హస్తకళలు, హెర్బల్ సబ్బులు, కిరాణా వస్తువులు, చిరుధాన్యాలు, వ్యక్తిగత సంరక్షణ వస్తువులు ఇలా అనేక ప్రజా ఉపయోగకర వస్తువులు ఇక్కడ లభించనున్నాయి.ఈ వస్తువులకు సరసమైన ధరలను కేటాయించి వీటిని విక్రయించేలాగా చర్యలు చేపట్టారు. శ్రీరామనవమి రోజు నుంచి భద్రగిరి మార్ట్ స్థానికులకు అందుబాటులోకి రానుంది.

### రాహుల్ మరో నూతన ఆవిష్కరణ ఇది ...

భద్రాచలంలో ఐటీడీఏ పీవో రాహుల్ గాంధీ అధికారం చేపట్టినప్పటి నుంచి గిరిజన అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ వస్తున్నారు.భద్రాచలంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు ద్వారా గిరిజన సంస్కృతిని సజీవంగా కాపాడగలిగారు. ట్రైబల్ మ్యూజియం ఒక పిక్నిక్ స్పాట్ గా మారింది. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో యాత్రికులు ట్రైబల్ మ్యూజియాన్ని దర్శిస్తున్నారు. ఇది ఐటీడీఏకు ఎంతగానో గుర్తింపు తెచ్చింది. గిరిజనుల తమ ఇలవేల్పుల చరితను వెలికి తీసేందుకు రాహుల్ ప్రత్యేక బృందాలతో గిరిజనుల చరితను తెలిపే పుస్తకాలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. తెలుగు భాష ఉన్నతికి ఆయన చేసిన కృషి అంతా ఇంతా కాదు. ఉద్దీపకం పుస్తకం ద్వారా గిరిజన బిడ్డల ఆంగ్ల విద్య ప్రోత్సాహానికి విశేషమైన కృషి చేశారు. ఇలా విద్యారంగానికి పెద్దపీట వేస్తూనే...మరోవైపు గిరిజనుల వ్యవసాయ ప్రగతికి కూడా చర్యలు చేపట్టారు.అంతేకాకుండా వారు పండించిన పంటలకు, అడవుల్లో దొరికే ఉత్పత్తులకు మార్కెట్ ప్రోత్సాహాన్ని అందించాలనే ఉద్దేశంతో భద్రగిరి మార్టును ఏర్పాటు చేసి మరో నూతన ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకాన్ని సక్సెస్ చేయడం కోసం పిఓ రాహుల్ అహర్నిశల కష్టపడ్డారు. ఈ మార్ట్ ద్వారా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశం కలగనుంది. భద్రాచలానికి వన్నె తెచ్చే విధంగా అనేక నూతన ప్రయత్నాలకు, సక్సెస్ కు వారధిగా నిలుస్తున్న ఐటీడీఏ పిఓ రాహుల్ ఐఏఎస్ ను తప్పకుండా అభినందించాల్సిందే

# జీవ వైవిధ్య పరిరక్షణ ముఖ్యం

- అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- అడవులు - అగ్ని ప్రమాదాలు
- వన్యప్రాణుల సంరక్షణ
- అటవీ భూముల దురాక్రమణ
- అటవీ క్షేత్రాధికారి ఎమ్. రవి కిరణ్.







**ములకలపల్లి , మార్చి 26 , (ప్రజా ప్రతిభ):**

అడవిని పరిరక్షించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉంది అని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ములకలపల్లి మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో అటవి క్షేత్రాధికారి ఎమ్. రవి కిరణ్ ఆధ్వర్యంలో అడవులు – అగ్ని ప్రమాదాలు, వన్య ప్రాణుల సంరక్షణ మరియు అటవీ భూముల దురాక్రమణకి సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. 1984 ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే అడవుల ఆవశ్యకతను గుర్తించి చెట్లను నరకొద్దు అనే నినాదాన్ని భారతదేశవ్యాప్తంగా ప్రచారం చేశారు. 33% అడవి ఉండాలి. అడవిలో ఉండే రెండు తలల పాము, వానపాముల వల్ల భూమి సారాన్ని పెంచుతుంది. ప్రతి జీవరాశి మానవ మనుగడకు అడవి తల్లి లాంటిది. జీవరాశులన్నీ అడవిలో ఉంటాయి కావున అడవిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జీవవైవిద్య పరిరక్షణ ముఖ్యమని అన్నారు. అనంతరం అటవీ క్షేత్రాధికారి ఎమ్ రవి కిరణ్ మాట్లాడుతూ..అడవులను రక్షించడం అందరి బాధ్యత. ఆక్సిజన్ ఉత్పత్తి మనం శ్వాస తీసుకోవడానికి అవసరమైన ఆక్సిజన్ అడవులు ఉత్పత్తి చేస్తాయని వాతావరణ నియంత్రణ అవి కార్బన్ డయాక్సైడ్ గ్రహించడం ద్వారా భూమి యొక్క వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. వన్యప్రాణుల ఆవాసం అనేక జంతువులు మరియు మొక్కలకు నివాసాలను, ఆహారవనరులు పండ్లు గింజలు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను అందిస్తాయని తెలిపారు. ప్రధానంగా (13-12-2005 లోపు పోడు కొట్టిన భూ ములకు మాత్ర మే పట్టాలు ఇవ్వ డం జరుగు తుంది) అని తెలిపారు. ఇదే అం శాన్ని గ్రామసభలలో సర్పంచ్ ఉప సర్పంచ్లు ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలపాలని వివరించారు. కార్యక్రమం అనంతరం అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచ్లు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరా పురపాలక సంఘం

# 2026-2027 బడ్జెట్ సమావేశం నిర్వహణ...

### కమిషనర్ గురు లింగం ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం..

### 2026-2027 వైరా మున్సిపల్ బడ్జెట్ మొత్తం 32 కోట్ల 63 లక్షల 49,000...



**వైరా మార్చి 26 ( ప్రజా ప్రతిభ )**

పురపాలో సంఘం వైరా2026- 2027 సంవత్సరమునకు సంబంధించిన బడ్జెట్ను గురువారం మున్సిపల్ కేంద్రంలో ప్రవేశపెట్టారు తెలంగాణ పురపాలక సంఘం మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 107 అనుసరించి జారీ చేయబడిన విధానాల ప్రకారం 2027 వార్షిక బడ్జెట్ కౌన్సిలింగ్ ఆమోదం పొంది ప్రభుత్వములకు సమర్పించవలసి ఉన్నది కావున జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ జిల్లా చైర్మన్ గారి సంప్రదింపులతో 2025 -26 ఆర్థిక సంవత్సరంను సవరించి బడ్జెట్ను ఆదాయ వ్యయంతో 2026 27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ను అంచనా ఆదాయం వ్యయములను తయారు చేసినట్లు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో చైర్మన్ కాపా.చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మార్చి 30న చలో

# హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా నాయకులు

### బోయినపల్లి వీరబాబు, మండల కన్వీనర్ గుగులోతు నరేష్



**బోనకల్, మార్చి 26(ప్రజా ప్రతిభ):**

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మార్చి 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, మండల కన్వీనర్ గుగులోతు నరేష్ అన్నారు. సిఎస్సి పేరుతో లేబర్ కార్డులు పొందిన భవన ఇతర నిర్మాణ కార్మికుల ఇళ్ల వద్దకు పని ప్రదేశాల్లో వద్దకు రక్త పరీక్షలు చేస్తూ తప్పుడు రిపోర్టులు ఇచ్చి భయం బ్రాంతులకు గురిచేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండలంలో పలు భవన నిర్మాణ కార్మికుల పని ప్రదేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉచిత హెల్త్ టెస్టులు అంటూ బోర్డు నుండి కోట్ల రూపాయలు ధనాన్ని లూటీ చేస్తూ తక్షణమే సిఎస్సి సంస్థతో ప్రభుత్వం చేస్తున్న చీకటి ఒప్పందాన్ని వెల్ఫేర్ బోర్డులో ఈ పథకాలు మరణ సహాయాలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థకు కట్టబెట్టి కోట్ల రూపాయల ప్రీమియం చెల్లించటం సరికాదని తక్షణమే ఈ లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ వేయాలని, ప్రసూతి, వివాహ సమయంలో అందే కానుక 30 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచాలని, సహజ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈనెల 30వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు ఎస్ కే బుజ్జి మేస్త్రి ,గుంటి శీను ఎస్.కె మీరా , గుగులోతు శీను , బంధం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులుగా

## ఇద్దరినీ ప్రతిపాదించిన... టిడిపి పట్టణ కమిటీ...

### బీసీల నుంచి...బండారు శ్రీనివాసరావు

### ముస్లిం మైనార్టీ నుంచి...షేక్ జుబేఖ బేగం






**వైరా మార్చి 26 ( ప్రజా ప్రతిభ )**

వైరా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా టిడిపి పార్టీ ఇద్దరు పేర్లను గురువారం రోజు ప్రతిపాదించారు. బీసీ వర్గానికి చెందిన బండారు శ్రీనివాసరావు. ముస్లిం మైనార్టీ తరఫున జుబేక బేగం ను ప్రతిపాదించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి పార్టీ ఎక్కడ పోటీ చేయకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడంతో కోఆప్షన్ సభ్యులుగా మీ పార్టీకి అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఈ పేర్లను ప్రతిపాదించామని టిడిపి పట్టణ అధ్యక్షుడు బొల్లెపల్లి శ్రీనివాసరావు కిలారు సురేంద్రరావు వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకూరు చలపతిరావు మార్కెట్ డైరెక్టర్ మోత్కూరు వెంకటేశ్వరరావు కార్యదర్శులు ఉపాధ్యక్షులు గుడ్ల నాగేశ్వరరావు బి అర్జున్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైరా తాసిల్దార్

## కార్యాలయం వద్ద సిపిఎం ఆందోళన...

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్...

**వైరా మార్చి 26( ప్రజా ప్రతిభ)**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ ఆందోళన చేసి స్థానిక ఇన్చార్జి తహసిల్దార్ సురేష్ కి వినతిపత్రం అందజేసిన సిపిఎం నేతలు ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
శుక్రవారం
27 మార్చి 2026

# మొక్కజొన్న కొనుగోలుపై పరిమితిని ఎత్తివేయాలి

**వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**ఎకరానికి 25 కింటాలు కొనుగోలు చేస్తారు అనడం దారుణం**

**నిద్రపోతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**స్పందించకపోతే ప్రత్యక్ష ఆందోళనలు ఉధృతం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**



**బోనకల్, మార్చ్ 26 (ప్రజా ప్రతిభ):**

మొక్కజొన్న కొనుగోళ్లపై పరిమితిని ఎత్తివేయాలని,రక్తాన్ని శ్రమగా మార్చి రైతులు పంటలు పండిస్తున్నారని, వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిపిఎం, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు గురువారం రెండు గంటలపాట ఆందోళన నిర్వహించారు. ముందుగా సిఐటియు కార్యాలయం నుంచి ప్రదర్శనగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం, స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ మీదుగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడే రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినత పత్రాన్ని తహసిల్దార్ మద్దెల రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



**తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ...**

కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు 330 రూపాయల, పత్తికి 800 రూపాయలు బోనస్ ప్రకటించింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా 10 లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేస్తే కేవలం ఖమ్మం జిల్లాలోని లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. ఎకరానికి 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటించడం దారుణమన్నారు. ఎకరానికి సుమారు 40 క్వింటాలు దిగుబడి వస్తుందని, మిగిలిన మొక్కజొన్న పంటను ఎవరు కొనుగోలు చేయాలని ఆయన ప్రశ్నించారు. నేడు మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర రూ. 2400 రూపాయల ప్రకటించిందని, కానీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు గ్రామాలలోకి రంగ ప్రవేశం చేసి క్వింటా కేవలం రూ 1600 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ ఏడాది అకాల వర్షాలు వలన పత్తి, మొక్కజొన్న పంట రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన మొక్కజొన్న రైతులకు వెంటనే పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కోతుల నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు అనేక కష్టాలు పడ్డారన్నారు. రైతులను వ్యవసాయం నుంచి దూరం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మన దేశంపై పెత్తనం చేస్తున్నాడని, దీనికి కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతకాని తనం అన్నారు. అమెరికా నుంచి మనం ఏది దిగుమతి చేసుకోవాలో, పన్ను ఎంత చెల్లించాలో, అదేవిధంగా మన దేశం నుంచి అమెరికాకు ఏది ఎగుమతి చేయాలో ఎంత పన్ను విధించాలో రెండు కూడా డోనాల్డ్ ట్రంప్ నిర్ణయించడం బాధాకరమన్నారు. పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు వ్యవసాయ భూములను కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మొక్కజొన్న పంట పండించే ఐదు మండలాలలో బోనకల్ మండలం ఒకటన్నారు. మొక్కజొన్న రైతులు అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోకుండా, మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిద్రపోతున్నాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తగిన విధంగా న్యాయం చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం వైపు నుంచి స్పందన లేకపోతే రాజకీయాలకు అతీతంగా రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతుల కోసం సాగుతున్న పోరాటంలో రాజకీయాలకు అతీతంగా రైతులందరూ పాల్గొని తమ హక్కులు సాధించుకోవాలని కోరారు. అనంతరం సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొమ్మినేని నాగేశ్వరరావు, తుళ్లూరు రమేష్, నాయకులు జొన్నలగడ్డ సునీత, గుద్దర్తిరి ఉమ, దొండపాటి సత్యనారాయణ, జోనిబోయిన గురవయ్య, బంధం శ్రీనివాసరావు, గుగులోత్ నరేష్, కేతినేని నాగేశ్వరరావు, గుగులోతు పంతు, చలమల హరికిషన్ రావు, పుచ్చకాయల వల్లరాజు ముంగి వెంకన్న కారంగుల చంద్రయ్య ఎర్రదేశి నరసింహారావు, గుద్దురి వెంకట నరసయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, తాత వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపాపయ్యపల్లె గ్రామసభలో ఉద్రిక్తత

**మాజీ సర్పంచ్‌లు మూగల రాజిరెడ్డి, భాస్కర్‌రెడ్డిని పంచాయతీ కార్యదర్శి నిరుత్సాహ పరచడం వివాదానికి దారి.**

**ఎండ తీవ్రత కారణంగా టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని కోరగా కార్యదర్శి నిరాకరించడం.**

**మాజీ సర్పంచ్‌లు మద్దతుదారులతో కలిసి నేలపై కూర్చొని నిరసన.**

**అనంతరం అధికారులు స్పందించి ఏర్పాట్లు చేయడంతో సభ కొనసాగింపు.**



**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 26, ప్రజా ప్రతిభ:**


కరీంనగర్ జిల్లా హుజరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లె గ్రామసభలో ఉద్రిక్తత గురువారం రోజు జరిగిన గ్రామసభలో ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. మాజీ సర్పంచ్‌లు మూగల రాజిరెడ్డి, భాస్కర్‌రెడ్డిని పంచాయతీ కార్యదర్శి నిరుత్సాహ పరచడం వివాదానికి దారితీసింది. ఎండ తీవ్రత కారణంగా టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని కోరగా కార్యదర్శి నిరాకరించడంతో మాజీ సర్పంచ్‌లు మద్దతుదారులతో కలిసి నేలపై కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం అధికారులు స్పందించి ఏర్పాట్లు చేయడంతో సభ కొనసాగింది. సభలో గ్రామస్తులు రహదారి హద్దులు గుర్తింపు, విద్యుత్ స్తంభాల తొలగింపు, వీధి దీపాలు, బస్ షెల్టర్, కాలువల శుభ్రత తదితర సమస్యలను ప్రస్తావించారు. ఈకార్యక్రమం లో సర్పంచ్ కత్తుల రాజు, ఉపసర్పంచ్, అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో పంచసూక్త సహిత రామ గాయత్రి యాగం

**వేద పండితుడు ఒజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా క్రతువు**

**ముగియనున్న నవరాత్రి ఉత్సవాలు.. నేడు సీతారాముల కళ్యాణం**






**మంథని ప్రతినిధి, మార్చి 26 (ప్రజా ప్రతిభ):**

మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ తీరాన వెలిసిన శ్రీ కోదండ రామాలయంలో గురువారం పంచసూక్త సహిత రామ గాయత్రి యాగాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు ఒజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ యాగ క్రతువులో మహావాది శివ, గట్టు రాముతో పాటు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొని మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మికమయం చేశారు. ఈ నెల 19న ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నాటి శ్రీ సీతారామచంద్రుల కళ్యాణంతో ముగియనున్నాయి. శ్రీరాముడు జన్మించిన చైత్ర శుద్ధ నవమి తిథిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కోదండ రామాలయం, షిరిడి సాయిబాబా ఆలయం, శ్రీరాంనగర్ రామాలయంతో పాటు మైదుపల్లి, ఎగ్లాస్‌పూర్ గ్రామాల్లోని ఆలయాల్లో కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు 400 ఏళ్ల క్రితం భక్త రామదాసు నిర్ణయించిన సంప్రదాయం ప్రకారం నవమి రోజునే ఈ వేడుకను నిర్వహించడం విశేషం. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.

# రామలోరి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి..ప్రణవ్

- కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు. పట్టువస్త్రాల సమర్పణ.
- ఇల్లందకుంట ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రణవ్.
- రైస్ మిల్లర్లు,పారాబాయిల్డ్ మిల్లర్లు, కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం. వారికి ధన్యవాదాలు తెలిపిన ప్రణవ్.
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.
- కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, హుజురాబాద్ ఆర్డీఓ రమేష్.





**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 26, ప్రజా ప్రతిభ:**

అపర భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగేకళ్యాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలవపందిళ్ళు, త్రాగు నీటి వసతి కల్పించా మని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. గురువారం రోజుఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్, ఆలయ ఈఓ సుధాకర్, చైర్మెన్ రామారావు, డైరెక్టర్లు, స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కళ్యాణానికి సుమారు లక్ష మంది హాజరవుతారనీ అంచనా వేశామనీ, జమ్మికుంట నుండి ఇల్లందకుంట వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. జమ్మికుంట రైస్ మిల్లర్లు, కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో ఉచిత మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణానికి మంత్రి పొన్నం హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. కళ్యాణానికి వచ్చే వాహన దారులకు పార్కింగ్ సంబంధించి పోలీసు శాఖ అధికారులు ఇప్పటికే మార్కింగ్ ఇచ్చారని అందరి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, మండల అధ్యక్షులు పెద్ది కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం.

వేసవి కాలం దృష్టిలో ఉంచు కొని భక్తులకు ప్రతిసంవత్సరం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి



**హుజురాబాద్ నియోజకవర్గం లోని సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు రద్దు.**

**ప్రభుత్వ ప్రతిపాదనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం.**

**నియోజకవర్గ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పార్టీ భేదాలు లేకుండా ఏకగ్రీవంగా వ్యతిరేకం.**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్.**

**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 26, ప్రజా ప్రతిభ:**

హుజురాబాద్ నియోజకవర్గం లోని సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయాన్ని నియోజకవర్గ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పార్టీ భేదాలు లేకుండా ఏకగ్రీవంగా వ్యతి రేకిస్తున్నారు. హన్మకొండ జిల్లా, కరీంనగర్ జిల్లా నుండి చెత్తను హుజురాబాద్‌కు తరలించడం వల్ల ఇక్కడి పర్యావరణం తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. దీనివల్ల వ్యవసాయ భూములు నష్టపోవడం, భూగర్భ జలాలు కలుషితం కావడం, అలాగే ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. కాబట్టి హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకూడదని నమస్కరించి కోరుకుంటున్నాము. ఈ విషయాన్ని మీ ద్వారా ముఖ్య మంత్రిని కోరుకుంటున్నాం. అలాగే కందుగుల కనుకుల గిద్ద జూపాక రోడ్డు మరమ్మతులు చేపించాలి అని ప్రభుత్వాన్ని కోరుకుంటున్న అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

# గుడాల శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక 'కలం రత్న' పురస్కారం

## పత్రికా రంగంలో విశిష్ట సేవలకు ఘన గౌరవం

## డబ్ల్యుజేఐ రాష్ట్ర నాయకుల అభినందనలు






**హైదరాబాద్, మార్చి 26 (ప్రజా ప్రతిభ):**
పత్రికా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుజేఐ) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గన్నేరువరం మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, దిశ దినపత్రిక మండల రిపోర్టర్ గుడాల శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మకమైన "కలం రత్న" పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్, వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి చేతుల మీదుగా గుడాల శ్రీనివాస్ అవార్డును అందుకోవడం విశేషంగా నిలిచింది. సమాజ సమస్యలను వెలికితీసే ధైర్యవంతమైన జర్నలిజం, ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, సహచర జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం దక్కిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి హాజరైన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి, టీఆర్ఎస్ నాయకుడు నాలేశ్వరం శంకర్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు వైద్యుల మధుకర్ తదితరులు గుడాల శ్రీనివాస్‌ను అభినందించారు. ఇదిలా ఉండగా, "కలం రత్న" పురస్కారం అందుకోవడం పట్ల డబ్ల్యుజేఐ రాష్ట్ర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు రానా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్ అభినందనలు తెలియజేశారు. అలాగే జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథ రెడ్డి, కోశాధికారి చిట్టిమల్ల మహేందర్, కార్యవర్గ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, పులి సంతోష్ గౌడ్, జాలి నరేష్ రెడ్డి, మండల సభ్యులు పాశం ఎల్లయ్య, ఓరగంటి సంపత్, భీమనాది వెంకటేష్, ఓడ్నాల తిరుపతి, నేరెళ్ల నరేష్ గౌడ్, మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ తదితరులు గుడాల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నుల పండుగగా

# శ్రీరామ కథ పారాయణం



**రాయికల్, మార్చి 26 (ప్రజా ప్రతిభ)**
రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల దుర్గామాత మండపంలో బుధవారం రాత్రి తెలుగు తేజం అవార్డు గ్రహీత కనికరపు వీరస్వామి ఆధ్వర్యంలో శ్రీరామ కథ పారాయణం వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీరామ కథ పారాయణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నట సామ్రాట్ అవార్డు గ్రహీత బొమ్మిడి నరేష్ పాల్గొని శ్రీరామ కథ పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... శ్రీరామ కథ పారాయణం అత్యంత పుణ్యప్రదమైనదని, మనసు ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని, ధర్మ మార్గంలో నడిపే శక్తిని ఇస్తుందని ప్రబోధించారు. రామాయణాన్ని పారాయణం చేయడం వల్ల కష్టాలు తొలగిపోయి కార్యసిద్ధి కలుగుతుందని, పాపాలు నశించి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కారణజన్ముడు తులసీదాస్ జన్మవిధానాన్ని చక్కగా వివరించారు. జగిత్యాల, అల్లీపూర్, ఉప్పుమడుగు భజన మండలి ఆధ్వర్యంలో భక్త గాన కచేరి నిర్వహించగా గ్రామస్తులు వినితరించి తన్మయులయ్యారు. అనంతరం నిర్వాహకులు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి, వార్డు సభ్యులు చెట్లపెల్లి అంజన్న, తోట్లె రాజరెడ్డి, దొమ్మటి లావణ్య, నాయకులు, గ్రామస్తులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంక్ ఆధ్వర్యంలో

# ప్రమాద భీమా చెక్కు అందజేత

**రాయికల్, మార్చి 26 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, రాయికల్ శాఖలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారురాలు అల్లకొండ జమున ప్రమాదవశాత్తు మరణించడంతో, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా లభించే ప్రమాద భీమా సౌకర్యం కింద నామిని అయిన అల్లకొండ సుధాకర్ (కుమారుడు)కు రూ. 1 లక్షల చెక్కును రాయికల్ ఎస్.ఐ. సి. హెచ్. సుధీర్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎస్. మధు, సీనియర్ ఆఫీసర్ జి. రాము, జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ. ఆసీఫుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సుధీర్ రావు మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపారులు, ఉద్యోగ వర్గాలకు గాయత్రి బ్యాంకు రుణ సేవలు అందిస్తూ, నామమాత్రపు చార్జీలతో ప్రమాద భీమా కల్పించడం ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు. అదేవిధంగా, 24 గంటలపాటు ఏటీఎం సేవల ద్వారా రాయికల్ మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీర్చుతున్నట్లు చెప్పారు. బ్రాంచి మేనేజర్ ఎస్. మధు మాట్లాడుతూ మైక్రో ఏటీఎం, ఏఈపీఎస్ సేవల ద్వారా వినియోగదారులకు సులభంగా నగదు లావాదేవీలు నిర్వహించే అవకాశముందని పేర్కొన్నారు. ఈ-కేవైసీ విధానంతో ఖాతాల ప్రారంభం, తక్కువ వడ్డీ రేట్లతో బంగారు ఆభరణాలపై రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామానికి చేరువగా బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కస్టమర్ సర్వీస్ పాయింట్ల ద్వారా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించినట్లు చెప్పారు. అలాగే, సేవింగ్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన ఫోటోలు, జిరాక్స్ ప్రతులను బ్యాంకులోనే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపార అభివృద్ధి కోసం వ్యాపారులకు రుణాలు, కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై కూడా రుణ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. వినియోగదారు లు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు.




## ప్రజలకు ఆర్థిక భరోసా..

# ఎల్ఐసి ఏజెంట్ల పాత్ర కీలకం

- ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం.
- బిల్డింగ్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం.
- ప్రతీ కుటుంబానికి ఆర్థిక భరోసా అవసరం.
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని.




**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 26, ప్రజా ప్రతిభ:**
సమాజంలో ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంలోఎల్ఐసి ఏజెంట్ల పాత్ర కీలకమైందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజు హుజూరాబాద్ పట్టణంలో ఎల్ఐసి ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏజెంట్లు ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రతి ఇంటితో, కుటుంబంతో ఎల్ఐసి ఏజెంట్లకు మంచి సంబంధాలు కలిగి ఉంటాయని, వారికి మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల రాజేశ్వర్ రావు ఎల్ఐసి బిల్డింగ్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత బిల్డింగ్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. అంతే కాకుండా ఏజెంట్లకు సంబంధించి ఏవైనా సమస్యలు నా దృష్టికి వస్తే వాటిని పరిష్కారంచేయడానికి నా వంతు సహకారం అంది స్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, ఎల్ఐసి ప్రతినిధులు, ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధానికి ముందడుగు

## రామాజీపేటలో స్టీల్ ప్లేట్ల విరాళం




**రాయికల్, మార్చి 26 (ప్రజా ప్రతిభ)**
రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో 1994లో స్థాపించబడిన శ్రీ వేంకట సాయి సేవా సమితి సభ్యులు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యం కాపాడాలనే సదుద్దేశంతో, గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా సుమారు రూ. 20,000 విలువగల 250 స్టీల్ ప్లేట్లను ఆలయ కమిటీకి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే నష్టాలను గుర్తించి ఇలాంటి చర్యలు తీసుకోవడం అవసరమని తెలిపారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట సాయి సేవా సమితి సభ్యులు అంబాల రాంరెడ్డి, దశమందం రాంరెడ్డి, దశమందం లక్ష్మణ్, వట్టిమల్ల రాజసాగర్, సంద భూమ నరసయ్య, బద్దినపల్లి లింగం, చింతలూరి కమలాకర్, కొల్లూరి నర్సయ్య, అయిత కళాధర్, గడ్డం మల్లారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు, గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు, దుగ్యాల రాజేశ్వర్ రావు, అయిడ్లేని గంగారెడ్డి, గుజ్జుల కిరణ్, దుగ్యాల రమాపతి రావు, సూర విజయ్, ఏనుగంటి పెద్ద లింబన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో యస్ ఐ తీగల అశోక్

## మామడ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారుల మెరుపు దాడులు.

**రాయికల్, మార్చి 26 (ప్రజా ప్రతిభ)**





మామడ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారుల మెరుపు దాడులు రియల్ ఎస్టేట్ భూమికి సంబంధించిన కేసులో 40 వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా బాధితుని నుండి శు క్రవారం 20,000/- రూపాయలు లంచం తీసుకుం టూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఎస్సై తీగల అశోక్.

# ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదు

## ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదు.

- డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం.
- ఇప్పటికే మంత్రులకు ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యపై వివరణ.
- త్వరలో సీఎంను కలుస్తా, శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా.
- డంపింగ్ యార్డు వద్దని జనాలు నివాసం లేని చోట నిర్మించుకోవాలి.
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని.



**హుజురాబాద్ ప్రతినిధి, మార్చ్ 26, ప్రజా ప్రతిభ:**
ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏరోజు చేయబోదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ రద్దు కోసం అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు సంఘీభావం తెలుపుతూ, గురువారం రోజు హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసనదీక్షలో ఆయన పాల్గొన్నారు. కాసేపు వారితో కలిసి దీక్షస్థలిపై కూర్చున్నారు. ఈ సమస్యకు ప్రణవ్ వారధిగా ఉండి పరిష్కారం చూపెట్టాలని అఖిలపక్ష నాయకులు కోరారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై వివరించామని ప్రజలకు హాని చేసే ఏ పనిని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒప్పుకోదని, డంపింగ్ యార్డు వలన ప్రజలకు తలెత్తే సమస్యలను అధికారులకు వివరించామని, వివిధ కార్పొరేషన్, మున్సిపల్ నుండి వచ్చే చెత్త వలన చెడు పరిమాణాలుఎదురవుతాయని అన్నారు. హుజూరాబాద్ డంపింగ్ యార్డు వద్దని జనాలు నివాసం లేని చోట నిర్మించుకోవాలని సూచించమని అన్నారు. ఈ ప్రతిపాదన 2022 లోనే చేశారని అప్పుడే అప్పటి నాయకులు అడ్డుకుంటే ఈ పరిస్థితి ఉండబోయేదని అన్నారు. ఈ సమస్య పార్టీలకు అతీతంగా సామరస్యంగా హుజూరాబాద్ భవిష్యత్ కోసం కృషి చేయాలని, దీనికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రికార్డు మెజారిటీతో గెలిచిన

# క్రాంతిని సన్మానించిన ఈటల

## మంథని మున్సిపల్ 6వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా భారీ విజయం

## ప్రజలకు ఇలాగే సేవలు చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష



**మంథని ప్రతినిధి, మార్చి 26 (ప్రజా ప్రతిభ):**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపాలిటీలోని బోయిన్‌పేట్ 6వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి చారిత్రాత్మక విజయం సాధించిన పోతరవేని శ్రీలత-క్రాంతిని మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో క్రాంతిని ఈటల రాజేందర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సింహం గుర్తుపై పోటీ చేసిన క్రాంతి ఏకంగా 670 ఓట్లు సాధించి, 474 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం విశేషం. ఈ మెజారిటీ పెద్దపల్లి జిల్లాలోనే అత్యంత భారీ రికార్డుగా నిలిచింది. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. బోయిన్‌పేట్ ప్రజలకు ప్రస్తుతం అందిస్తున్న సేవలను ఇలాగే కొనసాగించాలని సూచించారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి మన్ననలు పొందుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆశీర్వదించారు. ఒక స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి ఇంతటి ఘనవిజయం సాధించడం పట్ల వార్డు ప్రజలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తి చాటి చెప్పిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

### 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు

### మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026

రామగుండం మార్చి 26 (ప్రజా ప్రతిభ)





హైదరాబాద్ రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తి చాటి చెప్పడానికే శాసనసభ్యుల క్రీడా పోటీలు ఎమ్మెల్యే క్రీడలు ఆటలు సంస్కృతిగా ఉత్సాహలా నిర్వహణ కమిటీ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి లు తెలిపారు ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు క్రీడలు పాటలు సంస్కృతిక ఉత్సాహాల నిర్వాహణ కమిటీ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం ఈరోజు అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటిసారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, యశస్వినిరెడ్డి, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు 28న ప్రారంభం మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు

## ముత్తారంలో మిన్నంటిన రామనామ స్మరణ

### అభయాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా 'పాలకొరక' వేడుక

### నేడు అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం..

### అన్నదాన ప్రసాద వితరణ





ముత్తారం ప్రతినిధి, మార్చి 26 (ప్రజా ప్రతిభ):

లోక కల్యాణార్థం అవతరించిన ఆదర్శ దంపతులు శ్రీ సీతారాముల కల్యాణోత్సవ సంబరాలు ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే ఈ వేడుకల మొదటి రోజున 'పాలకొరక' కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కాసార్లగడ్డ బస్టాండ్ ఆవరణ నుండి హనుమాన్ ఆలయం వరకు భక్తులు భారీ 'శోభాయాత్ర' నిర్వహించారు. కేసరి వర్ణ వస్త్రాలు ధరించిన హనుమాన్ భక్తులు, మంగళ హారతులతో మహిళలు ఈ యాత్రలో పాల్గొనగా.. "జై శ్రీరాం - జై హనుమాన్" నినాదాలతో ముత్తారం వీధులన్నీ మారుమోగిపోయాయి. సీతారాముల చిత్రపటాలతో అలంకరించిన వాహనం శోభాయాత్రకు ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చింది. శోభాయాత్ర అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పవిత్ర 'హోమ' కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక శాంతిని కాంక్షిస్తూ జరిపిన ఈ హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆహుతులను సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, నీడ వంటి అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేశారు.

# అసెంబ్లీలో రాష్ట్రాల వారికి కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలి

### ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

### తద్వారా సంక్షేమ పథకాలు అందించే వీలుంటుంది

### పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ పేరుతో ఇబ్బందులు కల్గకుండా చూడాలి

రామగుండం మార్చి 26 (ప్రజా ప్రతిభ)



హైదరాబాద్ అసెంబ్లీలో రాష్ట్రాల వారికి కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలి ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత 50 ఏళ్ల నుంచి కూలీలుగా పనిచేస్తున్న ఒరిస్సా, ఛత్తీస్ గడ్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన నిరుపేదలు ఇక్కడి పరిశ్రమలలో ఏళ్ల తరబడి పని చేస్తున్నారని అన్నారు. వారిని గుర్తించి కులం సర్టిఫికెట్లు ఇవ్వడం ద్వారా సంక్షేమ పథకాలు ఇచ్చే వీలుంటుందని అన్నారు. అంతే కాకుండా ఆ కుటుంబాలలో ఉన్న పిల్లలు ఉన్నత చదువులు చదివే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఎన్టీపీసీ పరిశ్రమలోని వివిధ విభాగాలలో వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అయితే వారికి పోలీసు వెరిఫికేషన్ సర్టిఫికెట్ పేరుతో 1500 వసూలు చేస్తూ నానా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వర్కర్స్ విషయంలో అధికారులు దృష్టి సారించాలన్నారు. వారికి నార్మల్ రుసుము చెల్లించే వీలుగా అవకాశం కల్పించాలన్నారు

## శ్రీరామ నవమి సందర్భంగా బందో బస్త్ ఏర్పాట్లు పరిశీలించిన ఏసీపీ రమేష్





రామగుండం మార్చి 26 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని లో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని 1 టౌన్ కోదండ రామాలయంలో రేపు జరిగే కళ్యాణం కోసం బందోబస్త్ కోసం ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్ స్వయంగా పరిశీలించారు. పండుగ సందర్భంగా భక్తుల భారీ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఆలయ పరిసరాల్లో పోలీసు సిబ్బందిని నియమించి బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, క్యూలైన్ల ద్వారా భక్తులను సజావుగా పంపించేలా చర్యలు చేపట్టామని చెప్పారు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు పండుగ వేళ శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గోదావరిఖని 1 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత పాటించండి, ప్రాణాలను కాపాడుకోండి

### అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి

### ట్యాంకర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన ఎసిపి మడత రమేష్, సిఐ ప్రవీణ్ కుమార్

రామగుండం మార్చి 26 (ప్రజా ప్రతిభ)






పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలోని ఐఓసీఎల్ పెట్రోల్, డిపోలో అరైవ్ అలైవ్ కార్యక్రమం మూడవ దశలో భాగంగా అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి ఆధ్వర్యంలో కుందనపల్లి లోని డిపోలో ట్యాంకర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ట్యాంకర్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని ఏసిపి రమేష్, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై బోయ వెంకటస్వామి తెలిపారు. ముఖ్యంగా ట్యాంకర్ డ్రైవర్లు దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే సందర్భంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, అలసటతో డ్రైవింగ్ చేయరాదని, అలసట వచ్చిన వెంటనే డ్రైవర్లు పది నిమిషాలు పక్కకు ఆపుకొని విశ్రాంతి తీసుకొని డ్రైవింగ్ మొదలు పెట్టాలని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్యాంకర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని డ్రైవర్స్ పోలీస్ శాఖ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపి మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ ,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, పోలీస్ సిబ్బంది, ట్యాంకర్ డ్రైవర్స్, ఓనర్స్, తదితరులు పాల్గొన్నారు

# ఎక్స్పర్ట్ వాటర్ పూరీఫైర్ సొల్యూషన్స్ షాప్‌ను ప్రారంభించిన

### ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు

రామగుండం మార్చి 26 (ప్రజా ప్రతిభ)





గోదావరిఖని లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని కళ్యాణ్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్పర్ట్ వాటర్ పూరీఫైర్ సొల్యూషన్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ రిబ్బన్ కట్ చేసి షాప్‌ను అధికారికంగా ప్రారంభించి, వ్యాపారానికి శుభారంభం కలిగించారు ఈ సందర్భంగా మాట్లాడిన మనాలి ఠాగూర్, స్వచ్ఛమైన తాగునీటి అవసరం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వాటర్ పూరీఫైర్ సెంటర్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు అలాగే షాప్ నిర్వాహకుడు నల్ల వినోద్ కి శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారంలో మరింత పురోగతి సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రాంతీయ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో తై బజార్, షాపుల బహిరంగ వేలం

## రూ.21.11 లక్షలకు తై బజార్ దక్కించుకున్న సామల శివాని..



**వేములవాడ, ప్రతినిధి మార్చ్ 26 (ప్రజా ప్రతిభ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం పట్టణంలోని తై బజార్ వసూళ్ల మరియు జాతర గ్రౌండ్ వద్ద గల మున్సిపల్ షాపునకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఫుల్ కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మరియు కమిషనర్ సంపత్ కుమార్ పర్యవేక్షణలో ఈ వేలం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిపారు. తొలుత తై బజార్ వేలం నిర్వహించగా మొత్తం 8 మంది పోటీదారులు పాల్గొన్నారు. ఇందులో సామల శివాని అత్యధికంగా 21,11,632 రూపాయలకు పాట పాడి తైబజార్ హక్కులను దక్కించుకున్నారు. అనంతరం జాతర గ్రౌండ్ వద్ద గల మున్సిపల్ షాపు (షట్టర్) వేలంలో 5 గురు పాల్గొనగా ఆకారం వినయ్ 2,34,000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించేందుకు ఈ వేలం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, రెవెన్యూ అధికారి మాలతి, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1నుంచి మన ఇసుక వాహనంతో సరఫరా: జిల్లా కలెక్టర్

ఏప్రిల్ 1నుంచి మన ఇసుక వాహనంతో సరఫరా: జిల్లా కలెక్టర్
ఇసుక కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి..
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇబ్బందులు రావద్దు..
ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..
కలెక్టర్ గారి మా అగర్వాల్





**వేములవాడ, ప్రతినిధి మార్చి 26 (ప్రజా ప్రతిభ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చే నెల ఏప్రిల్ 1 తేదీ నుంచి మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక సరఫరా అవుతుందని కలెక్టర్ గరీమ అగర్వాల్ వెల్లడించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ఇసుక సరఫరా తదితర అంశాలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గురువారం నిర్వహించగా కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి. గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, తో కలిసి వివిధ శాఖల అధికారులు, తహసిల్దార్లు, ఎస్ హెచ్ ఓ లతో కలిసి, ఐ డి ఓ సి, లో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరీమ అగర్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చే నెల ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఇబ్బందులు రా వద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీం లు ఏర్పాటు చేయాలని ఆయా ఇసుక రీచ్ లను రెవెన్యూ, పోలీస్ అధికారులు తనకఖీ చేయాలని సూచించారు. ఇసుక అక్రమ తవ్వకాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ఇటుక బట్టీలు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత సమయంలోనే ఇసుక సరఫరా చేయాలని ఎస్పీ మహేష్ బి. గీతే సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం నిఘా పెడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి క్రాంతికుమార్, డిఎస్పి నాగేంద్ర చారి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ రేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, నేటిపారుదల, భూగర్భ జల అధికారులు, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న సుందరగిరిలో గొర్రెల,మేకల వారసంతకు వేలం..

## వేలంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్న సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి..




**చిగురుమామిడి, మార్చి 26 ప్రజా ప్రతిభ**
మండలంలోని సుందరగిరి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఈనెల 28న శనివారం ఉదయం 10గంటలకు 2026-2027 సంవత్సరానికి గాను గొర్రెల మేకల వారసంత వేలం వేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష వెంకటరమణారెడ్డిలు మాట్లాడుతూ 28న జరిగే టెండర్ లో టెండర్ దారులు పెద్ద మొత్తంలో పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కోరారు.వారసంత అంగడి వేలంలో పలు షరతులను పెట్టినట్లు పేర్కొన్నారు.వారసంత వేలంలో పాల్గొనే ముందు 50వేల రూపాయలు డిపాజిట్ చేయలని,వారసంత వేలంలో పాల్గొనే సభ్యుల డిపాజిట్ నుండి 2వేల నాన్ రిఫండబల్ అమౌంట్ గా నిర్ణయించడం జరిగిందన్నారు.వారసంత వేలంలో హెచ్చు పాటదారుడి డిపాజిట్ మినహా మిగతా వారి డిపాజిట్ వాపస్ ఇస్తామని,వారసంత వేలం పూర్తయిన వెంటనే వేలము పాటలో సగం రూపాయలు చెల్లించి రశీదు పొందలన్నారు.
మిగతా సగం రూపాయలు అక్టోబర్ వరకు (6మాసములకు) 2026వరకు పూర్తి రూపాయలు చెల్లించిదుపొందాలన్నారు. వారసంత వేలంలో సరియగు పాట రానియెడల వారసంత వేలం వాయిదా వేయనున్నట్లు చెప్పారు.వారసంత మద్దతు తేదీ 01.04.2026 నుండి 31.3.2027వరకు మాత్రమేనని చెప్పారు.గ్రామపంచాయతీ కార్యాలయ అనుమతితో ఇతర షరతులు వర్తిస్తాయని సర్పంచ్ వివరించారు.

# మానవత్వం చాటుకున్న ఈటల రాజేందర్

హుజురాబాద్ పర్యటన ముగించుకొని హన్మకొండకు..
మార్గమధ్యలో రోడ్డుప్రమాదం.
రోడ్డు ప్రమాదం జరిగి ఆటో బోల్తాపడగా, వెంటనే గ్రహించి కాన్వాయ్ ఆపి తక్షణమే స్పందన.





**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 26, ప్రజా ప్రతిభ:**
మానవత్వం చాటిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ వివరాల్లోకి వెళ్తే గురువారం రోజున హుజురాబాద్ పర్యటన ముగించుకొని హన్మకొండకు రోడ్డు మార్గంలో వెళ్తుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం జరిగి ఆటో బోల్తాపడగా, వెంటనే వారిని గ్రహించి కాన్వాయ్ ఆపి తక్షణమే అంబులెన్స్ కు ఫోన్ చేసి, వారికి ఆర్థిక సహాయం అందించి, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా దీనిని ప్రయాణికులు చూసి ఎవడెక్కడ పోతే నాకేంటి అనే ఈ రోజుల్లో స్వయంగా కాన్వాయ్ ఆపి ఒక మనిషి ప్రాణం రక్షించాడని వర్షం వ్యక్తం చేశారు. ఆపదలో ఉండే వారిని ఆదుకోవడమే రాజకీయ నాయకుడి లక్షణమని ఈటల రాజేందర్ మెచ్చుకున్నారు.

# 19వ డివిజన్ కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డిని సన్మానించిన

## సూర్య మహిళా స్లంమ్ సమైక్య సభ్యులు






**రామగుండం మార్చి 26 (ప్రజా ప్రతిభ)**
8 ఇంక్లైన్ కాలనీ భవాని గార్డెన్ లో ఏర్పాటు చేసిన సూర్య మహిళా స్లంమ్ సమైక్య సభ్యుల జనరల్ బాడీ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన 19వ డివిజన్ కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి ని సన్మానించిన మహిళ సభ్యులు అనంతరం కాంగ్రెస్ పార్టీ మహిళలను అత్యున్నత స్థాయిలో ఉంచాలని,కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ , మహిళల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనీ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి హర్షం వ్యక్తం చేశారు..
వారికి ముందస్తుగా శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు

## హుజురాబాద్ బార్ అసోసియేషన్

# నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గం అధ్యక్షులు గా కేసరి శేషయ్య ఘన విజయం.





**హుజురాబాద్ ప్రతినిధి, మార్చ్ 26, ప్రజా ప్రతిభ:**
స్థానిక బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం రోజు ఉత్సాహభరిత వాతావరణం లో జరిగాయి. మొత్తం125 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, ఎన్నికల అధికారులు జోజుల ప్రవీణ్ కుమార్, గురాలవెంకటే కుమార్, బాగోతు కుమార స్వామి ఫలితాలను వెల్లడించారు. ?విజేతల వివరాలు. అధ్యక్షులుగా కేసరి శేషయ్య 63ఓట్లు తన సమీప ప్రత్యర్థి శంకర్ కనుకుంట్ల పై విజయం సాధించారు. ?ప్రధాన కార్యదర్శిగా పాక జ్యోత్స్న దేవి 85ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులు గా రాజేష్ పిట్టాల 84 ఓట్లు, ?జాయింట్ సెక్రటరీగా యెంగాల లింగమూర్తి 47 ఓట్లు, ?క్రీడా, సాంస్కృతిక కార్యదర్శిగా మోరే కళ్యాణ్ 74 ఓట్లు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా యాస్మిన్ 66 ఓట్లు వచ్చాయి. ?ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ముగియడంతో నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు అభినందించారు.

# శ్రీహరి కోట.. సతీష్ ధావన్ స్పేస్

## సెంటర్‌కు, పి యం గర్ల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు: వేములవాడ.



**వేములవాడ, ప్రతినిధి మార్చ్ 26 (ప్రజా ప్రతిభ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో.. అగస్త్య ఫౌండేషన్ మరియు ప్లానేటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా కా మున్సాట్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 59 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరి కోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శనకు ఎంపిక కాగా అట్టి విద్యార్థుల్లో భాగంగా వేములవాడ పట్టణంలోని పీఎం గర్ల్స్ ఉన్నత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎం చరణ్ తేజ, ఎస్ శివతేజ, ఎం రవి తేజ, జి మణిశంకర్, గైడ్ టీచర్ చక్రపాణి అరుంధతి, ఆధ్వర్యంలో గురువారం రోజున సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ను సందర్శించారు. ఈ పర్యటనలో వారు అంతరిక్ష పరిశోధన, సాంకేతిక పురోగతిని ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రీహరికోటకు ఎంపికై స్పేస్ సెంటర్ సందర్శనకు వెళ్లినందుకు గాను జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బన్నాజీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను, గైడ్ టీచర్ ను అభినందించారు.

# సూపరింటెండెంట్ విధులకు గైర్హాజరు

## షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



**జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 26 ప్రజా ప్రతిభ న్యూస్:**

ఎమ్మారై యంత్రం ఏర్పాటుకు అవసరమైన విద్యుత్తు సరఫరా పనుల్లో జాప్యంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి ఎమ్మారై పరికరం, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన విద్యుత్ సౌకర్యాల కల్పనలో జరుగుతున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఉన్నట్లు గమనించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ విధులకు గైర్హాజరు కావడంపై షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆర్డిఓను పర్యవేక్షణ సంబంధిత అధికారిగా నియమించామని తెలిపారు.విద్యుత్ సరఫరా ఏర్పాటుకు అవసరమైన పరికరాలను ఇప్పటికీ సమకూర్చకపోవడంపై కలెక్టర్ ప్రశ్నిస్తూ, ఈ విధంగా కొనసాగితే పనులు పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజులు పడుతాయని అసహనం వ్యక్తం చేశారు. యంత్రం ఏర్పాటు అవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఈ నెలాఖరు వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఉప పర్యవేక్షకులు డా వెంకటరత్నం, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా రాజేష్, టిజిఎంఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఆకస్మిక తనిఖీ

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 26 ప్రజా ప్రతిభ న్యూస్:**

జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా, పారదర్శకంగా కొనసాగాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం భూపాలపల్లిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ (లక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వినియోగదారులకు అందిస్తున్న సేవలు, పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా విధానం, నిల్వల పరిస్థితి, అమ్మకాల విధానం, భద్రతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, వినియోగదారులకు సమయానికి సరఫరా అందేలా అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.ప్రజలు సామాజిక మాధ్యమంలో ప్రచారం అవుతున్న వదంతులను నమ్మవద్దని, అవసరానికి అనుగుణంగా మాత్రమే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఆయిల్ కంపెనీలు ఇండెంట్ల ఆధారంగా నిరంతర సరఫరా కొనసాగిస్తున్నాయని వెల్లడించారు.వదంతుల నేపథ్యంలో ఎవరైనా అక్రమంగా నిల్వలు చేయడం లేదా అక్రమంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేపడితే, వారిపై చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కోసం కలెక్టర్ అధ్యక్షతన ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ పనిచేస్తోందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా నిత్యవసర సరఫరాలపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని పేర్కొన్నారు.పెట్రోల్ బంక్ యజమానులు ధరల బోర్డులు, నిల్వ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, వినియోగదారులతో వినయంగా ప్రవర్తించాలని ఆదేశించారు. ఆయిల్ కంపెనీల గైడ్‌లైన్స్‌ను తప్పనిసరిగా పాటిస్తూ, తగినంత స్టాక్ నిల్వ ఉంచి, సమయానికి ఇండెంట్లు పెట్టాలని సూచించారు.ఈ తనిఖీలో పౌర సరఫరాల అధికారి శరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి కోదండ సీతారాముల కళ్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలి

## -ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు.

**బయ్యారం,ప్రజా ప్రతిభ,మార్చి 26.**

బయ్యారం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయంలో లోకకల్యాణార్థం నేడు జరిగే సీతారాముల వారి కళ్యాణమహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ,అర్చకులు సుదర్శన చార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉదయం 10:00 గంటలకు ఎదుర్కోళ్ళు 12:05 నిమిషాలకు శుభ ముహూర్తంలో శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం,మధ్యాహ్నం 12:45 కోదండరామ ఫంక్షన్ హాలులో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం జరుగుతాయని ఆలయ కమిటీ వారు తెలిపారు.ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ జరుపుకోవడం ఆనావయితీగా వస్తుందని,ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకుంటారని సుదర్శన చార్యులు తెలిపారు.



# బయ్యారం మండలంలో ప్రాణాలు తీస్తున్న గుడుంబా

-అమ్మకాలపై ప్రశ్నించిన విలేకరిపై దాడికి యత్నం.

-గ్రామాల్లో పెరుగుతున్న గుడుంబా దుకాణాలు.

-అధికారుల పర్యవేక్షణ కరువు.

-ప్రజల పాలిట శాపంగా మారుతున్న గుడుంబా.



**బయ్యారం,ప్రజా ప్రతిభ,మార్చి 26.**

పల్లెల్లో గుడుంబా గుప్పుమంటోంది.మారుమూల గ్రామాలు,గిరిజన తండాల్లో గుట్టుచప్పుడు కాకుండా సారా తయారు చేస్తున్నారు.అబ్కారీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పల్లెల్లో నాటు సారా ఏరులై పారుతోంది.బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.గుడుంబా అమ్మకాలు చెయ్యొదంటూ ప్రశ్నించిన విలేఖరిపై దాడి చెయ్యడానికి ప్రయత్నించిన గుడుంబా వ్యాపారులు.కొత్తపేట గ్రామంలో చిన్న చిన్న షాపుల్లో నాటు సారా అమ్మకాలను కొందరు తమ ప్రవృత్తిగా కొనసాగిస్తున్నారు.పూరి గుడిసెల్లో బట్టీలను పెట్టి దొంగచాటుగా నాటు సారాను కాస్తుంటారు.సారాను ప్లాస్టిక్ ప్యాకెట్లలో నింపి గ్రామ సరిహద్దుల్లో ఇటుక బట్టీల కూలీలకు విక్రయాలు సాగిస్తున్నారు.




**మద్యం అధిక ధరలతో..**

మద్యం ధరలు అధికంగా ఉండడంతో పేదలు గుడుంబా వైపు మొగ్గుచూపుతున్నారు.ఒక్కోసారా ప్యాకెట్టు తక్కువ ధరకే లభిస్తుండటంతో ధరలు అధికంగా ఉన్న మద్యాన్ని కొనలేక కూలీ పనులు చేసుకునే వారు సారాకు బానిసలవుతున్నారు.తక్కువ ధరకు దొరుకుతుందని హానికర పదార్థాలతో తయారు చేస్తున్న విషయం గమనించక నాటు సారాను తాగుతు పేద ప్రజలు తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.


**ముందు కిరాణం..వెనుక అమ్మకాలు..**

మండలంలో మారుమూల అటవీ ప్రాంత గ్రామాల్లోని కిరాణా దుకాణాలు మత్తును ఎక్కించే కేంద్రాలుగా మారుతున్నాయి.ముందు కిరాణం వస్తువులు విక్రయిస్తుండగా..వెనుక గుడుంబా,మద్యం అమ్ముతున్నారు.180 ఎం ఎల్ గుడుంబా బాటిల్ రూ.30 చొప్పున లభిస్తుండడంతో వృద్ధులు,యువకులు సైతం దీనికి అలవాటు పడుతున్నారు.తక్కువ ధరకు దొరుకుతుండటంతో.. ఎక్కువగా తాగుతున్నారు.కొత్తపేట, నామాలపాడు ప్రాంతాల్లో ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు సైతం దీనికి బానిసలుగా మారుతున్నారు.

**దాడులకు దూరంగా ఎక్సైజ్ అధికారులు.**

గుడుంబా నిర్మూలనకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నప్పటికీ...నిత్యం తనిఖీ చెయ్యాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం దాడులకు దూరంగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## యూట్యూబర్ వైష్ణవి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**రాయికల్, మార్చి 26 (ప్రజా ప్రతిభ)**

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో హత్యకు గురైన యూట్యూబర్ వైష్ణవి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వైష్ణవి హత్య కేసు వివరాలను పోలీసులకు ఫోన్ చేసి తెలుసుకున్నారు. వైష్ణవి ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఆదరణ చూసి బీజేపీ ఓర్వలేక పోతుంది..

### యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అప్పాల శ్రీనివాస్

**జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 26 ప్రజా ప్రతిభ న్యూస్:**



ఢీల్లీలో అక్బర్ రోడ్లో ఉన్న జాతీయ కాంగ్రెస్ కార్యాలయం తో పాటు రెజీనా రోడ్ లో ఉన్న యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయాన్ని ఈనెల 28 తేదీ లోపు ఖాళీ చేయాలని కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ నోటీసులు ఇవ్వడాన్ని గణపురం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అప్పాల శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఆదరణ చూసి బిజెపి ప్రభుత్వం ఓర్వలేక పోతుందని ఆయన విమర్శించారు. బిజెపి ప్రభుత్వం పై యూత్ కాంగ్రెస్ చేసే పోరాటాలని చూసి జీర్ణించుకోలేక కక్ష సాధింపునకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. ఎన్ని నోటీసులు ఇచ్చిన కేంద్రం పై కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నియోజకవర్గ నాయకులు




**బయ్యారం,ప్రజా ప్రతిభ,మార్చి 26.**

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి,కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబుతో కలిసి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరిష్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసీ శాలువాతో ఘనంగా సత్కారించినట్లు కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా బయ్యారం,గార్ల మండలంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంతా కలెక్టర్ ను కలిసినట్లు తెలిపారు.

## మార్చి 29న 6వ తరగతి ప్రవేశ పరీక్ష.

### -ప్రిన్సిపాల్ అశోక్ కుమార్.

**బయ్యారం,ప్రజా ప్రతిభ,మార్చి 26.**



బయ్యారం మండలపరిధిలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ల్లో 6వ తరగతి లో ప్రవేశ పరీక్ష మార్చి 29న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలులో ఆదివారం జరుగుతుందని ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ గురువారం తెలిపారు.ఈ ప్రవేశ పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్స్ వెబ్ సైట్ లో పొందవచ్చని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వెబ్ సైట్ లో హాల్ టికెట్స్ ముందుగానే ప్రింట్ తీసుకొని పరీక్షా కేంద్రాలకు హాజరవ్వాలని విద్యార్థులకు సూచించారు.


# సోనియాగాంధీ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

## టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్.

## జిల్లా మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అరుణ్.

మహబూబాబాద్ మార్చి 26 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట నాయక్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ ఇటీవల అస్వస్థకు గురై సర్ గంగారాం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.సోనియా గాంధీ వెంటనే కోలుకోవాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ పత్తిపాక రోడ్డు నందు గల సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ పాత్ర అమోఘమైనదని అలాగే తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ పట్ల అమోఘమైన గౌరవ మర్యాదలు కృతజ్ఞత అభిమానాల తో ఉన్నారని సోనియా గాంధీ వెంటనే కోలుకొని దేశ క్రియాశీల రాజకీయాలలో తనదైన పాత్ర పోషించాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఎండి అరుణ్ మహబూబాబాద్ అర్బన్ ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ శంకర్ నాయక్ ఎస్.కె



గపూర్ రాంబాబు నాయక్ పట్టణ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు గాడి పెల్లి వెంకన్న జిల్లా ఓబీసీ సెల్ నాయకులు మేకల శివ 23వ వార్డు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రతిభ గిరిజన గురుకులాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

మహబూబాబాద్ మార్చి 26 (ప్రజా ప్రతిభ).



తెలంగాణ రాష్ట్రంలో గల 16 ప్రతిభ గురుకుల పాఠశాలలో (సి ఓ ఈ) 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రాంతీయ సమన్వయ కర్త పీ.రత్న కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ వివరాలను వెల్లడించారు ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన ఈ కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతోపాటు ( ఐఐటి జేఈఈ ఎన్ఈఈటి) వంటి పరీక్షలకు ఉచిత శిక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తు చివరి తేదీ07.04.2026.పరీక్ష తేదీ ఏప్రిల్.19.2026 దరఖాస్తు రుసుము ఉచితం ఎంపిక విధానం: ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ మెరిట్ ఆధారంగా ఉంటుందన్నారు.దరఖాస్తు చేయు విధానం ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు 8333800221 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# శ్రీ సీతారామ కళ్యాణ కళ్యాణ మహోత్సవాలు

## దేవాదాయ శాఖ తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించాలి,

## దేవాదాయ శాఖ నే అధికారికంగా నిర్వహించాలి.

## శ్రీరామ మందిరానికి సౌకర్యాలు వసతులు కల్పించాలి .

## అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరు వల్లనే గాంధీ పార్క్ బదులు రోడ్ల పైనే 5 ఏళ్లుగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ నిర్వహణ.

## .33 వ వార్డు కౌన్సిలర్, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారథి రెడ్డి .

మహబూబాబాద్ మార్చి 26 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో నేడు మార్చి 27 న జరిగే శ్రీ సీతారాములకల్యాణ మహోత్సవం ప్రభుత్వం, దేవదాయ శాఖ నే నిధులు కేటాయించి అధికారికంగా నిర్వహించాలని 33 వ వార్డు కౌన్సిలర్ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారది రెడ్డి డిమాండ్.చేశారు, ఈ సందర్భంగా గుడిని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల, అధికారుల తీరు వల్లనే గత 5 ఏండ్లుగా గాంధీ పార్క్ లో కాకుండా రోడ్ పైనే సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నారని అన్నారు .నూతన కూరగాయలు మార్కెట్ ప్రారంభించి కూడా ఇలా చేయడం శోచనీయం అన్నారు.అరకొరనిధులు దాతలు ఇచ్చే నిధులు కాకుండా భద్రాచలం తర్వాత అంత పెద్దగా నిర్వహించే మానుకోట జిల్లా కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖ నే నిధులు కేటాయించి జరపాలన్నారు,దూప దీప నైవేద్యలకు గుడి అభివృద్ధి కి, భక్తుల అవసరాలకు వాష్ రూమ్స్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలన్నారు.ఆలయ అభివృద్ధి కి మెయింటెన్స్ కు షాప్స్ నిర్మించి అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ రేష పల్లి నవీన్ పెరుగు కుమార్ తండ సందీప్ నీలం వెంకటేశ్వర్లు బానోత్ లింగ్య నాయక్ బండి వెంకట్రామ్ నర్సయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి

## పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

## పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులు చేపట్టాలి

## కూలీలకు ప్లే స్లిప్పులు ఇచ్చి వారం వారం వేతనాలు చెల్లించాలి

## ఉపాధి జిల్లా పిడి మధుసూదన రాజు కి వినతి పత్రం.

## మహబూబాబాద్ మార్చి 26( ప్రజా ప్రతిభ).

## తెలంగాణ వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య.

మహబూబాబాద్ మార్చి 26( ప్రజా ప్రతిభ).



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిలో జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్లేసుప్పులు ఇచ్చి వారం వారం వేతనాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదల సంఘం మహబూబాద్ జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మార్చి 26 గురువారం రోజున వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా పిడిమధుసూదన రాజు కి అందజేశారు.అనంతరం వీరయ్య మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పర్యటనలు నిర్వహించి సర్వే చేయగా 8 వారాల నుండి 15 వారాల వరకు కూలీలు చేసిన పనులకు డబ్బులు చెల్లించకుండా కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కూలీలు రోజువారీగా ఎంత వేతనం పడుతుంది ప్లేసిప్లివ్వాలి కానీ ప్లే సిప్లి ఇవ్వకుండా పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మంచినీరు టెంట్లు పనిముట్లు ప్రాథమిక కిట్టు కల్పించడం లేదని అన్నారు. పని కావాలని కోరిన వారికి పనులు కల్పించడం లేదన్నారు ఆధార్ కార్డు ఆధారంగా వేతనాలు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని ఆన్లైన్ మస్త విధానం రద్దు చేయాలని పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీని విస్తరించి పట్టణ పేదలకు పనులు కల్పించాలని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్ల రూపాయలు నిధులు పెంచాలని ఉపాధి పనిలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇతర సిబ్బందికి నెలవారీగా వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళన పోరాటాల జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు ఈటుకూరి లాలయ్య బొజ్జ వెంకన్న కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు ఎంపికలు

## ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. దేశీరాం.

మహబూబాబాద్ మార్చి 26( ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ నందు 5వ తరగతిలో కేవలం గిరిజన ( ఎస్టి ) బాలురులతో 40 సీట్లను బ్యాటరీ టెస్ట్ ద్వారా నింపుట కొరకు ఈనెల 28, 29 30 తేదీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాతిపదికన కొత్తగూడ మండలంలోని స్పోర్ట్స్ పాఠశాల యందు ఎంపికలు జరుగునని ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు దేశీరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న గిరిజన (ఎస్టి) బాలురులకు ఆహ్వానం పలుకుతున్నారని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.



# బయ్యారం మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

బయ్యారం, ప్రజా ప్రతిభ,మార్చి 26.



బయ్యారం మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకురాలు కల్పన సునీల్ నాయక్. సీతారాముల అనుగ్రహంతో ఈ నవమి మీ ఇళ్లల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు,నిండు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.రాములవారి కళ్యాణోత్సవంతో శ్రీ రామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ సందర్భంగా శ్రీరాముని ఆదర్శాలు,ధర్మం,కరుణను అనుసరిస్తూ సమాజంలో శాంతి, సమగ్రతను పెంపొందించాలని కల్పన సునీల్ నాయక్ ఆకాంక్షించారు.

# పారిశుధ్యం అభివృద్ధి నిర్వహణ పక్కాగా ఉండాలి

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో.






మహబూబాబాద్/డోర్నకల్/ మార్చి 26 (ప్రజా ప్రతిభ).

పారిశుధ్యం అండ్ అభివృద్ధి పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. గురువారం డోర్నకల్ మునిసిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డుల వారీగా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు.బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా ఆదాయాన్ని పెంచుకోవాలని, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని సూచించారు.వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించి, అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.సోలార్, ఎలక్ట్రికల్ కుక్కర్లు, ఇండక్షన్ స్టౌల లభ్యత మరియు ధరలపై వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికలు ఉంటే, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీతో కలిసి సూచించారు. ఈ సమావేశంలో డోర్నకల్ మునిసిపల్ కమిషనర్ నిరంజన్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు,పట్ల మధు

## ఛలో అసెంబ్లీ లో అక్రమ అరెస్టులను ఖండిస్తూ,

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

## విద్యార్థులు గొంతు నొక్కుతున్న కాంగ్రెస్ సర్కార్.




మహబూబాబాద్ మార్చి 26 (ప్రజా ప్రతిభ).

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిన్న చలో అసెంబ్లీ నిర్వహించిన సందర్భంగా అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న కనీసం విద్యాశాఖ మంత్రి లేరని అన్నారు.ఈ రాష్ట్రంలో దాదాపు 8500 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్పు ఉండడం వల్ల పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో బిజెపి ప్రభుత్వంలో వివరిస్తూ ప్రశ్నించే గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన ఆకునూరి మురళి కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం విద్యా రంగానికి 18 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండా రాకేష్ జిల్లా నాయకులు వంశీ చందు అషర్ఫ ప్రకాశ్ విక్రమ్ వినయ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపాలెంలో సీసీ కెమెరాల ఏర్పాటు





**తొర్రూర్, రూరల్, మార్చి 26, (ప్రజా ప్రతిభ):**
గ్రామ భద్రతను బలోపేతం చేసే దిశగా చర్లపాలెం గ్రామంలో కీలక నిర్ణయం తీసుకొని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలను పరిరక్షించడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తొర్రూర్ ఎస్సై ఉపేందర్, గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, ఉప సర్పంచ్ జీనుగా రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామంలోని కార్యకలాపాలపై పర్యవేక్షణ సులభమవుతుందన , ఇది ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంచి శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరటి యాకూబ్ రెడ్డి, బిరెల్లి మహేందర్ రెడ్డి, జీనుగా అనంత రెడ్డి, కాలుసాని సుధాకర్ రెడ్డి, చీకటి అజయ్ గౌడ్, ధర్మారపు శ్రీను, ధర్మారపు నాగయ్య, ధర్మారపు యాకయ్య, పులిగుజ్జ యాకయ్య, గజ్జి యాకన్న, చిట్టి మల్ల కిరణ్, దర్శనాల మహేందర్, నక్క మహేందర్, కర్ర రామ్మోహన్ రెడ్డి, సముద్రాల సోమయ్య, పెరటి గంగాధర్ రెడ్డి, నక్క నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన సిద్దుల గుట్ట..

**- గిరి ప్రదక్షిణకు భారీగా తరలివచ్చిన భక్తులు..**



**బచ్చన్నపేట, మార్చి26 (ప్రజా ప్రతిభ):**
జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఆరుద్ర నక్షత్రం గురువారం రోజున గిరి ప్రదక్షిణను ఆలయ ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, ఈవో వంశీ, సర్పంచ్ కవిత మురళిలు ప్రారంభించారు. దాదాపు 5 కిలోమీటర్ల మేర గుట్ట చుట్టూ కాలినడకన గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ప్రతి అడుగులోనూ భక్తి, ప్రతి శ్వాసలోనూ శివనామస్మరణతో భక్తులు గిరి ప్రదక్షిణ పూర్తి చేశారు. కుటుంబ సమేతంగా, చిన్నారులు, వృద్ధులు సైతం ఈ పవిత్ర యాత్రలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.. స్వామి వారి ఆశీస్సులతో గిరి ప్రదక్షిణ విజయవంతమైందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని పెంపొందిస్తాయని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత మంది భక్తులు పాల్గొని ఈ పుణ్య కార్యాన్ని మరింత ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులు కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

**- వైద్యులు అందుబాటులో ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**



**బచ్చన్నపేట, మార్చి 26, (ప్రజా ప్రతిభ):**
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శుభ్రత, వైద్య సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించాలని, చెట్లను సంరక్షిస్తూ పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.

# స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశాల కొరకు జిల్లా స్థాయి ఎంపికలు

## జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓలేటి జ్యోతి

**మహబూబాబాద్ మార్చి 26 (ప్రజా ప్రతిభ).**
మహబూబాబాద్ జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ 2026-27 తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలనుసారం, జిల్లా కలెక్టర్ అనుమతి తో 2026-27 సంవత్సరానికి గాను 4వ తరగతి బాల,బాలికలకు స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడునని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓలేటి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 18 మండలాల మండల స్థాయిలో సెలెక్ట్ అయిన బాల, బాలికలకు మార్చి 31వ తేదీన ఉదయం 8.00 గంటల కి ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లాఎంపిక పోటీలు జరుగునని అన్నారు. బాల బాలికలకు ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6 ఇ 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ వంటి తొమ్మిది రకముల పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఇందులో అర్హత సాధించిన బాలికలు 10 మంది, బాలురు 10 మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపికలకు పంపించడం జరుగుతుందన్నారు.కావున జిల్లాస్థాయి ఎంపికలకు హాజరగు బాల, బాలికలు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రం, వయస్సు మరియు స్టడీ ధ్రువీకరణ పత్రము, ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు మరియు 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (ఒరిజినల్ మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు) వెంట తీసుకుని రావాలని తెలి పారు. మండల స్థాయిలో గెలుపొందిన బాల, బాలికలు జిల్లా స్థాయి సెలెక్షన్స్ కు హాజరుకాగలరు. మరిన్ని వివరాలకు సెల్. 9440630681 ను సంప్రదించాలని సూచించారు.





## జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్


# నాయక్ తండ్రి స్వర్గీయ జాటోతు లచ్చ నాయక్ దశదినకర్మ

## హాజరై నివాళి అర్పించిన ప్రముఖులు



**మహబూబాబాద్ మార్చి 26 (ప్రజా ప్రతిభ).**
మహబూబాబాద్ జిల్లా గూడూర్ మండల కేంద్రంలోని మచ్చర్ల గ్రామంలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రిలచ్చ నాయక్ దశదిన కార్యక్రమములో పాల్గొని వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,మాజీ బిసి కమిషన్ సభ్యులు ఆచారి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లా ఎస్పీ శబరిష్ ,మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోతు జ్యోతి రమేష్ బీజేపీ సీనియర్ నాయకులు ధర్మ రావు,సీనియర్ నాయకులు అమర్ సింగ్ తిలవాత్ ,మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ ,మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభ వెంకటేశ్వర్లు, డిసిసి ప్రెసిడెంట్ ఉమా,డిసిసి మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, వడ్డేపల్లి రామచందర్ ,సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి అభిలాష్ రెడ్డి చిత్రంలో పెరుగు కుమార్ రేశ పల్లి నవీన్ తండా సందీప్ బానోత్ లింగ్యా బయ్య శ్రీను , మాజీ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ గుండా రాజశేఖర్ నాయకులు మార్నేని రఘు దౌలాగర్ శంకర్ కర్పూరపు గోపి,అంబాల శివ గూడూర్ మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాత్రికేయ మిత్రులు జాటోతు హుస్సేన్ నాయక్ తండ్రి యొక్క సేవలను స్మరిస్తూ అదేవిధంగా వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి యొక్క కుటుంబానికి ఎల్లవేళలా ఆత్మీయ బంధంతో తోడుంటామన్నారు.





# మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం

**- షిరిడి సాయి అన్నదాన కమిటీ సేవా కార్యక్రమం**

**- సాయిబాబా మందిరంలో ఘనంగా సన్మాన కార్యక్రమం**

**- 19వ, 34వ వార్డు కౌన్సిలర్లకు గౌరవ వందనం**

**- వెయ్యి మందికి అన్నదానం నిర్వహణ**

**- కమిటీ సభ్యుల సేవా భావానికి ప్రశంసలు**


**మహబూబాబాద్, మార్చి 26 (ప్రజా ప్రతిభ):**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని సాయిబాబా మందిరంలో షిరిడి సాయి అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్తో పాటు 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్, 34వ వార్డు కౌన్సిలర్ గుండా రాజశేఖర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని కమిటీ అధ్యక్షుడు కుంచారపు నారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా, సభ్యులు కర్లపాటి కృష్ణారావు, ప్రేమ్ చంద్ వ్యాస్, శ్రీరంగం కృష్ణమూర్తి, పుల్లకాండ వేణుగోపాల్ రావు, కుంచారపు వెంకటేశ్వర్లు, బొడ్ల కామేశ్వరరావు, బొడ్డు పెల్లి జనార్దన్, మహేందర్, శ్రీరంగం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు, స్థానిక ప్రజలకు వెయ్యి మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.





# మేడారం గద్దెల వద్ద ప్రమాదం...

## - పూజారి కుమారుడికి తీవ్ర గాయాలు...
## - నిర్మాణాల నాణ్యతపై విమర్శలు...
## - ప్రభుత్వంపై రాజకీయ ఆరోపణలు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26( ప్రజా ప్రతిభ)**

తెలంగాణలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరుగాంచిన మేడారం సమ్మక్క--సారలమ్మ గద్దెల వద్ద జరిగిన ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గద్దెల పరిసరాల్లో ఇటీవల నిర్మించిన రాతి దిమ్మలు అకస్మాత్తుగా కూలిపోవడంతో సమ్మక్క ప్రధాన పూజారి కుటుంబానికి చెందిన బాలుడు యువన్ (6) తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన రానా రమేష్ కుమారుడు యువన్ గద్దెల వద్ద ఆడుకుంటున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రాతి నిర్మాణాలు ఒక్కసారిగా కూలిపోవడంతో బాలుడి కాలు రెండు చోట్ల విరిగినట్లు సమాచారం. గాయపడిన బాలుడిని స్థానికులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్‌కు పంపించారు. ప్రస్తుతం బాలుడు చికిత్స పొందుతున్నాడు.

### నాసిరకం పనులపై తీవ్ర విమర్శలు


ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడారం వంటి అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆధ్యాత్మిక ప్రదేశంలో నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్వహించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు. ఇటీవల నిర్మించిన రాతి కట్టడాలు బలహీనంగా ఉండటం, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం ఈ ఘటనకు కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణాల పర్యవేక్షణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రాజకీయ ఆరోపణలు -- చర్యల కోసం డిమాండ్

ఈ ఘటనపై రాజకీయ నాయకులు కూడా తీవ్రంగా స్పందించారు. బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన సురేందర్ గాయపడిన బాలుడికి ప్రభుత్వం పూర్తి వైద్య ఖర్చులు భరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పనుల్లో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన విమర్శించారు.

బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఈ ఘటనను ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా అభివర్ణించారు. వందేళ్ల పాటు నిలుస్తాయని చెప్పిన నిర్మాణాలు వంద రోజులు కూడా నిలవలేదని విమర్శిస్తూ, కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి నాణ్యతను పట్టించుకోలేదని ఆరోపించారు. మేడారం పనులపై సిట్ విచారణ చేపట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన





అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత మంత్రులు నైతిక బాధ్యత వహించాలని కూడా కోరారు.

### అధికారుల మౌనం -- భక్తుల్లో ఆందోళన

ఈ ఘటనపై సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు అధికారికంగా స్పందించకపోవడం గమనార్హం. ప్రమాదానికి గల అసలు కారణాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం భద్రతా ప్రమాణాలపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘంపై తప్పుడు ఆరోపణలు చేసిన

## కాంగ్రెస్, టిడిపి పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య పై చర్యలు తీసుకోవాలని

## మన్య సీమ పరిరక్షణ రక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు డిమాండ్

**మంగపేట మార్చి 26(ప్రజా ప్రతిభ):**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని 26/3/2026 రోజున దిశ పత్రికలో ఎన్టీఆర్ విగ్రహంపై వివాదం మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘం డిమాండ్ కు కాంగ్రెస్ టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య అనే వ్యక్తి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం పద్మార్ రెవెన్యూ గ్రామం శివారు సర్వేనెంబర్ 95,96,లో ముక్తి పొట్టి ముక్తి బుచ్చయ్య ముక్తి పాపయ ఆదివాసి గిరిజన పట్టా భూములలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించినది సరైనది కాదు గిరిజన పట్టా దారుని వద్ద కొనుగోలు చేయకుండా గిరిజనులను అడగకుండా దౌర్జనంగా మోసం చేసి బెదిరించి ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం సరైనది కాదు కాంగ్రెస్ టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నాడు ఎన్టీఆర్ ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1986 ఐటీడీఏ లు ఎన్టీఆర్ ఏర్పాటు చేయలేదు కొమరం భీం పోరాట ఫలితం గా ఆదివాసులపై పరిశోధన చేసిన హైమాండర్ వలన సలహాలు సూచన వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీడీఏ లు స్థాపించారు గిరిజన పట్టా భూములు గిరిజన చట్టాలు 1/59,1/70, పెసా చట్టం 1998,2011, గిరిజన చట్టాల జోలికి వస్తే ఉరి తీయడం జరుగుతుంది అయ్యోరి యానయ్య మొదటి నుండి గిరిజనులకు గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడు సరైంది కాదని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘం డిమాండ్ చేస్తున్నాం ఈ రాజకీయ పార్టీలు ఆదివాసి గిరిజన ప్రాంతాన్ని గిరిజన జాతుల అభివృద్ధి కాకుండా అడ్డుపడుతున్నారు అయ్యోరి యానయ్య కు కాంగ్రెస్ పార్టీకి ఆదివాసుల అభివృద్ధి చెందడం ఇష్టం లేదు ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం వల్లన ఆదివాసి గిరిజన గ్రామం గంపోనిగూడెం తేదీ 2025 న కురిసిన వర్షాలకు ఇండ్లన్నీ నీట మునిగాయి అది అయ్యోరి యానయ్య కు తెలియదా మొన్న పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా మంజూరైన నిధులు సిసి రోడ్లు ఏ ఒక్క ఆదివాసి గూడెలకు గ్రామాలకు ఇవ్వలేదు ఇట్టి విషయంపై ఏ రోజు ఆదివాసి గుడెల గ్రామాల అభివృద్ధి కొరకు మాట్లాడినటువంటి వారు గిరిజనేతరులను ఒప్పెయ్యడానికో మెప్పియ్యడానికో గిరిజన చట్టాలను తాకట్టు పెట్టడానికి తప్ప ఏ రోజు ఆదివాసుల పక్షాన మాట్లాడిన దాకా లెవు తను రాజకీయం చేస్తే చేసుకొని కానీ ఆదివాసుల జోలికి ఆదివాసుల హక్కుల జోలికి చట్టాల జోలికి వస్తే ఆదివాసి సంఘాలుగా ఊరుకునే ప్రసక్తి లేదు ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, మన్యసీమ నాయకులు పున్నెం రాములు, పెద్దల రాంబాబు, తుడుం దెబ్బ సీనియర్ నాయకులు ఎట్టి సారయ్య, మన్య సీమ మహిళ జిల్లా నాయకురాలు తోలేం సౌమ్య, పుసం సావిత్రి, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ మండల నాయకులు జబ్బ నరేష్, కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు



# శ్రీరామనవమికి ముమ్మర ఏర్పాట్లు

## వెంకటాపురంహై స్కూల్ మండపం వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమం

**వెంకటాపురం నూగూరు మార్చి 26 ప్రజా ప్రతిభ...**

శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు గ్రామాల్లోని మండపాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. శుక్రవారం ఉదయం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఆయా కమిటీలు చలువ పందిళ్లు వేసి సిద్ధం చేశారు. మండల కేంద్రమైన వెంకటాపురం హై స్కూల్ వద్ద శ్రీరామనవమి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు వెంకటాపురం వాస్తవ్యులు గుడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో, కీర్తిశేషులైన వారి తల్లిదండ్రులు కీ.శే. శ్రీమన్నారాయణ,కి.శే. సత్యవతి పుణ్య దంపతుల జ్ఞాపకార్థం స్వామి వారి కళ్యాణ మండపం వద్ద మహాఅన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, మహా అన్నప్రసాద నిర్వాహకులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుడవర్తి నరసింహ మూర్తి మీడియాకు తెలిపారు. మహా అన్నప్రసాద కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.




# సబ్సిడీతో మంజూరైన వ్యవసాయ పనిముట్లు అందజేత..

## - మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి.



**బచ్చన్నపేట, మార్చి 26 (ప్రజా ప్రతిభ):**

బచ్చన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పనిముట్లను రైతులకు మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి అందజేశారు. ప్రభుత్వ పథకం కింద రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు అందించడంతో సాగులో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. రైతులకు స్ప్రేయర్లు, పవర్ టిల్లర్ ను పంపిణీ చేశారు. ఆధునిక పరికరాల వినియోగంతో ఖర్చులు తగ్గడంతో పాటు ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు అజయ్, జయరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**మలుగు జిల్లా బ్యూరో, మార్చి 26, (ప్రజా ప్రతిభ )**

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని, స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించి అభివృద్ధి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తుంటారని, వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు సౌలభ్యాలు ఆలయ అభివృద్ధి పై వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆర్చి నిర్మాణం, రోడ్డు విస్తరణ, కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, ఇతర ఆలయ అభివృద్ధి పనులపై త్వరితగతిన నివేదికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆచార సాంప్రదాయాలకు ఆటంకం కలగకుండా ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్కిటెక్ బృందం, దేవాదాయ శాఖ డి ఈ రమేష్ బాబు, తాసిల్దార్ తోట రవీందర్, ఆలయ ఈవో మహేష్, ఎంపీడీవో బద్రు నాయక్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు వెజిటబుల్ మినీ కిట్ల పంపిణీ

## కూరగాయల సాగు ప్రోత్సాహానికి ప్రభుత్వం చర్యలు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 ( ప్రజా ప్రతిభ )**

జిల్లాలో కూరగాయల సాగును విస్తరించి రైతులకు అదనపు ఆదాయం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆసక్తి గల రైతులకు ఉచితంగా వెజిటబుల్ మినీ కిట్లను పంపిణీ చేయనున్నట్లు ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.ప్రతి కిట్‌లో రూ.500 విలువ గల ఐదు రకాల కూరగాయల విత్తనాలు -- టమోటా, మిర్చి, బెండకాయ, గోరుచిక్కుడు, పాలకూర -- అందించబడతాయి. ఈ విత్తనాలు సుమారు 20 గుంటల విస్తీర్ణంలో సాగుకు సరిపడే విధంగా ఉంటాయి.జిల్లాలో మొత్తం 625 ఎకరాల్లో కూరగాయల సాగు లక్ష్యంగా పెట్టుకొని 1250 వెజిటబుల్ కిట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. తక్కువ పెట్టుబడితో, చిన్న స్థలంలోనే రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. స్థానిక అవసరాలకు సరిపడే కూరగాయల సాగు ద్వారా బయట ప్రాంతాలపై ఆధారపడకుండానే సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు.కూరగాయల సాగుపై ఆసక్తి గల రైతులు తమ భూమి పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సమర్పించి ములుగు, ఏటూరునాగారం ఉద్యాన శాఖ కార్యాలయాల నుండి ఈ కిట్లను పొందవచ్చు.వివరాలకు:ఉద్యాన అధికారి, ములుగు: 7780132284ఉద్యాన అధికారి, ఏటూరునాగారం క్లస్టర్: 7702383263

# సాలకాపూర్ అంగన్వాడి కేంద్రంలో “బాల మేళా”

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

### గ్రామ సర్పంచ్ మౌనిక అనిల్ కుమార్

**మద్దూరు మార్చి26, ప్రజా ప్రతిభ/జాకబ్,**

ప్రైవేట్ పాఠశాలలకన్న.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ అన్నారు.గురువారం మండలంలోని సాలకాపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో “బాల మేళా” నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పుష్పాలత మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పించి ఆటపాటలతో పిల్లలకు విద్యా అందిస్తున్న అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించి వారికి బంగారు భవిష్యత్తు అందించాలని తల్లి దండ్రులను కోరారు. అదే విధంగా రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ చేర్యాల ప్రాజెక్టును దత్తత తీసుకుని పిల్లలకు ఆట పాటలతో పాటు పూర్వ ప్రాథమిక విద్య పట్ల అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.భవిష్యత్తులో విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండడానికి అంగన్వాడి కేంద్రాలే పునాదులనీ గ్రామంలోని ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలచే కథలు, నాటకికరన అంకెలు గుర్తించడం, భాషాభివృద్ధి,శారీరక అభివృద్ధిపై సాంస్కృతిక ప్రదర్శన చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు,నిర్మల,మౌనిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్వాడి టీచర్లు సరోజ, రిలయన్స్ ఫౌండేషన్ సి ఆర్ పి,ఏ ఎన్ ఏం కవిత,పద్మతో పాటు ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు,తల్లులు పాల్గొన్నారు.



# ‘ బాల మేళా’తో అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం...

## గ్రామ సర్పంచ్ లీలా జగన్మోహన్ రెడ్డి

**మద్దూరు మార్చి26, ప్రజా ప్రతిభ/జాకబ్,**

బాలమేళాతో అంగన్వాడి కేంద్రాలు బలోపేతం అవుతాయని సర్పంచ్ గునుకుల లీలా జగన్మోహన్ రెడ్డి అన్నారు.గురువారం ధూల్మిట మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో బుధవారం రిలయన్స్ ఫౌండేషన్ మరియు క్రై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాల మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ ఆటపాటల ద్వారా చిన్నారులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి బాల మేళ కార్యక్రమం దోహద పడుతుందన్నారు. ఆట పాటల ద్వారా చిన్నారులకు విద్యను అందించడం వల్ల వారిలో అభ్యసన సామర్థ్యం పెంపొందుతుంది అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు నేర్పించిన కృత్యాలు,కథలు, ఆటలు పాటలు మొదలకు కార్యక్రమాలు చిన్నారుల తల్లిదండ్రులు,గ్రామస్తుల ముందు ప్రదర్శింపజేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, బిసి నవత, సిఆర్పి నారదాసు ఉమాదేవి,వార్డ్ సభ్యులు ఆలేటి లతా, మన్నెం కవిత, సిరబోయిన తిరుపతి, పోతరాజు కనకయ్య, గుంటిపల్లి నగేష్, అంగన్వాడి కార్యకర్తలు భవాని,లక్ష్మి, రజిత పాల్గొన్నారు.



# ప్రజలకు రక్షణ మరింత భద్రత కోసం ఈ సీసీ కెమెరాలు

## సిద్దిపేట పోలీస్ కమిషనర్

**చేర్యాల మార్చి 26 ప్రజా ప్రతిభ**

ప్రజలకు రక్షణ మరింత భద్రత కోసం ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు దీనివల్ల పోలీసులు ఎలాంటి కేసులైన వెంటనే సేదించవచ్చునని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అన్నారు ాురువారం చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన 26 సిసి కెమెరాలను పోలీస్ కమిషనర్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలు ‘మూడో కన్ను’గా పనిచేస్తాయని, నేరస్తులను పట్టుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.పట్టణాలతోపాటు గ్రామాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా నేరాల కట్టడిలో ఈ సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతో అవసరంగా ఉంటుందని అన్నారు కమిషనరేట్ పరిధిలోని చిన్నకోడూరు మండలం చంద్లపూర్ గ్రామంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ 10 సీసీ కెమెరాలు ప్రారంభించారు, సిరిసినగండ్ల గ్రామంలో 23 సీసీ కెమెరాలను ప్రారంభించిన అదనపు డిసిపి ఏఆర్ సుభాష్ చంద్రబోస్ . మిగిలిన 09 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయా పోలీసు అధికారులు మిగిలిన కెమెరాలను ఏకకాలంలో ప్రారంభించారు.ఈ సురక్ష నేత్ర ముందడుగు కార్యక్రమం ద్వారా కాలనీలు, ప్రధాన కూడళ్లు అదేవిధంగా గ్రామాలలో నిరంతర నిఘా కొనసాగుతుంది అని అన్నారు. సిద్ధిపేట ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని సిపి రష్మీ పెరుమాళ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ బి రమేష్ ఎస్సై అపూర్వ రెడ్డి సిబ్బంది ఉన్నారు



# శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణోత్సవం

**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చి 26 ( ప్రజా ప్రతిభ):**

గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, కీసర సర్కిల్ తూముకుంట లో శ్రీ సాయి అనురాగ్ న్యూ టౌన్ ఫేస్ 1 లోఈరోజు శుక్రవారం 27-03-2026 నాడుశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సాయంత్రం 7 గంటలకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు, ఏ బ్లాక్ ,బి బ్లాక్ లో సీతారాముల కళ్యాణం అపార్ట్మెంట్లో జరగటం మా అదృష్టమని ఏ బ్లాక్ , బి బ్లాక్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, విద్యుత్ దీపాలతో అలంకరించినారు, కళ్యాణ్ ఉత్సవానికి ప్రతి ఇంటి నుండి అందరూ శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొనాలని వేద పంతుల మధ్య వేదమంత్రాలతో కళ్యాణం జరుగుతుంది , ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వేడుకల్లో పాల్గొనాలని శ్రీ సాయి అనురాగ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు,ఏ బ్లాక్, బి బ్లాక్ కుటుంబ సభ్యులు పాల్గొనాలని ఆ తర్వాత భోజనం కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు, ఇష్టం ఉన్నవారు శ్రీ సీతారాముల కళ్యాణానికి కానుకల రూపంలో శ్రీవారికి సమర్పించుకోవాలని కోరుతున్నాం ,పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు కుటుంబ సభ్యులు రాజకీయ నాయకులు శ్రీ సీతారాముల ఉత్సవంలో పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలిపారు. ,



# టీజీ గురుకుల్ సెట్ 5వ తరగతి ప్రవేశాలకు సీట్లు పొందిన విద్యార్థులు

**రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 26,(ప్రజా ప్రతిభ)**

రాజేంద్రనగర్ మండల పరిధి బాంబే కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థినీలు పీజీ గురుకుల్ సెట్ 5వ తరగతిలో ప్రవేసించేందుకు అర్హత సాధించారు. టీజీ గురుకుల సెట్ యందు ప్రవేశాలకు అర్హత పొందిన వారిలో వర్షిత, మానస,నందన, దీపాక్షి రాజా,మణికుమారి, లక్ష్మీ,మహేశ్వరి,త్రిషాలు విద్యార్థినిలు సీట్లు పొందారు. ఈ సందర్భంగా సీట్లు పొందిన విద్యార్థినులను రాజేంద్రనగర్ మండలం విద్యాధికారి శంకర్ రాథోడ్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీను నాయక్ పాఠశాల చైర్మన్ అండాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోవర్ధన్,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య, మరుద్యోతి, మంజుల, మదర్ పుష్పలతలు పాల్గొన్నారు.




# చేర్యాల కోర్టు బార్ అసోసియేషన్ ఎలక్షన్‌లలో వరసగా రెండవసారి ప్రెసిడెంట్ ఐన ఆరేళ్ల వీర మల్లయ్య



**చేర్యాల మార్చి 26 ప్రజాప్రతిభ**

చేర్యాల కోర్టు బార్ అసోసియేషన్ ఎలక్షన్లలో వరుసగా రెండవసారి ప్రెసిడెంట్ గా ఆరేళ్ల వీర మల్లయ్య అడ్వకేట్ గెలుపొందారు వైస్ ప్రెసిడెంట్ కాటము సురేందర్ అడ్వకేట్ , జనరల్ సెక్రటరీ మెరుగు రమేష్ అడ్వకేట్,జాయింట్ సెక్రటరీ గా పొన్నం సురేష్ అడ్వకేట్,కోశాధికారిగా గుస్క వెంకటేశం అడ్వకేట్ గెలుపొందారు

# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత...

## పట్టుకున్న ట్రాక్టర్ సీజ్

### మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్



**మద్దూరు మార్చి26, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని తోర్నాల మోయ తుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ట్రాక్టరుతో ఇసుక రవాణా చేస్తున్నా ఆరేపల్లి నరేష్ ను పట్టుకున్నట్లు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుకున్న ట్రాక్టర్ ను మద్దూరు స్టేషన్ కు తరలించి సీజ్ చేసి నరేశ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసు నమోదుతో పాటు కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కలప పట్టివేత..

## వివరాలు వెల్లడించిన నవాబ్ పేట్ ఎస్సై గిరి





**వికారాబాద్ మర్చి 26( ప్రజా ప్రతిభ ):-**

అక్రమంగా తరలిస్తున్న ఓ కలప వాహనాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన బుధవారం రాత్రి నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.నవాబ్ పేట్ ఎస్సై గిరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నవాబ్ పేట్ మండలం మాదిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో బ్లు కోట్ సిబ్బంది బుధవారం రాత్రి విధులు నిర్వహిస్తుండగా నవాబ్ పేట్ వైపు నుండి వస్తున్న అశోక్ లీ ల్యాండ్ వాహనం ఆపి తనిఖీ చేయగా అందులో కలప ఉంది.కలప సంబందించిన అనుమతి పత్రాలు చూపాలని డ్రైవర్ వారు విచారించగ లేవని డ్రైవర్ సమాధానం ఇవ్వడంతో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కలప తరలిస్తున్నారని గుర్తించారు.దింతో వాహనం పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి ఫారెస్ట్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై గిరి తెలిపారు.

# నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు అవసరం

## యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ

**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చ్ 26 (ప్రజా ప్రతిభ)**

మూడుచింతల పల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ లో వున్న శ్రీ రాములగుట్ట దేవస్థానానికి యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ సీసీ కెమెరాలను విరాళముగా అందచేసాడు. అన్ని గ్రామాలలో యువకులు ముందువుండి నేరాలను అరికట్టే విధముగా చర్యలు తీసుకోవాలనే శామీర్ పేట్ ఇన్స్పెక్టర్, సాన శ్రీనాథ్ విజ్ఞప్తి మేరకు క్యాతం మధుక్రిష్ణ సీసీకెమెరాలను ఏర్పాటు చేయించి అందరికి ఆదర్శముగా నిలిచాడు. గతములో కూడా లక్ష్మాపూర్ గ్రామములో సీసీ కెమెరాలను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించాడు. సీసీ కెమెరాలు విరాళముగా ఇచ్చి దేవస్థానం రక్షణకు తన వంతు సహాయం చేసినందుకు దేవస్థాన కమిటీ ఛైర్మెన్ చిత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి సింగం పవన్ కుమార్, గ్రామ పెద్దలు అభినందించారు.



# కుటుంబ కలహాలతో వివాహిత మృతి

**చైతన్యపురి, మార్చి 26(ప్రజా ప్రతిభ )**

కుటుంబ కలహాలతో వివాహిత భవనం పై నుంచి దూకి మృతి చెందిన ఘటన చైతన్య పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మేడిపల్లి కి చెందిన శ్రీను ఆయన కూతురు మన్య మాధవి చందన (31) కు హనుమాన్ నగర్, చైతన్యపురి ప్రాంతానికి చెందిన మన్య శివకుమార్ (35) తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గురువారం ఉదయం భార్య భర్తల గొడవల నేపథ్యంలో మాధవి వారు నివాసముంటున్న భవనం పై అంతస్తు నుండి కిందకు దూకిందని దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే భర్త సమీపంలోని ఓమ్ని ఆసుపత్రికి తరలించారని అయితే చికిత్స పొందుతూ ఉదయం 10:40 గంటల సమయంలో ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి మరణంపై భర్త శివకుమార్ పై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం 3ముక్కలు ఎవరిని అడిగి చేసారు.....?

**ఒక ఒక నియోజకవర్గానికి ముగ్గురు కమిషనర్లు ఉంటారా.....?**

**స్థానిక ప్రజల్ని, ప్రజాప్రతినిధుల్ని అడగలేదు సరి కనీసం లోకల్ ఎమ్మెల్యేను కూడా అడగలేదు....?**

**మా నియోజకవర్గాన్ని హైదరాబాదులో కాకుండా ఏదో ఓ కమిషనరేట్లో ఉంచండి.**

**రాజేంద్రనగర్ నియోజకవర్గ విభజనపై అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 25,(ప్రజా ప్రతిభ)**



ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్, హైదరాబాద్ మరియు ఫ్యూచర్ సిటీలుగా మూడు వేర్వేరు విభాగాలుగా విభజించడంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాదు, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ అని 3ముక్కలుగా చేసి ఒక్క నియోజకవర్గానికి ముగ్గురు కమిషనర్లు ఉంటారా....? అధ్యక్ష అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గురువారం శాసనసభలో ప్రశ్నించారు.అసలు ఎవరిని అడిగి నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా విడగొట్టారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిండు సభలో ప్రశ్నించారు.ఎవరిని అడిగి చేశారు.....? ఈ విభజన విషయంలో స్థానిక ప్రజల్నిగాని, ప్రజాప్రతినిధుల్నిగాని ఏ ఒక్కరిని కూడా అడగలేదు సరి కనీసం లోకల్ ఎమ్మెల్యేను కూడా సంప్రదించకుండా విభజించడం ఏంటీ అధ్యక్ష అని ఆయన ప్రశ్నించారు...? మా రాజేంద్రనగర్ నియోజకవర్గం కొంత భాగం గత 20 ఏళ్లుగా జిహెచ్ఎంసిలో భాగంగా ఉంటూ హైదరాబాద్ అభివృద్ధి చేసుకోలేకపోయాం. హైదరాబాద్ నుంచి తీసేసి గాని ఫ్యూచర్ సిటీలోగాని, సైబరాబాద్ లో గాని ఉంచాలని ఆయన స్పీకర్ ను కోరారు. ఈ విషయంలో ప్రజలు నన్ను నిలదీస్తే నేను సమాధానంఇచ్చుకోలేకపోతున్నానని తన ఆవేదన వెలిబుచ్చారు.పాలనాపరమైన ఇబ్బందులు, నియోజకవర్గం మూడు వేర్వేరు కమిషనరేట్లు/పరిధుల కిందకు రావడం వల్ల సామాన్య ప్రజలు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు.ఒకే నియోజకవర్గం వేర్వేరు జోన్లలో ఉండటం వల్ల అభివృద్ధి పనులు మరియు పోలీసు యంత్రాంగం మధ్య సమన్వయం లోపిస్తోందని ఆయన పేర్కొన్నారు.ప్రజల సౌకర్యార్థం రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని పూర్తిగా సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే కమిషనరేట్ కింద ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ విభజనను సరిదిద్ది, పరిపాలనను క్రమబద్ధీకరించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అర్బన్ సమాజంలో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

**రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆంజనికుమార్**

**రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 26,(ప్రజా ప్రతిభ)**

అర్బన్ సమాజంలో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆంజనికుమార్ సూచించారు.ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లోని సెమినార్ హాల్--2లో గురువారం సాయంత్రం 4.00 గంటల నుండి 5.00 గంటల వరకు ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శిక్షణార్థులకు ప్రత్యేక గెస్ట్ లెక్చర్ ను రిటైర్డ్ డి జి పి అంజనీ కుమార్ ఐ పి ఎస్ తో నిర్వహించారు.అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ నిర్ణయం మేరకు ప్రొబేషనరీ డిఎస్ పి లకు సీనియర్ అధికారులతో ఇంటరాక్షన్ కార్యక్రమాల్లో భాగంగాఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై "అర్బన్ సొసైటీలో కమ్యూనలిజం మరియు లా డ ఆర్డర్ పై దాని ప్రభావం" అనే అంశంపై ప్రసంగించారు. గెస్ట్ అధికారిని మధుకర్ స్వామి, డిప్యూటీ డైరెక్టర్ (ఇండక్షన్) స్వాగతించి సభను ప్రారంభించారు. సందర్భంగా అంజనీ కుమార్ ప్రసంగిస్తూ....పోలీస్ అధికారులు మంచి హృదయంతో పాటు సెక్యులర్ భావజాలంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడైనా అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటాయని, చిన్న స్థాయి మత సంబంధిత వివాదాలను నిర్లక్ష్యం చేస్తే అవే పెద్ద మత కలహాలకు దారి తీసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని హెచ్చరించారు. అలాగే, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించడానికి కమ్యూనిటీ పాలిసింగ్ విధానాన్ని అమలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవించడం, సమగ్ర సమాచారం వ్యవస్థను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ప్రజలకు న్యాయం చేయగలమని వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మధుకర్ స్వామి, డిఎస్ పి ఎన్. రామారావు, అకాడమీ అధికారులు మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.





# అడుగడుగున అక్రమాలు... అడ్డగోలు నిర్మాణాలు

**అధికార పార్టీ నాయకుడి..ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణం**

**నిబంధనలకు విరుద్ధంగా అంతస్తులకు అంతస్తులు**

**అనుమతులు లేకున్నా అడిగేవారేరి**

**సిబ్బంది అండతోనే అక్రమ కట్టడాలు**

**అధికారుల మౌనంపై అనేక అనుమానాలు**

**నోటీసులు ఇచ్చిన..యతేచ్చగా నిర్మాణం పనులు**

**మండల టౌన్ ప్లానింగ్ పనితీరుపై తీవ్ర విమర్శలు**

**చేవెళ్ల మార్చి 26 (ప్రజా ప్రతిభ):-**

అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తాం'..ఇది పంచాయతీ రాజ్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చెప్పే మాట..కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు.

అనుమతులు ఇచ్చి వదిలేస్తున్నారు. కానీ అనుమతి పొందిన నిర్మాణదారుడు అనుమతులకు విరుద్ధంగా సెల్లార్లు, అదనపు అంతస్తులతో చెలరేగిపోతున్నా..ఆ నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఫిర్యాదు చేసినా..ఒత్తిడి తెచ్చినా.. కేవలం నోటీసులతో సరిపెడుతున్నారే తప్ప.. ఆపై చర్యలకు వెళ్లడం లేదు. ఇదే సమయంలో సదరు షోకాజ్ అందుకున్న నిర్మాణదారుడు డబ్బులిస్తే చాలు ..కొందరు అధికారులు ఆ నిర్మాణం జోలికి వెళ్లడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదేమని అడిగితే నోటీసులు ఇచ్చాము, తరువాత చర్యలు తీసుకుంటాం అని స్థానిక పంచాయతీ రాజ్ టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు.

**అధికార పార్టీ నేత.. ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణం .. !**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాగరగూడా గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల పలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, అధికారపార్టీకి చెందిన స్థానిక వ్యక్తి గ్రామపంచాయతీ నుంచి జిం2 అంతస్తులు నిర్మాణానికి అనుమతులు పొంది ఏకంగా ఐదు, ఆరు అంతస్తులు నిర్మిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

గ్రామపంచాయతీ నుంచి గ్రౌండ్ ప్లస్ 2 అంతస్తులకు అనుమతి పొందిన యజమాని, దానికి బదులుగా అక్కడ సెల్లార్‌తో పాటు ఐదు, ఆరు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు క్షేత్ర స్థాయిలో పరీక్షించిన తర్వాత రూపొందించిన నివేదికలో పేర్కొన్నారు. పై అంతస్థుల నిర్మాణానికి హెచ్ ఎం డి ఏ నుంచి అనుమతి పొందాల్సి ఉన్న దాన్ని విస్మరించి అక్రమ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఒక నిర్మాణం రాత్రి రాత్రే జరగదు. రోజుల తరబడి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా..అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకోవాల్సి ఉన్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తూ, ముడుపుల మత్తులో పడి నిబంధనలకు టౌన్‌ప్లానింగ్ అధికారులు పాతరేస్తున్నారు. పైగా నోటీసులు ఇచ్చిన నిర్మాణాల జోలికి కూడా వెళ్లకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికే పంచాయతీ రాజ్ శాఖ టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుపై ప్రజలు సర్వత్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇవే కాకుండా షాబాద్ మండలపరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతమైన హైతాబాద్, చందనవెల్లి, నాగరగూడా గ్రామపంచాయతీలలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలను చేపట్టారు. ఇష్టారాజ్యంగా అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా.. ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.



**రాజకీయ నాయకులకు నిబంధనలు వర్తించవా...**

స్థానిక జిం2 అంతస్తుల నిర్మాణాలే జరిగే చోట ఐదు, ఆరు అంతస్తుల మేర అందులో ఎలాంటి కనీస సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకుండా ప్రమాదకర స్థాయిలో నిర్మాణాలు జరుగుతున్నాయి. సామాన్యుడు చిన్నగా సెట్‌బ్యాక్ ఉల్లంఘన జరిపితే చర్యలు తీసుకునే అధికారులు.. రాజకీయ నాయకులు, బడా బాబుల నిర్మాణాల జోలికి మాత్రం వెళ్లడం లేదని, రాజకీయ నాయకులకు నిబంధనలు వర్తించావా.. అంటూ సామాన్యుడు ప్రశ్నిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలను నిగ్గు తేల్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం

**గతం లో కన్నా ఎక్కువ దిగుబడి రాబడతాం**

**చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.**

**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 26(ప్రజా ప్రతిభ )**

బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం మామిడి సీజన్ దృష్ట్యా రైతులు,వర్తకులు, సంబంధిత అధికారులతో కలిసి సమన్వయ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన పాలకవర్గంమామిడి సీజన్ నేపథ్యంలో బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి పండ్లు తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆదేశించారు..రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వర్తకులను కోరారు.రైతులకు అండగా పాలకవర్గం ఉందని.. వారికి మార్కెట్ లో విశ్రాంతి గదులు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పెద్ద సంఖ్యలో వాహనాలు వస్తున్నందున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు.అవసరమైతే పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేస్తానని నిఘా కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు.వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా మంచినీరు, వైద్య సదుపాయాలు, రోడ్డు మరమత్తులు,శానిటేషన్ పనులు చేపడతామని తెలిపారు.మామిడి పండ్లకు కల్తీ రసాయినాలు వాడొద్దని..వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆమోదించిన ఇథలీన్ పదార్థాలను వాడాలని సూచించారు.రైతులను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం అన్నారు. నిఘా,విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తుంది అన్నారు.గత ఏడాది ఒక లక్ష నలభై వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని చెప్పారు.ఈ ఏడాది దాన్ని మించుతామని అన్నారు.ప్రతి వారం పాలకవర్గం సమావేశమై ఏర్పాట్లు పర్యవేక్షిస్తామని తెలిపారు.రైతుల సంక్షేమశీ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ ఐపీఎం పోలీస్ ట్రాఫిక్ ఫైర్ కి సంబంధించిన అధికారుల తో పాటు పాలకవర్గం వైస్ చైర్మన్ భాస్కర చారి పాలకవర్గ సభ్యులు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, అంజయ్య, నవరాజ్, లక్ష్మి, గణేశ్ నాయక్,గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు మార్కెట్ అధికారులు సిబ్బంది పలువురు వర్తకులు రైతులు పాల్గొన్నారు.





# బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన యోధుడు ధర్మబిక్షం

**సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే.ఆనంద్ గౌడ్**

**రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 26,(ప్రజా ప్రతిభ)**

బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం,గీతా పనివాళ్ల సంఘం కోసం అనునిత్యం ఎర్రజెండా నీడన పోరాటాలు చేసిన యోధుడు కామ్రేడ్ ధర్మబిక్షమని సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే.ఆనంద్ గౌడ్ పేర్కొన్నారు.ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు మాజీ పార్లమెంటు సభ్యుడు గీతా పనివాళ్ల సంఘం జాతీయ అధ్యక్షుడు కీర్తిశేషులు కామ్రేడ్ ధర్మ బిక్షం 15వ వర్ధంతి ఘనంగా జరిగింది.రాజేంద్ర నగర్ మండల కేంద్రంలోని మైలార్‌దేవపల్లిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె విజయ్ ఆనంద్ గౌడ్ అధ్యక్షతన ఈ వర్ధంతి జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే.ఆనంద్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ... గీసేవారికి చెట్టు అని ప్రతి సొసైటీ గ్రామాలలో 5 ఎకరాలు తాటి ఈత (వనములు) చెట్లు పెంచడానికి ప్రభుత్వం సహాయ పడాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన గీతా కార్మికులకు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె ఆనంద్ గౌడ్ సీపీఐ రాజేంద్ర నగర్ మండలం సహాయ కార్యదర్శి జె. విజయానందం గౌడ్, బి సి హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జె సదా నందం గౌడ్, కె. మధు, జె. తేజు గౌడ్, జె. రిత్విక్ గౌడ్, సత్యనారాయణ, బాబ్లు,హర్ష తదితరులు పాల్గొన్నారు.



### ఇకాసింల్2026 మెషీన్ లెర్నింగ్‌పై

# రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ఘన విజయం

.ఇఫహే --ఐసీఫై టెక్‌లో ప్రపంచ స్థాయి పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల సందడి

.ట్రైన్ ఆటోమేషన్, వైఫై సెన్సింగ్‌లో వినియోగంపై జర్మనీ నిపుణుడి కీలక ప్రసంగం

ఆండ్రాయిడ్ మాల్వేర్ గుర్తింపులో తో సైబర్ భద్రత బలోపేతం: ఐఐటీ రూర్కీ ప్రొఫెసర్

లో భావోద్వేగ మేధస్సు అవసరం: హై-లెవల్ ప్యానెల్ చర్చలో కీలక నిర్ణయాలు

.పరిశోధన పత్రాల సమర్పణలు, సాంకేతిక సెషన్లతో ఆవిష్కరణలకు కొత్త దిశ





**శంకర్‌పల్లి, మార్చి 26 ప్రజా ప్రతిభ/సురేష్:**

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ) మెషీన్ లెర్నింగ్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న ఆధునిక పరిణామాలు, పరిశోధనా ధోరణులు, పరిశ్రమ అవసరాలు, భవిష్యత్ అవకాశాలపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు "ఇకాసింల్--2026 (-2026) " హైదరాబాద్‌లో ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సు ఐసీఫై టెక్, ఇఫహే ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒ డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాలు మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్‌చైన్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సదస్సు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, జ్ఞాన మార్పిడి, ఆవిష్కరణలు, పరిశోధన దిశలను నిర్ణయించే కీలక వేదికగా నిలిచింది.ప్రపంచవ్యాప్తంగా, మీా రంగాల్లో పెరుగుతున్న పరిశోధనతో పాటు, పరిశ్రమలలో వాటి వినియోగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు శాస్త్రీయ ఆలోచనలకు, సాంకేతిక చర్చలకు, కొత్త ఆవిష్కరణలకు దారితీస్తున్నాయి. ఇకాసింల్--2026 సదస్సు ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం అకడమిక్ చర్చలకే పరిమితం కాకుండా పరిశ్రమ అవసరాలు, వాస్తవ ప్రపంచ అనువర్తనాలు, డేటా భద్రత, సామాజిక బాధ్యత వంటి కీలక అంశాలపై సమగ్రంగా దృష్టి పెట్టింది. ఈ సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు, విద్యార్థులు, పరిశోధకులు రంగంలోని భవిష్యత్ సవాళ్లపై లోతైన అవగాహన పొందారని నిర్వాహకులు పేర్కొన్నారు.సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇఫహే ఉపకులపతి ప్రొఫెసర్ టి. కోటి రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. విజయలక్ష్మి, ఐసీఫై టెక్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. ఎల్. నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు సంస్థ పరిశోధనాభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇఫహే చేస్తున్న ప్రయత్నాలను వివరించడంతో పాటు, విద్యార్థులు కొత్త టెక్నాలజీలను నేర్చుకుని ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ూా×, డేటా సైన్స్ రంగాలు భవిష్యత్‌లో అత్యంత ప్రాధాన్యత కలిగినవిగా మారనున్నాయని, అందుకే పరిశోధనపై దృష్టి పెంచాలని పేర్కొన్నారు.

ఈ సదస్సును కన్వీనర్ డాక్టర్ సందీప్ కుమార్ పాండా, జనరల్ చైర్ డాక్టర్ పవన్ కుమార్, సహ-చైర్స్ డాక్టర్ రోహిణి, డాక్టర్ ప్రదోష్ కుమార్ సమన్వయం చేస్తూ కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. సదస్సు ద్వారా , మీా రంగాలలో పరిశోధనను ప్రోత్సహించడం, పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించడం, విద్యార్థులకు గ్లోబల్ నిపుణులతో ప్రత్యక్షంగా మాట్లాడే అవకాశం కల్పించడం ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. ఈ సదస్సులో ప్రధాన ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, పేపర్ ప్రెజెంటేషన్లు, సమాంతర సెషన్లు వంటి విస్తృత కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు.సదస్సులో అత్యంత కీలకంగా నిలిచిన ప్రసంగాల్లో జర్మనీలోని టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ కెమ్నిట్జ్ కు చెందిన డాక్టర్ అలాజేంద్రో మస్రూర్ చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన ట్రైన్ సిస్టమ్ ఆటోమేషన్ మరియు వైఫై సెన్సింగ్ టెక్నాలజీలలో మెషీన్ లెర్నింగ్ వినియోగంపై విస్తృత విశ్లేషణ చేశారు ఆధారిత వ్యవస్థలు రవాణా రంగాన్ని మరింత సురక్షితంగా, వేగవంతంగా, సమర్థవంతంగా మార్చగలవని చెప్పారు. అయితే డేటా గోప్యత, విశ్వసనీయత, స్కేలబిలిటీ వంటి సవాళ్లు ఉన్నాయని, వాటిని పరిష్కరించడానికి నిరంతర పరిశోధన అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వే రంగంలోఅనువర్తనాల ద్వారా ప్రమాదాల నివారణ, ఆపరేషన్ సమర్థత పెరుగుతుందని వివరించారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కీకి చెందిన ప్రొఫెసర్ సతీష్ కుమార్ "ఆండ్రాయిడ్ మాల్వేర్ గుర్తింపులో మెషీన్ లెర్నింగ్ వినియోగం" అనే అంశంపై ప్రసంగిస్తూ, సైబర్ సెక్యూరిటీ రంగంలో పాత్రను స్పష్టంగా వివరించారు. స్మార్ట్ ఫోన్లు విస్తృతంగా వాడుతున్న నేపథ్యంలో డేటా దొంగతనం, మాల్వేర్ దాడులు, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఆధారిత మాల్వేర్ డిటెక్షన్ మోడల్స్ ద్వారా హ్యాకింగ్ దాడులను ముందుగానే గుర్తించి, ప్రజల సమాచారాన్ని రక్షించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ టెక్నాలజీని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అమలు చేస్తే సైబర్ నేరాలను నియంత్రించడంలో భారీ మార్పు వస్తుందని అభిప్రాయపడ్డారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేఘాలయకు చెందిన ప్రొఫెసర్ దీప్టేందు సిన్హా రాయ్ "స్మార్ట్ మరియు డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్స్ కోసం కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్" అనే అంశంపై అవగాహన కల్పించారు. (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్), క్లౌడ్ కంప్యూటింగ్, డిస్ట్రిబ్యూటెడ్ నెట్‌వర్క్‌లలో వినియోగం ఎలా విస్తరిస్తోందో వివరించారు. భవిష్యత్‌లో పరిశ్రమలలో ఆటోమేషన్, స్మార్ట్ నగరాల నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సరఫరా నిర్వహణ, ఆరోగ్య రంగంలో వేగవంతమైన నిర్ణయాలు వంటి అనేక రంగాల్లో కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు ఆధారిత స్మార్ట్ వ్యవస్థలు మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరచగలవని స్పష్టం చేశారు.సదస్సులో ప్రధాన ఆకర్షణగా నిలిచిన మరో అంశం "మానవ మేధస్సును పునర్నిర్వచించడం: , భావోద్వేగ మరియు జ్ఞాన వైవిధ్యం" అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చ. ఈ చర్చకు ఐసీఫై యూనివర్సిటీ, సిక్కిం ఛాన్సలర్ ప్రొఫెసర్ ఓ. ఆర్. ఎస్. రావు మోడరేటర్‌గా వ్యవహరించారు. ఈ చర్చలో కెనడాకు చెందిన జీనెస్ట్ సంస్థ ప్రతినిధి శ్రీమతి స్వర్ణమౌళి మజుందార్, ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ జి. నరహరి శాస్త్రి, విప్రో మాజీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వేణుగోపాల్, సుప్ర సంస్థకు చెందిన శ్రీ జి. ప్రసన్న, రెడ్ బెలూన్ ఏరోస్పేస్‌కు చెందిన డాక్టర్ సి. వి. ఎస్. కిరణ్ పాల్గొన్నారు. వ్యవస్థలు కేవలం డేటా ఆధారిత నిర్ణయాలకు పరిమితం కాకుండా మానవ భావోద్వేగాలు, సామాజిక బాధ్యత, విలువలు, జ్ఞాన వైవిధ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని ప్యానెల్ సభ్యులు అభిప్రాయపడ్డారు.సదస్సును మరింత సమృద్ధిగా చేసిన ఇతర కీలక ప్రసంగాలలో ఒడిశాలోని ఖజుజ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుభేందు కె. యు. పాణి "వాస్తవ ప్రపంచ ప్రభావం కోసం మానవ కేంద్రిత వ్యవస్థలు" అనే అంశంపై ప్రసంగించారు. ూా× అభివృద్ధి మానవ జీవనాన్ని సులభతరం చేయడంతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. అలాగే శ్రీమతి స్వర్ణమౌళి మజుందార్ "సురక్షిత నగరాలు మరియు సమాజాల కోసం" అనే అంశంపై మాట్లాడుతూ పట్టణ భద్రత, ప్రజా సేవల నిర్వహణ, సమాజ స్థిరత్వంలో ఎలా కీలక పాత్ర పోషించగలదో వివరించారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీల అభివృద్ధిలో ఆధారిత పర్యవేక్షణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఎమర్జెన్సీ స్పందన వ్యవస్థలు కీలకంగా మారనున్నాయని తెలిపారు.ప్రధాన ప్రసంగాలతో పాటు రెండు రోజులపాటు నిర్వహించిన సాంకేతిక పేపర్ ప్రెజెంటేషన్లు, సమాంతర సెషన్లు సదస్సుకు ప్రత్యేక బలం చేకూర్చాయి. స్మార్ట్ సిస్టమ్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, ఆప్టిమైజేషన్ టెక్నిక్స్, వాస్తవ ప్రపంచ అప్లికేషన్లపై అనేక పరిశోధన పత్రాలు సమర్పించబడ్డాయి. ఈ సెషన్లు పరిశోధకులకు తమ ఆలోచనలను ప్రదర్శించేందుకు, కొత్త పరిశోధనా సహకారాలు ఏర్పరుచుకునేందుకు అద్భుత వేదికగా నిలిచాయి. ముగింపు సమావేశంలో నిర్వాహకులు సదస్సు విజయాన్ని సమీక్షిస్తూ వక్తలు, పాల్గొన్న ప్రతినిధులు, విద్యార్థులు, నిర్వహణ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద ఇకాసింల్--2026 సదస్సు అకడమిక్ కఠినతను పరిశ్రమ అవసరాలతో మేళవించి, భవిష్యత్‌లో తెలివైన వ్యవస్థల రంగంలో కొత్త ఆవిష్కరణలకు, పరిశోధనలకు, అంతర్జాతీయ సహకారాలకు దారితీసే శక్తివంతమైన వేదికగా నిలిచిందని పేర్కొన్నారు.

### జూంకార్‌లో బుక్ చేశాడు...


# ఓనర్‌ని నమ్మించాడు..ఆంధ్ర అన్నాడు...

### పంజాబ్ లో అమ్మేశాడు..!

### పోలీసులే నివ్వెర పోయే ఘటన సైబరబాద్ పరిధిలో.

**అమీన్పూర్, మార్చ్ 26 (ప్రజా ప్రతిభ):**

దొంగలను పట్టుకోవడానికి పోలీసులు అంతర్జాల సహాయంతో నిత్య నూతన ప్రణాళికలతో వ్యవహరిస్తూ దొంగల వ్యూహాలను ఎక్కడికక్కడ ఎండగడుతున్నారు, అయితే దొంగలు సైతం అందుకు మేము తక్కువేం కాము అన్న చందంగా కొన్ని ఘటనలు ఆశ్చర్యం కలిగిస్తాయి,అదే కోవకు చెందిన ఓ ఘటన గురువారం సైబరబాద్ పరిధిలో వెలుగు చూసింది, పోలీసులు సమాచారం, వాహన యజమాని సమాచారం ప్రకారం...జూమ్ కార్ మోసం -- సెల్ఫ్ డ్రైవ్ పేరుతో కారును తీసుకుని అమృత్‌సర్‌లో విక్రయంసెల్ఫ్ డ్రైవ్ పేరుతో కారును తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఇతర రాష్ట్రంలో విక్రయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. బీహెచ్ఈఎల్ పరిధికి చెందిన అల్లగిరి సుమన్‌కు చెందిన ఐక్రాస్ కారును మహమ్మద్ నజీర్





అనే వ్యక్తి జూమ్ యాప్ ద్వారా జనవరి 27న బుక్ చేసుకున్నాడు.ఆంధ్రప్రదేశ్‌లో తన బంధువుల ఇంటికి వివాహానికి వెళ్లి వస్తానని చెప్పి వాహనాన్ని తీసుకున్న నజీర్, కారును తిరిగి ఇవ్వకుండా పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో సుమారు రూ.11.50 లక్షలకు విక్రయించినట్లు సమాచారం.విషయం తెలుసుకున్న బాధితుడు సుమన్ చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు లొకేషన్ ట్రాకింగ్ ద్వారా వాహనాన్ని గుర్తించి అమృత్‌సర్‌లోని బారి వాలా పోలీస్ స్టేషన్ పరిధిలో కారును కనుగొన్నారు. అయితే అప్పటికే కారు తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఉండటం గమనార్హం.ఈ సందర్భంగా బాధితుడు సుమన్ మాట్లాడుతూ, "జూమ్ యాప్ వంటి సెల్ఫ్ డ్రైవ్ యాప్‌లను నమ్మి వాహనాలను ఇవ్వడంలో జాగ్రత్తగా ఉండాలి. మధ్య తరగతి ప్రజలు మోసపోవద్దు" అని హెచ్చరించారు.

### మాదారం పంచముఖి హనుమాన్ విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**అమీన్పూర్, మార్చ్ 26(ప్రజా ప్రతిభ ):**

ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో దోహదపడతాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో నూతనంగా నిర్మించిన 42 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయం దేవాలయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గంలోనే అతిపెద్ద పంచముఖి హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా...

### బడా బాబులకు,రాజకీయ నాయకుల కొమ్ముకాస్తున్న మున్సిపల్ అధికారులు...

### షటర్లు వేసుకున్న వారిని వదిలేసి తోపుడుబండ్ల వాళ్ళని తొలగిస్తారా..

### సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి...





**అమీన్పూర్, మార్చ్ 26(ప్రజా ప్రతిభ ):**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ బల్దియాలో పేదలకు ఒక న్యాయం,పెద్దలకు ఒక న్యాయశీ అని మున్సిపల్ అధికారుల తీరుపై సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి మండిపడ్డారు.బడా బాబులకు, రాజకీయ నాయకులకు మున్సిపల్ అధికారులు కొమ్ముకాస్తున్నారని అన్నారు.మండే మార్కెట్లో పేదలు వేసుకున్న తోపుడుబండ్ల దుకాణాలను తొలగించడం దుర్మార్గమన్నారు.ప్రభుత్వ స్థలాలు,చెరువులు,కుంటలలో నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు.రాజకీయ నాయకులు,అధికారుల అండదండలు ఉన్న వారిని పకడ్బందీగా షటర్లు వేసుకుని వ్యాపారం చేస్తున్న వారిని వదిలిపెట్టి,కూటి కోసం కుటుంబం పోషణ కోసం ఎవరి మీద ఆధారపడకుండా తోపుడు బండ్లు పెట్టుకొని,మామూలు పరిదలు కట్టుకొని బతుకు వీడుస్తున్న చిరు వ్యాపారుల పై మున్సిపల్ అధికారులు ప్రతాపం చూపించారని విమర్శించారు.చిరు వ్యాపారు దుకాణాలను తొలగించిన అధికారులు,డబ్బాలు వేసుకుని పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్న వాటినెందుకు తొలగించలేదు సమాధానం చెప్పాలని మున్సిపల్ అధికారులను ఆయన ప్రశ్నించారు.

## బాలల పరిరక్షణ మనందరి బాధ్యత

- తీదేడు గ్రామంలో " మిషన్ వాత్సల్య పథకం " బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం
- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి
- తీదేడు గ్రామ సర్పంచ్ ( బాలల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ )




చింతపల్లి మార్చ్ 26(ప్రజా ప్రతిభ )

బాలల పరిరక్షణ మనందరి బాధ్యతని తీదేడు గ్రామ సర్పంచ్ గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బాల బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరు సహాకరించాలని ఆమె అన్నారు.బాల్య వివాహాలు జరుగకుండా ప్రతి ఒక్కరు చూడాలని ఆమె అన్నారు.బాలలందరు బడికి వెళ్ళేలా,బాల కార్మికులు లేకుండా,బాలలపై ఎలాంటి వేధింపులు జరుగకుండా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తెలిపారు.బాలల సంక్షేమ కోసం ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్,మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి,సోనగంటి గొవర్ధనాచారి,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్,సందె లక్ష్మయ్య,మర్ల యాదగిరి,ఐ.సి.పి.యస్ సభ్యులు రాము,అంగన్వాడి సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి,అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆశాజ్యోతి

## కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం

పల్లె శేఖర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



చౌటుప్పల్, మార్చి(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.గురువారం స్వాతంత్ర సమరయోధులు నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మ భిక్షం 15వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పర్యాయాలు ఎంపీగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరించారని తెలిపారు.అదేవిధంగా దున్నేవానికి భూమి కావాలని,గీసే వానికి చెట్టు కావాలని,పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు.ముఖ్యంగా రాచకొండ గుట్టల్లో ఏర్పాటు చెయ్యదలచిన ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి రద్దు చేసిన ఘనత ధర్మబిక్షం దేఅన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,ఉడుత రామలింగం,గీత పని వాళ్ళ సంఘం నాయకులు నీళ్ల బిక్షపతి,కొండూరు వెంకటేశం,టంగుటూరు రాములు, రొండినరసింహ,బత్తుల సుధాకర్,రోషణగారి అంజయ్య,దాసరి కృష్ణ,యాదయ్య,నీళ్ల సంతోష,తదితరులు పాల్గొన్నారు..

## చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాడూరి పరమేష్



చౌటుప్పల్,మార్చ్ 26(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఈరోజు నిర్వహించిన ఎన్నికల్లో 37 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.ఎన్నికలు అధ్యక్ష పదవికి తాడూరి పరమేష్ ప్రత్యర్థి వాకిటి నరసింహారెడ్డి పై 17 ఓట్ల తేడాతో గెలుపొందడం జరిగింది.ప్రధాన కార్యదర్శిగా పలమటి మహిపాల్ రెడ్డి ప్రత్యర్థి పాల పరమేశ్వరి 11 ఓట్ల మెజార్టీ గెలుపొందడం జరిగింది.సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ ప్రత్యర్థి జంపాల శ్రీశైలంపై 15 ఓట్ల మెజార్టీ గెలుపొందడం జరిగింది.ఉపాధ్యక్షులుగా పిట్టల భిక్షం ఏకగ్రీవంకోశాధికారి అల్లి స్వాతి ఏకగ్రీవం,లైబ్రరీ సెక్రెటరీ నర్రి స్వామి ఏకగ్రీవం,స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ దేశగొని శ్రీశైలం ఏకగ్రీవం,ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎండి ఖయ్యూం పాషా,పిల్లలమర్రి కిరణ్ ఏకగ్రీవం,ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు రాధా కిషన్ రావు,కానుగుల వెంకటయ్య ప్రకటించడం జరిగింది.

### శంకర్‌పల్లి సాయిబాబా ఆలయం ఆధ్వర్యంలో

# ఉచిత చర్మ, జుట్టు వైద్య శిబిరం ఘన విజయం

.సాన్స్ స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ

.హైదరాబాద్ వెళ్లకుండానే అడ్వాన్స్డ్ స్కిన్ కాస్మోటిక్ సేవలు అందుబాటులో: డా. సాయిసింధు

.చిన్న చర్మ సమస్యలకే ముందస్తు చికిత్స అవసరం: ఆరోగ్య శిబిరంలో వైద్యుల సూచనలు

.50 మందికి ఉచిత వైద్య సేవలు.. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలతో ముగింపు






శంకర్‌పల్లి మార్చి 26 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సాయికాలనీలో గల సాయిబాబా ఆలయం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల హెల్త్ క్యాంపు ఘనంగా విజయవంతమైంది. ఈ శిబిరాన్ని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాన్స్ స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ముఖ్యంగా చర్మ వ్యాధులు, జుట్టు సమస్యలు, అలర్జీలు, మొటిమలు, దురద, చర్మంపై మచ్చలు వంటి అనేక సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. పట్టణ ప్రజలకు చేరువలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. శిబిరం నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ ఆరోగ్య శిబిరానికి సాన్స్ స్కిన్ హాస్పిటల్ వైద్యులు ప్రత్యేక బృందంగా హాజరై ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న డాక్టర్ సాయిసింధు మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు, ఒత్తిడి కారణంగా చర్మ, జుట్టు సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే యువతలో హెయిర్ ఫాల్, డాండ్రఫ్, పింపుల్స్, స్కిన్ అలర్జీలు అధికమవుతున్నాయని తెలిపారు. అందుకే సమస్య మొదలైన వెంటనే వైద్యులను సంప్రదిస్తే తక్కువ సమయంలో పూర్తి పరిష్కారం లభిస్తుందని సూచించారు. ప్రజలకు ఆధునిక వైద్య పరిజ్ఞానం ద్వారా మెరుగైన చికిత్స అందించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని నిర్వహించామని చెప్పారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య సమస్యలకు సకాలంలో చికిత్స పొందారని వివరించారు.డా. సాయిసింధు మాట్లాడుతూ శంకర్‌పల్లి, పరిసర గ్రామాల ప్రజలకు అడ్వాన్స్డ్ స్కిన్ కాస్మోటిక్ వైద్య సేవలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. గతంలో చర్మ సమస్యలతో బాధపడే వారు చికిత్స కోసం హైదరాబాద్ నగరానికి వెళ్లాల్సి వచ్చేదని, దాంతో సమయం, డబ్బు, ప్రయాణ ఇబ్బందులు ఎదురయ్యేవని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు శంకర్‌పల్లి పరిధిలోనే సాన్స్ స్కిన్ హాస్పిటల్ ద్వారా అన్ని రకాల చర్మ, జుట్టు సమస్యలకు చికిత్స అందుతున్నట్లు తెలిపారు. ఆధునిక పరికరాలు, నిపుణుల సేవలతో ప్రజలకు సులభంగా వైద్య సహాయం అందించగలుగుతున్నామని చెప్పారు. ప్రత్యేకించి స్కిన్ ట్రీట్మెంట్, హెయిర్ ట్రీట్మెంట్, అలర్జీ చికిత్సలు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శంకర్‌పల్లి ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ విధంగా ప్రజలకు చేరువలోనే మెరుగైన సేవలు అందించడం తమ లక్ష్యమని తెలిపారు.ఈ ఉచిత ఆరోగ్య శిబిరానికి శంకర్‌పల్లి పట్టణంతో పాటు పరిసర కాలనీలు, గ్రామాల నుంచి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, యువత ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం గమనార్హం. వైద్యులు ఒక్కొక్కరిని సమగ్రంగా పరిశీలించి, వారి సమస్యలను తెలుసుకుని తగిన సూచనలు, చికిత్సా మార్గాలను తెలియజేశారు. చర్మ సమస్యలకు సంబంధించిన జాగ్రత్తలు, తినే ఆహారం, పరిశుభ్రత, జీవనశైలి గురించి అవగాహన కల్పించారు. ఎండ వేడి ఎక్కువగా ఉండే కాలంలో చర్మం పొడిబారడం, దురదలు రావడం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని, వాటిని నిర్లక్ష్యం చేస్తే పెద్ద వ్యాధులుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా జుట్టు సమస్యలకు కూడా సరైన ఆయిల్ వాడకం, సరైన షాంపూ ఎంపిక, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి సూచనలు ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని పాల్గొన్నవారు తెలిపారు.శిబిరంలో మొత్తం 50 మంది ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్యులు అందించిన మందులు, సూచనల వల్ల తమ సమస్యలు తగ్గుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కొందరికి అదనపు పరీక్షలు అవసరమని భావించిన వైద్యులు తదుపరి చికిత్స కోసం ఆసుపత్రికి రావాలని సూచించారు. డా. సాయిసింధు మాట్లాడుతూ చిన్న చర్మ సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకుంటే భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చని తెలిపారు. ప్రస్తుతం చాలా మంది మొటిమలు, అలర్జీలు, దురద, జుట్టు రాలడం వంటి సమస్యలను సాధారణమని భావించి వదిలేస్తున్నారని, ఇది ప్రమాదకరమని హెచ్చరించారు. సరైన వైద్య సలహా తీసుకుంటే తక్కువ ఖర్చుతో సమస్య పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలకు వైద్య సేవలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా శిబిర నిర్వాహకులు, వైద్య బృందం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, అందుకే ఇలాంటి వైద్య శిబిరాలను తరచుగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన సాన్స్ స్కిన్ హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని, వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం లభించిందని అన్నారు. శంకర్‌పల్లి ప్రాంతంలో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు మరింత పెరిగితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ ఉచిత హెల్త్ క్యాంపు ప్రజలకు ప్రయోజనకరంగా నిలిచి విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు వెల్లడించారు.


# అమరజీవి కామ్రేడ్ ధర్మ బిక్షం వారి పోరాట స్ఫూర్తితో గీత కార్మికులు

తమ సమస్యలపై పోరాటాల సిద్ధం అవ్వాలి

రా గీరు కృష్ణయ్య కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

చౌటుప్పల్,మార్చి 26(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల తెలంగాణ రాష్ట్రంలోని కళ్ళు గీత కార్మికులు, తమ వృత్తి రక్షణ కోసం,తమ కుటుంబాల సంక్షేమ కోసం,తమ వృత్తి ఆధునీకరణ కోసం,యువకులకు,కార్మికులకు,పిల్లలకు ఉపాధి అవకాశాల కోసం,కల్లు గీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం వారి పోరాట స్ఫూర్తితో కళ్ళు గీత కార్మికుల సమరశీల పోరాటాలకు సిద్ధమయ్యాయి,ప్రభుత్వాలకు అన్నవిప్పు కలిగించేలా ఆందోళనలు ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఉందని అదే ఆ మహనీయులకు మనమిచ్చే నివాళులు,అనే కళ్ళు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిర్ కృష్ణయ్య అన్నారు.తేదీ 26-3-2026రోజున చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమరజీవి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ బిక్షం విగ్రహానికి కల్లుగీత కార్మిక సంఘం చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కృష్ణయ్య వారు మాట్లాడుతూ...కల్లు గీత కార్మికులు అనేక రకాల ఉద్యమాలు నిర్వహించి కొన్ని హక్కులను సాధించుకున్నామని ఇంకా సాధించుకోవాల్సిన అవసరం ఉందని ఎన్ని ప్రభుత్వాలు మారినా గీత కార్మికులకు ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని గీత కార్మికుల జీవితాలను మార్చేలా బడ్జెట్లో నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తూ వృత్తిని ఆధునికరించడంలో కానీ,సంక్షేమంలో గీత కార్మికులను ఉంచడంలో గాని అన్ని ప్రభుత్వాలు విఫ్లమయ్యాయి.అన్ని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతామని తెలిపారు.ప్రభుత్వాలు ఈత కార్మిక సంక్షేమ విషయంలో వెనకడుగు వేసిన పరిస్థితులు మనము అమరవీరులు ఇచ్చిన స్ఫూర్తితో వారి పోరాట మార్గాన్ని అనుసరించి ప్రభుత్వాలపై వచ్చి తెచ్చిన మన సమస్యలను పరిష్కరించుకోవలసిన అవసరం ఉందని దానికి కళ్ళు గీత కార్మిక సోదరులందరూ నడుము కట్టాలని పిలుపునిచ్చారు.ధర్మ బిక్షం వారు తన జీవితాంతం కళ్ళు గీత కార్మికుల సమస్యలపై అవిశ్రాంతిగా పోరాడారని వారి పోరాట స్ఫూర్తిగా గీత కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్వహించిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,తాజా మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాస్ గౌడ్,సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంతటి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు,బత్తుల లక్ష్మయ్య,మండల అధ్యక్షులుమారేగొని అశోక్,జిల్లా కమిటీ సభ్యులుఉషంగుల రమేష్ తదితరు పాల్గొన్నారు....



## చౌటుప్పల్ త్రినేటి హైస్కూల్లో శ్రీరామవేడుకలు ఘనంగా నిర్వహించారు

చౌటుప్పల్,మార్చి 26(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో ఉన్న త్రినేటి హైస్కూల్లో ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ వేడుకలు ఘనంగా చేశారు.అలాగే ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ ఆంజనేయులు విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.విద్యార్థులకు 21 ఇయర్స్ దాటిన పిల్లలకు లైసెన్స్ తప్పక తీసుకోవాలని అన్నారు.అలాగే విద్యార్థులకు లైసెన్స్ లేకుండా బైకు నడపడాలని అన్నారు.రోడ్డుపై సిగ్నల్ వద్దనే రోడ్డు దాటవలసినది అన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులకు బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు క్రమం తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని చెప్పాలని చెప్పారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ ఎస్ ఐ సైదిరెడ్డి మరియు స్కూల్ చైర్మన్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ఉజ్జని మంజుల మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది...



# శ్రీ సీతారామచంద్ర స్వామి
# కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించాలి

### ధర్మకర్తలు,మున్సిపల్,వైస్ చైర్మన్,కౌన్సిలర్స్,పార్టీల నాయకులు.

చౌటుప్పల్,మార్చ్ 26(ప్రజా ప్రతిభ)



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల శ్రీ సీతారామచంద్ర కళ్యాణోత్సవం సందర్భంగా గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గణపతి పూజ,స్వస్తి,పుణ్యం వాహనం,కలశ స్థాపన,అంకురార్పణ,ధ్వజారోహణం కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కత్తి సుధాకర్ శర్మ,పెద్ది కిషోర్ శర్మ వారి ఆధ్వర్యంలో వేదం మంత్రోచ్చారణతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి సంధ్య దంపతులు,పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ శ్రీదేవి దంపతులు,గుర్రం వెంకటేశం,వర్కాల వెన్నెల రవి గౌడ్ దంపతులు,తురుపాటి నరసింహ,19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ అనిత దంపతులు,బొంగు జంగయ్య గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ,16వ వార్డు కౌన్సిలర్ భక్తుల జయమ్మ దాస్ గౌడ్,సుర్వి నరసింహ గౌడ్,చిక్క నరసింహ,మాజీ ఎంపీపీ ముత్యాల భూపాల్ రెడ్డి,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్,మునికుంట్ల సత్యనారాయణ గౌడ్,కాసుల వెంకటేశం గౌడ్,కంచరకుంట్ల వెంకటరెడ్డి,గుజ్జల సురేందర్ రెడ్డి,బొడిగె బాలకృష్ణ గౌడ్,బొబ్బిళ్ళ శ్రీరాములు,ఉడుగు మల్లేశం గౌడ్,దాకోజీ లక్ష్మీనారాయణ,గుజ్జల రవీందర్ రెడ్డి,భువనగిరి శ్రీనివాస్,ఓరుగంటి బోవయ్య గౌడ్,పెద్దగోని రమేష్ గౌడ్,చైనా బజార్ దీప రాజు,ఉడుగు రమేష్ గౌడ్,చంద గళ్ళ నాగరాజుగౌడ్,పెద్దగోని రమేష్ గౌడ్,పస్త గంగం రాములు,చింతల రవీందర్ రెడ్డి,చింతల రాజు రెడ్డి,బొడ్డు రాజేందర్రెడ్డి,సంగమేశ్వర,వనం ధనంజయ,మునికుంట్ల జంగయ్య గౌడ్,పాశం ఆంజనేయులు,బొబ్బిళ్ళ కాళేశ్వర్,బొబ్బిళ్ళ శ్రీనివాస్,నల్ల పర్వతాలు యాదవ్,మహిళా భక్తులు కోసనం అనురాధ,రాజపేట శ్రీలత,అనూష,మామిడి వెంకటమ్మ,దాడి పద్మ,మల్లేశ్వరి,తదితర భక్తులు పాల్గొన్నారు.సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ నేడు శ్రీరామనవమి సితారాముల కళ్యాణ ఉత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణ ఉత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.సుమారు పదివేల మందికి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.చౌటుప్పల్ పురపాలక ప్రజలు చౌటుప్పల్ మండల ప్రజలు తప్పకుండా సితారామచంద్రస్వామి కళ్యాణాన్ని కనుల విందుగా చూసి తరించాలని కోరారు.

# చందన స్కూల్ చౌటుప్పల్

### చందన స్కూల్ వార్షికోత్సవం
### బహుమతి ప్రధానోత్సవం





చౌటుప్పల్,మార్చ్ 26(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల చందన స్కూల్ వార్షికోత్సవం మరియు సాంస్కృతిక కార్యక్రమం,ఉత్సవ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షత వహించారు.ప్రిన్సిపాల్ స్వాగత ఉపన్యాసం చేస్తూ పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమం ముఖ్య అతిథి చౌటుప్పల్ మండల విద్యాశాఖ అధికారి గురువారావ్ విచ్చేసి మాట్లాడుతూ...విద్యార్థుల్లో పఠనాసక్తినీ పెంపొందించాలని,బాల్యం నుండి ప్రశ్నించే మనసత్వమును అలవాటు చేయాలని అదేవిధంగా సమతుల ఆహారాన్ని అందించడం జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా మనమందరం మారవలసిన అవసరం ఉందని శాస్త్రీయ విజ్ఞానాన్ని అందుబాటులోనికి తీసుకొని రావాలని,మొబైల్స్ నుండి టీవీ కార్యక్రమాల నుండి కొంత దూరంగా విద్యార్థులను ఉంచాలని విద్యార్థులకు విద్యుత్ తో పాటు,ఆట పాట,మాట సృజనాత్మకతను కల్పించాలని అన్నారు.కార్యక్రమం విశిష్ట అతి విచ్చేసిన చౌటుప్పల్ పురపాలక కౌన్సిలర్ పాక చిరంజీవి మాట్లాడుతూ...తల్లిదండ్రుల ఆశల ఆశయాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని కోరారు.చందన స్కూల్ అభినందించారు.విద్యార్థుల స్థాయికి దిగి విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమం అతిథి విశ్రాంత సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు మాట్లాడుతూ...విద్యార్థుల్లో చక్కటి సౌశీల్యమును పెంపొందించుటకు తల్లిదండ్రులు విద్య నేర్పే గురువులు మరియు పాఠశాల యాజమాని కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగాచక్కటి విద్యను అందిస్తూ కాలానుగుణంగా వినూత్న కార్యక్రమం నిర్వహిస్తూ,విద్యార్థులలో పిల్లల తల్లిదండ్రులు చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు దండు అరుణ్ కుమార్,ప్రైవేట్ కళాశాల యజమాన్యం జిల్లా అధ్యక్షులు శంకర్,ప్రముఖ వైద్యులు పాశం శివకుమార్,ప్రాముఖ్య చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్,ఉపాధ్యాయుల వర్గం పిల్లలతల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన అనేక సాంస్కృతి కార్యక్రమాలు పిల్లల తల్లిదండ్రులు అల్లరించడం జరిగినది.ముఖ్యంగా పద్మావతి కళ్యాణం అను దృశ్య రూపకం తల్లిదండ్రులను ఆకట్టుకున్నది.విద్యార్థులకు ప్రగతి నివేదిక పత్రమును మరియు గ్రాడ్యుయేషన్,సర్టిఫికెట్లను మండల విద్యాధికారి గురువారావు విద్యార్థులకు అందజేశారు...

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కరపత్రం విడుదల

## బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి
## పల్లగొర్ల మోదీరాందేవ్

వలిగొండ మార్చి 26 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)

చౌటుప్పల్ మండల కేంద్రంలో ఓబీసీ సమస్యల పైన మార్చి 30,31న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌటుప్పల్ బస్టాండ్ వద్ద ఉన్న సాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కరపత్రం విడుదల చేసి అభివాదం చేశారు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు, బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ అన్న ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ ఎస్టీ బిసి జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జన గణనలో కుల గణన చేయాలని,దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా తుంగలోకి తొక్కింది బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది రాష్ట్ర ప్రభుత్వం మొన్న పెట్టిన బడ్జెట్లో 62% శాతం ఉన్న బీసీలకు 3 శాతం నిధులు కేటాయించడం దుర్మార్గం గత బడ్జెట్లో పదివేల కోట్ల నిధులు కేటాయిస్తే ఖర్చు చేసింది కేవలం 1800 కోట్లు బీసీల అంటే ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసినట్లు ఉంది,బీసీల సత్తా ఐక్యతను రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వం చూస్తాదని హెచ్చరించారు కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయాలి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చార్జులు 3,000లకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి తీరా ఎలక్షన్ల టైం లో బీసీ బిల్లుకు గోవింద కొట్టింది రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పార్లమెంటులో ప్రవేట్ బీసీ బిల్ పెట్టాలని డిమాండ్ చేశారు ఈ రాష్ట్ర ప్రభుత్వం చదువుకుందాం అంటే స్కాలర్షిప్ లు ఇవ్వదు రాజకీయంగా వద్దామంటే రిజర్వేషన్లు ఇవ్వదు ఎంతసేపటికి కమిషన్ వచ్చే దానికి మూటల అప్పజెప్పే పథకాలకు మాత్రమే ఈ రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు చూపుతుంది బీసీలకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ఒక మిల్టెంట్ శక్తిగా ఏర్పడి ఉద్యమిస్తామని హెచ్చరించారు సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజిక వేత ఉద్యమకారుడు బెల్లి చంద్రశేఖర్, బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకల శ్రీనివాస్,దాసరి లవ్లేష్, దాసరి శ్రీనివాస్, గోగు లింగం, బెల్లి మధుకర్,మహేష్, నరారి మల్లేష్, వీరయ్య, సైదుల్ గౌడ్, విగ్నేష్, సత్తయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు



### చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో
# బొమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి
### గీత కార్మికుల పక్షపాతి, బడుగుల ఆశాజ్యోతి ఆశయ సాధనే లక్ష్యం





చండూరు, మార్చి 26( ప్రజా ప్రతిభ):

నల్గొండ జిల్లా చండూరు కేంద్రంలో కల్లు గీత కార్మికుల, గౌడ సంఘం ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కార్మిక నాయకులు, ధర్మభిక్షం గీత కార్మికుల హక్కుల కోసం, వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం చేసిన అలుపెరగని పోరాటాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ స్మరణ కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు, గౌడ సభ్యులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి నివాళులు అర్పించారు.

### రానున్న ఖరీఫ్ పంటల
# రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి
### మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



నడిగూడెం, మార్చి 26 (ప్రజా ప్రతిభ):

రాబోయే ఖరీఫ్ పంటలకురైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తూ చర్యలు చేపట్టాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు.గురువారం మండల కేంద్రంలో వ్యవసాయసహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే వానాకాలం పంటలకు యూరియాతోపాటు సొసైటీ ఆధ్వర్యంలో రైతులుకి అందించే దుక్కిమందు, జింకు వ్యవసాయ పనిముట్లను రైతులకు అందుబాటులో ఉండే విధంగా ముందస్తు ప్రణాళికలతో నివేదికను ప్రభుత్వానికి అందించాలన్నారు.ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసి సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ తో పాటు రైతుల పంటకు పెట్టుబడి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వందే అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. మోడీ ప్రభుత్వం కుబేరులకు కొమ్ముకాస్తూ దేశంలో రైతులను అణచివేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి, పర్సనల్ ఇంచార్జ్ ఆఫీసర్ చంద్రకళ, కార్యాలయ సిబ్బంది శీను, ఉపేందర్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగిచింతల నర్సయ్య మృతి బాధాకరం
### సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం,మార్చి 26 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉద్యోగి చింతల నరసయ్య మృతి చాలా బాధాకరమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉదయం అకాల మరణం చెందిన నరసయ్య పార్ధివ దేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న మనీషా ప్రదీప్, మామిడి రామకృష్ణ, కాసాని శైలజ సతీష్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, ఏపూరి సుధీర్, పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న, గడ్డం మల్లేష్ యాదవ్, ఎలకా రామిరెడ్డి, పందిరి శేఖర్ రెడ్డి, గుండు పాపయ్య, పాలక రవి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,మౌలానా కాసాని పుల్లయ్య, రిటైర్డ్ ఉద్యోగం సంఘం నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాములోరి కళ్యాణం

## కొండమల్లేపల్లిలో ఘనంగా ఏర్పాట్లు

కొండమల్లేపల్లి మార్చి 26 (ప్రజా ప్రతిభ ):

శ్రీ సీతారాముల కళ్యాణానికి కొండమల్లేపల్లి శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆంజనేయస్వామి అయ్యప్ప సహిత దేవాలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా ఏర్పాటు చేశారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని పట్టణంలో నాలుగు రహదారుల వెంట విద్యుత్తు తోరణాలు దీపాలు కాషాయ జండాలతో అలంకరణ చేశారు శుక్రవారం నిర్వహించే శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణాకి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు పురోహితులు దేవతామూర్తుల విగ్రహాలను అత్యంత సుందరంగా అలంకరించారు దీంతో ఆలయం దేదీప్యమానంగా వెలుగుతుంది రెండు రోజులుగా స్వామి వారి కళ్యాణానికి హడావుడి మొదలైంది పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయం చేయాలని అన్నారు కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం తీర్థ ప్రసాదాలు స్వామివారి తలంబ్రాలు అందిస్తామన్నారు





## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### చిల్లాపురం సర్పంచ్ మధు



మిర్యాలగూడ, మార్చి 26 (ప్రజా ప్రతిభ)

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య సాధ్యమని సర్పంచ్ మచ్చ మధు అన్నారు. మిర్యాలగూడ మండలం చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను గురువారం పాఠశాల ఆవరణలో హెచ్ఎం బొల్లెపల్లి శ్రీనివాస్ రాజుతో కలిసి ఆయన అభినందించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటారని, తల్లిదండ్రులను తమ పిల్లలను సర్కారు పాఠశాలలకే పంపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతాలు సాధిస్తారనేందుకు చిల్లాపురం ఎంపీపీఎస్ విద్యార్థులే నిదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబటి శ్రీను, ఆశలత, అంగన్‌వాడీ టీచర్ మోదాల సైదమ్మ, పాఠశాల చైర్మన్, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు

## సాంబశివుని వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన బందారపు నవీన్ గౌడ్ దాత



వలిగొండ మార్చి 26 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)

మాజీ మావోయిస్టు బిఆర్ఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు కునపురి ఐలయ్య ఆలియాస్ సాంబశివుడు 15వ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమాని బంధారపు నవీన్ గౌడ్ దాత గురువారం మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల సేవ సంస్థలు ఉన్న మానసిక వికలాంగులకు పండ్లు బ్రెడ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.

## నరసింహారావు మృతి బాధాకరం

### విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు

నడిగూడెం, మార్చి 26 (ప్రజా ప్రతిభ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ప్రచార కార్యదర్శి మామిడి నరసింహారావు( రిటైర్డ్ ఆఫీస్ సభార్డినేట్) మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ప్రగాఢ సంతాపం తెలిపారు. నరసింహారావు పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి ఎల్ బాలాజీ, జిల్లా జాయింట్ సెక్రటరీ గుండు అనంత రాములు, మండల ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, కార్యవర్గ సభ్యులు తూము వెంకటేశ్వరరావు, దున్న అంజయ్య, వేపూరి రాములు, పి విజయమ్మ, సీనియర్ పెన్షనర్లు ఎండి జానిమియా, వై వెంకట్ రెడ్డి, ఎం నిరంజన్ రెడ్డి, ఎం వీరయ్య, డి వీరయ్య, డి. వెంకన్న, మేరమ్మ పాల్గొన్నారు.



## క్రీడా విద్యార్థులను అభినందించిన కే ఎం పీ హెల్పింగ్ హాండ్స్

కొండమల్లేపల్లి మార్చి 26 (ప్రజా ప్రతిభ):

తెలంగాణ సోలిడార్ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గుజరాత్ రాష్ట్రంలోని అమ్మదాబాదులో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించారు ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డేఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోటీలలో తెలంగాణ నుండి 19 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా సోలిడార్ తెలంగాణ బదిరిల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 11 మంది విజయం సాధించారు ఇందులో ఇద్దరు గోల్డ్ మెడల్ సాధించారు ముగ్గురు సిల్వర్ మెడల్ సాధించారు మరో ఆరుగురు బ్రౌన్ మెడల్ సాధించారు ఐ రాజశేఖర్ హై జంపులో గోల్డ్ మెడల్ కె అజయ్ హేమర్ త్రో లో గోల్డ్ మెడల్ ఎం శివ ట్రిపుల్ జంపులో సిల్వర్ మెడల్ పి చిన్నారి హై జంప్ లో సిల్వర్ మెడల్ ఎన్ చందన హై జంప్లో సిల్వర్ మెడల్ ఎన్ జస్వంత్ లాంగ్ జంప్ లో బ్రౌన్ మెడల్ బి తేజస్విని హై జంబులో బ్రౌన్ మోడల్ ఎం సింధు హై జంబులో బ్రౌన్ మెడల్ ఎం పూజ జావలింత్రోలో బ్రౌన్ మెడల్ వి చరణ్ ట్రిపుల్ జంపులో బ్రౌన్ మెడల్ పి ఈశ్వర్ హై జంపులో బ్రౌన్ మెడల్ బి అక్కి హై జంప్ లో బ్రౌన్ మెడల్ సాధించారు ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు గురువారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ఘనంగా సన్మానించారు కృషి పట్టుదలతో పథకాలు సాధించడం అభినందనీయమని వారన్నారు పాఠశాల క్రీడా విద్యార్థులకు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు ఇటీవల జాతీయస్థాయిలో ఆడేందుకుగాను 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు విద్యార్థులు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము కూన భానుచందర్



కొలనుపాక యుగేందర్ పొగాకు మల్లేష్ యాదవ్ బొడ్డుపల్లి మల్లేష్ అందుగుల ప్రవీణ్ రవి పాఠశాల నిర్వాహకులు సురేష్ చంద్రయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం నిషేధం

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 26(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్: జిల్లాలో పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు లేదా వాటర్ బాటిళ్లలో పోయడాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఒక ప్రకటన లో తెలిపారు. ఇంధనాన్ని డబ్బాలలో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్‌ను ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో డబ్బాలలో నిల్వ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశముందని తెలిపారు.

అదేవిధంగా, ఈ మేరకు పెట్రోల్ బంక్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తూ, తమ బంక్ ప్రాంగణంలో "డబ్బాలలో పెట్రోల్, డీజిల్ పోయడం నిషేధం" అనే బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ఇక, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రెండు పెట్రోల్ బంకులను నెలరోజుల్లో ప్రారంభించి, ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందిస్తామని ఎస్పీ తెలిపారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు


### -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 26(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణాచేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తాసిల్దార్లు , మైనింగ్ ,ఇరిగేషన్, పంచాయతీ హౌసింగ్ అధికారులతో కలిసి తో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలోఏప్రిల్ 1 నుండి 100శాతం ఇసుక సరఫరా "మన ఇసుక వాహనం" ద్వారా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులను ఆదేశించారు.ఇసుక అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలు పట్టుబడితే బైండోవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించేందుకు ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు.పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణాను అడ్డుకోవాలన్నారు.

తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్లను సందర్శించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

## రూ. లక్ష జరిమానా విధించిన కోర్టు.

## జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు.

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 26(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )




మహిళలు, చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. తుప్రాన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడిని కోర్టు దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు వెల్లడించారు.తుప్రాన్ పీఎస్ పరిధిలోని జండపల్లి గ్రామానికి చెందిన సోమగారి భాస్కర్ (27) బాలికపై లైంగిక దాడికి పలుపడినట్లు ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ సమగ్రంగా విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించి, పక్క ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావల్లి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు,జరిమానా మొత్తాన్ని బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని కోర్టు ఆదేశించిదని తెలిపారు.కేసు విజయవంతంగా నడిపించడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య, భారోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కే. స్వేత కీలక పాత్ర పోషించారు. తూప్రాన్ ఎస్సై గంగరాజు, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ బి. విఠల్, పీసీలు జి. కృష్ణ, సీడీఓ నాగరాజు తదితరులు సమన్వయం చేశారు.ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు

# ప్రజల సహకారంతోనే ప్రమాదాల నివారణ సాధ్యం

## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు.



మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 26(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మెదక్ టౌన్ పరిధిలోని బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో 'ఎరైవే అలీవ్ ' మూడో విడత కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ విద్యార్థులకు, యువతకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో తలకు గాయాలు తగ్గి ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్ వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ఓవర్‌టేకింగ్ సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం కూడా ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు.వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ప్యూసీ వంటి అవసరమైన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. చిన్నారులు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.ప్రజల సహకారం ఉంటేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ ఇన్స్పెక్టర్ మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## - సర్పంచ్ దయాకర్ గౌడ్

## - పోతంశెట్టిపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## - ఎంఎన్ఆర్ఈజీఎస్‌తో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

## - నాణ్యతకు ప్రాధాన్యం -- వేగంగా పూర్తి చేస్తామని హామీ

## - గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

కొల్చారం, మార్చి 26 (ప్రజా ప్రతిభ):

గ్రామాన్ని ఐదేళ్లలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో గురువారం సర్పంచ్ దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని నందనవనంగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ పనులకు సహకరించిన మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గాప్రసాద్ (నాని), పంచాయతీ కార్యదర్శి అరుంధతి, వార్డు సభ్యులు గోల్ల భాగ్యమ్మ, ఏగొండ, గ్రామ పెద్దలు నవీన్, మల్లేశం, నాగరాజు, రాజా గౌడ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.






# సింగూరు నీరు కోసం రైతుల ఎదురుచూపులు....?

కొల్చారం, మార్చి 26( ప్రజా ప్రతిభ ):-

సింగూరు నుండి ఘనాపూర్ ఆనకట్టకు నీరు విడుదల కోసం వివిధ మండలాల రైతులు నీరు కోసం ఎదురుచూస్తున్నారు. అసెంబ్లీలో జరిగిన సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రైతులు వేసిన పంటలు చివరి దశలో ఉన్నందున సింగూరు నుండి నీరు విడుదల కోసం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రస్తావించగా ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు చేసి, ఇప్పుడు సింగూరు నీరు వదలక పోవడం ఎంతవరకు సమంజసమని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. 0-3 నీరు విడుదల చేస్తే కొల్చారం, పాపన్నపేట, మెదక్ , చిలిపి చెడ్ గ్రామాల రైతుల పంటలు పండుతాయని అసెంబ్లీలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రస్తావించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు పాలననా లేక రాక్షస పాలననా అంటూ వివిధ మండలాల రైతులు తమ బాధను వెల్లబోసుకుంటున్నారు. ఒక్కసారి సింగూరు నుంచి నీరు వదిలితే మా పంటలు పండి ఘట్టెకుతామని తమ గోడును వెల్లబోసుకున్నారు. ఏది ఏమైనప్పటికీ సింగూరు నీరు విడుదల చేయకపోతే అవసరమైతే మండలాల వ్యాప్తంగా , మెదక్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగుతామని వివిధ గ్రామాల రైతులు తెలిపారు.

# మెదక్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా..

## లయన్ . కె జనార్ధన్ రెడ్డి అత్యధిక మేజార్టీతో గెలుపు.

## ఉపాధ్యక్షులుగా కె. శోభన్ గౌడ్, జనరల్ సెక్రేటరీగా శ్రీపతిరావు లు గెలుపు ఎన్నికల అధికారి శిరిగె ప్రభాకర్ వెల్లడి.



మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 26(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా అట్టహాసంగా బార్ అసోసిసియేషన్ ఎన్నికలు. ఈ పోటీలో అధ్యక్షులుగా పోటీలో నిలుచున్న లయన్ కె. జనార్ధన్ రెడ్డి కి 71 రాగా, మర్కంటి రాములుకు 14 ఓట్లు రావడంతో జనార్ధన్ రెడ్డి ప్రత్యర్థి అభ్యర్థిపై 57 ఓట్ల మేజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి శిరిగె ప్రభాకర్ పేర్కొన్నారు.ఉపాధ్యక్షులుగా ఎస్. శోభన్ గౌడ్, జనరల్ సెక్రేటరీగా శ్రీపతి రావు, జాయింట్ సెక్రెటరీగా వేణుగోపాల్ చారి, లైబ్రరీ సెక్రెటరీగా ధరావత్ రమేశ్, ట్రెజరర్ నర్సింలు, స్పోర్ట్స్ రవి గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మమత, మంజుల, ఆరీప్ హుస్సేన్, కె.ఎన్. ఎన్. దత్, బి. ప్రశాంత్ లు ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా గెలిచిన లయన్ జనార్ధన్ రెడ్డికి బార్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# పర్మిషన్ తీసుకొని ఇసుకను తీసుకెళ్లండి....

## - కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి....





కొల్చారం, మార్చి26(ప్రజా ప్రతిభ):-

మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం ఏడు గంటల సమయంలో కొల్చారం మండలంలోని కొంగోడు, తుక్కాపూర్ గ్రామాలలో ఇసుక రీచ్ లు తాసిల్దార్ శ్రీనివాస్ చారి, కొల్చారం ఎస్సై మొహమ్మద్ మెయినుద్దీన్ తో కలిసి పరిశీలించడం జరిగిందని కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఎవరికైనా ఇసుక అవసరం ఉంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక యాప్ ద్వారా ఇసుకను తీసుకెళ్లాలని వివిధ గ్రామాల ప్రజలకు ఆయన తెలిపారు. ఎవరైనా దొంగ చాటున ట్రాక్టర్ల ద్వారా, లేక టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తాసిల్దార్ తో పాటు, ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
https://prajapratibha.com
RNI: APTEL 2013/54721
Sports | Business
Praja Pratibha News
శుక్రవారం, మార్చి 27, 2026

## ఇరాన్ చమురు కొనుగోలు వార్తలపై క్లారిటీ ఇచ్చిన రిలయన్స్ ఇండస్ట్రీస్



**న్యూఢిల్లీ:** ఇరాన్ నుంచి ముడి చమురు కొనుగోలు చేసినట్లు తమపై వస్తున్న వార్తలను రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) తీవ్రంగా ఖండించింది. ఈ కథనాలు పూర్తిగా నిరాధారమైనవి అని కొట్టిపారేసింది. ఈ మేరకు గురువారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది.

సముద్ర మార్గంలో చిక్కుకుపోయిన ఇరాన్ ముడి చమురుపై అమెరికా ప్రభుత్వం తాత్కాలికంగా ఆంక్షలను సడలించడంతో, రిలయన్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకుందని పలు మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ నుంచి రిలయన్స్ సుమారు 5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును కొనుగోలు చేసిందని ఈ కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే రిలయన్స్ స్పందించింది.

"ఇరాన్‌కు చెందిన ముడి చమురును కంపెనీ కొనుగోలు చేసిందంటూ ఇటీవలి మీడియా నివేదికలను రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోంది. ఈ నివేదికలు నిరాధారమైనవి. ప్రజలను తప్పుదారి పట్టించేలా, తప్పుడు వాదనలకు దారితీసేలా ఉన్నాయి" అని కంపెనీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. వార్తలను ప్రచురించే ముందు సంబంధిత మీడియా సంస్థలు వాస్తవాలను ధృవీకరించుకోవాలని హితవు పలికింది.

గత వారం, అమెరికా ఆర్థిక శాఖ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే నౌకల్లో నింపి, సముద్రంలో చిక్కుకుపోయిన ఇరాన్ చమురు అమ్మకానికి స్వల్పకాలిక అధికారాన్ని మంజూరు చేసింది. ఈ చర్య ద్వారా ప్రపంచ సరఫరాను వేగంగా పెంచవచ్చని, అదే సమయంలో టెహ్రాన్‌పై ఒత్తిడిని కొనసాగించవచ్చని డొనాల్డ్ ట్రంప్ పరిపాలన యంత్రాంగం భావిస్తున్నట్లు ఆర్థిక శాఖ పేర్కొంది.

అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ, "ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి ఈ చర్య తీసుకున్నాం. మార్చి 20 నాటికి ఇప్పటికే నౌకల్లో లోడ్ చేసిన చమురుకు మాత్రమే ఈ అధికారం వర్తిస్తుంది" అని తెలిపారు. ఏప్రిల్ 19 వరకు ఈ వెసులుబాటు అమల్లో ఉంటుందని ట్రెజరీ జనరల్ లైసెన్స్‌లో పేర్కొన్నారు.

ఈ నిర్ణయంతో సుమారు 140 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి అందుబాటులోకి వస్తుందని, సరఫరాపై ఒత్తిడి తగ్గుతుందని బెస్సెంట్ వివరించారు. ఆంక్షలు విధించిన ఇరాన్ చమురులో ఎక్కువ భాగం చైనా వంటి దేశాలు చౌకగా నిల్వ చేసుకుంటున్నాయని, ఈ తాజా నిర్ణయంతో టెహ్రాన్ ప్రాబల్యాన్ని తగ్గించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాల మధ్య తమపై వచ్చిన ఆరోపణలను రిలయన్స్ ఖండించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పశ్చిమాసియా యుద్ధం ఎఫెక్ట్..

### నిలిచిన బాస్మతి రైస్ ఎగుమతులు



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న భారత బాస్మతీ రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏటా దేశానికి భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ఈ పరిశ్రమ, ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది.

యుద్ధం కారణంగా పశ్చిమాసియాకు వెళ్లే సముద్ర మార్గాలు అత్యంత ప్రమాదకరంగా మారడంతో ఎగుమతులు దాదాపుగా నిలిచిపోయాయి. దీంతో సుమారు 10 లక్షల టన్నుల బాస్మతీ బియ్యం భారత ఓడరేవుల్లోనే పేరుకుపోయింది. దీనికి తోడు, షిప్పింగ్ కంపెనీలు 'వార్-రిస్క్ సర్ ఛార్జ్' పేరుతో అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంతో రవాణా ఖర్చులు రెట్టింపయ్యాయి. ఇది ఎగుమతిదారులపై పెను భారంగా మారింది.

మరోవైపు, ఇప్పటికే ఎగుమతి చేసిన సరుకులకు సంబంధించి చెల్లింపులు కూడా ఆగిపోయాయి. ఇరాన్ వంటి దేశాల నుంచి రూ.2,000 కోట్ల నుంచి రూ.25,000 కోట్ల వరకు బకాయిలు నిలిచిపోయినట్లు అంచనా. అక్కడి బ్యాంకింగ్ వ్యవస్థలు సరిగ్గా పనిచేయకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాల ప్రభావంతో దేశీయ మార్కెట్లలో బాస్మతీ ధర క్వింటాల్‌కు రూ.800 వరకు పడిపోయింది. ఇది పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తోంది.

భారత్ నుంచి ఎగుమతయ్యే మొత్తం బాస్మతీలో శాతం 70-75 సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ వంటి దేశాలకే వెళ్తుంది. ఈ అనిశ్చితి ఇలాగే కొనసాగితే, భారత మార్కెట్‌ను పాకిస్థాన్ వంటి పోటీ దేశాలు కైవసం చేసుకునే ప్రమాదం ఉందని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన నయారా ఎనర్జీ




**న్యూఢిల్లీ:** ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

## ఏప్రిల్ 13 నుంచి ఐపీఎల్

# రెండో దశ మ్యాచ్‌లు..



### సన్‌రైజర్స్‌ను ఢీకొట్టేది ఎవరంటే..!

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ మరో రెండు రోజుల్లో ఆరంభం కానుంది. తొలి దశ మ్యాచ్‌లకు పది జట్లు సిద్ధమైన వేళ రెండో దశ షెడ్యూల్‌పై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడం, కెప్టెన్లతో సమావేశం పూర్తవ్వడంతో బీసీసీఐ(దీజజ×) రెండో దశ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏప్రిల్ 13 నుంచి రెండో విడత లీగ్ జరగనుండగా మే 24న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుంది. అయితే.. ప్లే ఆఫ్స్ తేదీలను మాత్రం వెల్లడించలేదు.

ఐపీఎల్ సందడికి మరో రెండో రోజులే ఉండడంతో బీసీసీఐ గురువారం కీలక ప్రకటన చేసింది. తొలి విడత ఐపీఎల్‌కు కొనసాగింపుగా రెండో దశ షెడ్యూల్‌ను వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో పాటు పది ఫ్రాంచైజీల కెప్టెన్లతో సమావేశం పూర్తి కావడంతో షెడ్యూల్‌పై కసరత్తు చేసిన బీసీసీఐ గురువారం మ్యాచ్‌ల జాబితా విడుదల చేసింది. ఏప్రిల్ 13 నుంచి రెండో దశ మ్యాచ్‌లు నిర్వహిస్తామని, మే 24న ఫైనల్ ఉంటుందని భారత బోర్డు తెలిపింది.

### ఎనిమిది డబుల్ హెడర్స్


రెండో దశలో 12 వేదికల్లో 50 మ్యాచ్‌లు జరుపుతామని బీసీసీఐ పేర్కొంది. వీటిలో ఎనిమిది డబుల్ హెడర్స్ ఉంటాయని, మధ్యాహ్నం 3:30 గంటలకు ఒకటి, రాత్రి 7:30 గంటలకు రెండో గేమ్ ఆడిస్తామని ఫ్రాంచైజీలకు భారత బోర్డు సెక్రటరీ దేవజిత్ సైకియా స్పష్టం చేశాడు. అయితే.. ప్లే ఆఫ్స్ తేదీలను మాత్రం చెప్పలేదు.

రెండో దశలో తొలి మ్యాచ్ ఏప్రిల్ 13న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరుగనుంది. పంజాబ్ కింగ్స్ జట్టు తమ హోమ్ మ్యాచ్‌లను న్యూ చండీగఢ్‌లో ఆడనుంది. లీగ్ దశలో మూడు మ్యాచ్‌లు ధర్మశాలలో ఉంటాయి. రాజస్థాన్ సొంత గడ్డ అయిన జైపూర్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ చిన్నస్వామిలో మూడు, రాయ్‌పూర్‌లో రెండు మ్యాచ్‌లు ఆడనుంది.

రెండో దశ వేదికలు : హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, అహ్మదాబాద్, లక్నో, జైపూర్, ధర్మశాల, రాయ్‌పూర్, న్యూ చండీగఢ్.

## ఐపీఎల్ 2026 ఓపెనింగ్

# సెర్మనీ లేనట్లే..




### మరో భారీ ప్లాన్ వేసిన బీసీసీఐ !

**ముంబై:** ఐపీఎల్ 2026 సీజన్ శనివారం నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అయితే ఓపెనింగ్ సెర్మనీ లేకుండానే ఈసారి ఆ మెగా టోర్నీని ప్రారంభించనున్నారు. బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో హైదరాబాద్, బెంగుళూరు జట్ల మధ్య తొలి ఫైట్ జరగనున్నది. ఇక గత ఏడాది విక్టరీ పరేడ్ సమయంలో పెను విషాద ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆర్సీబీ జట్టు ర్యాలీకి వేల సంఖ్యలో జనం రావడంతో తొక్కిసలాట జరిగింది. ఆ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఆ అభిమానుల స్మృతికి నివాళిగా ఈసారి ప్రారంభం వేడుకలను నిర్వహించడం లేదని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.

సాంస్కృతిక, వినోద వేడుకలను చేపట్టడం లేదని ఆ అధికారి చెప్పారు. కానీ ఐపీఎల్ క్లోజింగ్ సెర్మనీ కోసం మాత్రం భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐతో పాటు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఘనంగా క్లోజింగ్ సంబరాలను నిర్వహించాలని భావిస్తున్నట్లు ఓ మీడియా తన కథనంలో రాసింది. 2025లో కోల్‌కతాలో ఓపెనింగ్ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించారు. షారూక్ ఖాన్, శ్రేయాస్ ఘోషల్, కరన్ అజులా ఆ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే.

## 'మేము వీఐపీలం..

## ఐపీఎల్ టికెట్ల కోసం క్యూలో నిల్చోవాలా'?




**ముంబై:** మరో రెండు రోజుల్లో ఐపీఎల్ సందడికి తెరలేవనుంది. స్టార్ ఆటగాళ్ల మెరుపులను కళ్లారా చూసేందుకు అభిమానులు టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. ఆన్‌లైన్‌లో కొందరు నిమిషాల్లో, మరికొందరు గంటలకొద్దీ క్యూలైన్లలో నిల్చొని మరీ టికెట్లు సంపాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు కొందరు బెదిరింపులకు దిగుతున్నారు. కర్నాటక ఎమ్మెల్యే తమకు ఐపీఎల్ టికెట్లు ఇవ్వాలని, మైదానంలో ప్రత్యేక సీట్లు కేటాయించాలని రాష్ట్ర క్రికెట్ సంఘాన్ని ఆదేశించారు.


చిన్నస్వామి స్టేడియంలో శనివారం ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌తో ఐపీఎల్ మొదలవ్వనుంది. ఇప్పటికే మ్యాచ్ టికెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. ఈ పరిస్థితుల్లో కర్నాటక ఎమ్మెల్యే టికెట్ల కోసం డిమాండ్ చేశారు. హుంగుండ్ శాసనసభ్యుడైన విజయానంద్ కషపనవర్ గురువారం కర్నాటక క్రికెట్ సంఘానికి టికెట్ల గురించి కొన్ని ఆదేశాలిచ్చారు.

'మార్చి 28న ఐపీఎల్ మ్యాచ్ జరుగనుంది. ఎమ్మెల్యేలు, మంత్రులు, వారి కుటుంబ సభ్యులకు కర్నాటక క్రికెట సంఘం టికెట్లు ఇవ్వడం లేదు. కానీ, ప్రభుత్వం నుంచి కేఎస్‌సీఏ అన్నిరకాల ప్రయోజనాలు పొందుతోంది. అయినా కర్నాటక క్రికెట్ సంఘం ఎమ్మెల్యేలను మాత్రం గౌరవవించడం లేదు. అందుకని మేము ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాం.

ఐపీఎల్ టికెట్ల విషయాన్ని ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీలో లేవనెత్తారు. నేను వారి ప్రతిపాదనకు అంగీకరిస్తున్నా. ఎమ్మెల్యేలకు కనీసం ఐదు టికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరాను' అని విజయానంద్ తెలిపారు. అంతేకాదు మైదానంలో తమకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మేము వీఐపీలం. అందరిలా మేము ఐపీఎల్ టికెట్ల కోసం క్యూలో నిల్చోలేం. మేము గత సీజన్‌లో ఐపీఎల్ మ్యాచ్ చూసేందుకు వెళ్లాం. చాలాసేపు క్యూలో నిల్చున్నాం. సాధారణ ప్రజల మాదిరిగానే మమ్మల్ని గ్యాలరీలోకి పంపించారు. ఈసారి అలా జరగదు అని ఆయన కర్నాటక క్రికెట్ సంఘం తీరుపై విమర్శలు గుప్పించారు.

## హైదరాబాదీలకు గుడ్‌న్యూస్..

## ఉప్పల్‌లో టీమిండియా టీ20, వన్డే మ్యాచ్ ఖరారు..!



**న్యూఢిల్లీ:** రికార్డు స్థాయిలో మూడోసారి పొట్టి ప్రపంచకప్‌తో చరిత్ర సృష్టించిన భారత జట్టు ఐపీఎల్ తర్వాత బిజీగా ఉండనుంది. టీమిండియా 2026-27 సీజన్‌లో తీరిక లేకుండా మ్యాచ్‌లు ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియాతో ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్ తలపడనుందని గురువారం బీసీసీఐ తెలిపింది. ఇవి మొత్తం 22 మ్యాచ్‌లు ఉండగా.. వీటిలో రెండింటికి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికవ్వనుంది. బెంగళూరు, గువాహటి, అహ్మదాబాద్, రాంచీలోనూ భారత జట్టు రెండేసి మ్యాచ్‌లు ఆడనుంది.

స్వదేశంలో అదిరే ఆటతో పొట్టి వరల్డ్‌కప్‌ను ముద్దాడిన టీమిండియా వచ్చే వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ఈ ఏడాది కీలక మ్యాచ్‌లు ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ముఖ్యమైన ద్వైపాక్షిక సిరీస్‌లతో శుభ్‌మన్ గిల్ సేన ముందంజ వేయాలనే కసితో ఉంది. 2026-27 సీజన్ విషయానికొస్తే.. సొంతగడ్డపై 22 మ్యాచ్‌లతో ప్రేక్షకులను అలరించనుంది. మూడు ఫార్మాట్ల పరంగా చూస్తే 5 టెస్టులు, 9 వన్డేలు, 8 టీ20లు ఉన్నాయంతే. గత కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు దూరమైన హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రెండు గేమ్స్ జరుగనున్నాయి.

ద్వైపాక్షికి సిరీస్ కోసం సెప్టెంబర్‌లో భారత్‌కు వెస్టిండీస్ జట్టు రాబోతుంది. మూడు వన్డేలు, ఐదు టీ20ల కోసం కరీబియన్ జట్టు సెప్టెంబర్ -- అక్టోబర్‌లో ఇండియాలో ఉండనుంది. తిరువనంతపురం, గువాహటి, న్యూ ఛండీగఢ్ మూడు వన్డేలకు వేదికలుగా ఎంపికయ్యాయి. లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో భారత్, విండీస్ జట్లు టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ సిరీస్ అనంతరం డిసెంబర్ 13 నుంచి 27 వరకూ శ్రీలంకతో మూడేసి వన్డేలు, టీ20లు ఆడనుంది టీమిండియా. ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్‌లో వన్డేలు.. రాజ్‌కోట్, కటక్, పుణేలో పొట్టి క్రికెట్‌లో ఆతిథ్య భారత్‌ను లంక ఢీకొట్టనుంది. కొత్త ఏడాది(2027) ఆరంభంలో జింబాబ్వే జట్టు మూడు వన్డేల సిరీస్ కోసం ఇండియాకు రానుంది. వీటిలో ఒక మ్యాచ్‌కు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం ఎంపికవ్వగా.. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, ముంబైలోని వాంఖడేలో మిగతా రెండు వన్డేలు జరుగుతాయి. అనంతరం.. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌తో శుభ్‌మన్ గిల్ బృందం బిజీగా ఉండనుంది. జనవరి 21 నుంచి మార్చి 7వ తేదీ వరకూ ఇరుజట్లు ఐదు మ్యాచ్‌ల బోర్డర్ -- గవాస్కర్ ట్రోఫీలో తలపడతాయి. నాగ్‌పూర్, చెన్నై, గువాహటి, రాంచీ, అహ్మదాబాద్‌లో టెస్టు మ్యాచ్‌లు ప్రేక్షకులకు అసలైన క్రికెట్ మాజాను పంచడం ఖాయం.

# ఇది శాశ్వతమైన ప్రేమ..
# పెళ్లై నెల రోజులపై రష్మిక ఎమోషనల్ పోస్ట్

**విజయ్ దేవరకొండతో పెళ్లై నెల రోజులు పూర్తయిన సందర్భంగా రష్మిక పోస్ట్**

**పెళ్లిని విజయవంతం చేసిన స్నేహితులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**రష్మిక పెట్టిన లాంగ్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్**




**టాకీస్:** డైనమిక్ హీరో విజయ్ దేవరకొండతో తన వివాహ బంధానికి నెల రోజులు పూర్తయిన సందర్భంగా స్టార్ హీరోయిన్ రష్మిక మందన భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. గురువారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తమ పెళ్లికి సంబంధించిన అద్భుతమైన ఫోటోలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఓ సుదీర్ఘమైన నోట్ రాశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

"అప్పుడే పెళ్లై నెల రోజులు గడిచిపోయిందంటే నమ్మలేకపోతున్నాను. పెళ్లి అనేది ఎప్పుడో జరిగే దూరపు ఆలోచనలా అనిపించేది. కానీ ఇప్పుడు మేం పెళ్లి చేసుకుని నెల రోజులైంది. ఇది నమ్మశక్యంగా లేదు. ఇది శాశ్వతమైన ప్రేమ" అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ మొత్తం ప్రయాణంలో తనకు కవచంలా నిలిచిన స్నేహితులను ఆమె ఎంతగానో కొనియాడారు. తన పెళ్లిని ఒక అద్భుతంగా మార్చిన వారికి రష్మిక ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యంగా తన స్నేహితురాలు ప్రియా మాగంటి గురించి ప్రస్తావిస్తూ.. "ఎన్నో ఏళ్లుగా నువ్వు నాకు ఒక బలమైన స్తంభంలా నిలిచావు. ఈ పెళ్లి ఇంత గొప్పగా జరిగిందంటే దానికి కారణం నువ్వే. నీకు కృతజ్ఞతలు అనే పదం కూడా సరిపోదు. నాకు ఏమీ తోచనప్పుడు నీకే ఫోన్ చేస్తాను. నువ్వు ఎప్పుడూ నాకు అందుబాటులో ఉంటావు" అని ఎమోషనల్ అయ్యారు. అలాగే, తమ వినూత్న ఆలోచనలకు రూపమిచ్చి, పెళ్లిని అద్భుతంగా తీర్చిదిద్దిన వెడ్డింగ్ ప్లానర్ అర్పితను, ఆమె బృందాన్ని ఎంతగానో ప్రశంసించారు. తమ ఆలోచనలకు అనుగుణంగా ఆభరణాలు రూపొందించిన వారికి కూడా ధన్యవాదాలు చెప్పారు.

తన జీవితంలో ఉన్న మహిళా స్నేహితుల గురించి చెబుతూ.. "మీరంతా నన్ను ఎప్పుడూ వాస్తవంలో, ప్రశాంతంగా ఉంచుతారు. ఇదే నా చిన్న ప్రపంచం" అని పేర్కొన్నారు. పెళ్లి రోజుల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పూర్తి ఆనందంగా గడపమని సలహా ఇచ్చిన తన ఆప్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వారి వల్లే తమ పెళ్లి వేడుకలను పూర్తిగా ఆస్వాదించగలిగామని వివరించారు. ప్రస్తుతం రష్మిక షేర్ చేసిన ఈ ఫోటోలకు, పోస్ట్‌కు అభిమానులు, నెటిజన్లు శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట, ఇటీవలే వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే.




# గ్లామర్ డోస్ పెంచిన కియారా అద్వాని

**టాకీస్:** హిందీ సినిమాల ద్వారా కెరీర్‌ను ప్రారంభించిన కియారా అద్వానీ అక్కడ మంచి గుర్తింపు సంపాదించుకున్న తర్వాత టాలీవుడ్ వైపు అడుగులు వేసింది. ఈమె సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కిన 'భరత్ అనే నేను' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీ మంచి విజయం సాధించింది. ఆ తర్వాత తక్కువ కాలంలోనే రామ్ చరణ్ తో కలిసి నటించిన 'వినయ విధేయ రామ' చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా భారీ డిజాస్టర్‌గా నిలిచింది. ఈ మూవీ తర్వాత ఈమె తెలుగులో చాలా కాలం పాటు సినిమాలు చేయలేదు. అలా చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత మరోసారి రామ్ చరణ్ హీరోగా రూపొందిన 'గేమ్ చేంజర్' చిత్రంలో హీరోయిన్గా నటించింది. కానీ ఈ మూవీ కూడా ఈ ముద్దుగుమ్మకు నిరాశనే మిగిల్చింది. కొంతకాలం క్రితం ఈమె హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ హీరోలుగా తెరకెక్కిన 'వార్ 2' చిత్రంలో హీరోయిన్గా నటించింది. ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టినప్పటికీ, ఇందులో ఈమె తన అందాలతో మాత్రం యువత మనసును కొల్లగొట్టింది. సినిమాల్లో ఇప్పటికే అనేక సార్లు తన అందాలతో ప్రేక్షకులను అలరించిన ఈ నటి సోషల్ మీడియాలో కూడా ఏమాత్రం తగ్గడం లేదు. తాజాగా ఈమె తనకు సంబంధించిన కొన్ని ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అందులో ఈ బ్యూటీ బ్రౌన్ కలర్‌లో పొడవాటి టైట్ స్టైల్ గౌన్ ధరించి ఎంతో ఆకర్షణీయంగా నిలబడి స్టిల్స్ ఇచ్చింది. ఇందులో ఆమె ఒక చేతిని తలపై ఉంచి, తన హెయిర్‌ను ముందుకు వేసి కిల్లింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటోంది. ఈమె ధరించిన నెక్లెస్ ఆమె అందాన్ని మరింతగా పెంచింది. ఈ ఫోటోలలో ఈ బ్యూటీ ఎద అందాలు ఫోకస్ అయ్యేలా స్టిల్స్ ఇవ్వడంతో, సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# తెరపైకి మరో రామాయణ కావ్యం

**వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల**




**టాకీస్:** భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ అందిస్తున్నాడు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది కథను అందిస్తున్నారు. మరోవైపు ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

**ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్**




**టాకీస్:** పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ (ఖజీలిజీని ఐజీ÷ాజీని) ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజిక్‌లను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను. మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్ట్‌లు చేయలేకపోయా. ఎన్టీఆర్‌తో 'ఎంఎల్ఏ' చేద్దాం అనుకున్నా. కానీ, కుదరలేదు. క్యాన్సిల్ అయిన ప్రాజెక్ట్‌లకు వర్క్ చేసి కూడా పట్టాలెక్కించలేకపోయా. ఇకనుంచి అలా జరగదు. చాలా కథలు రాసుకున్నా. వరుసగా తెరకెక్కిస్తాను.

# వివేక్ అగ్నిహోత్రి మూవీ...ఆపరేషన్ సిందూర్



**టాకీస్:** 'ది కాశ్మీర్ ఫైల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి వివాదస్పాద చిత్రాలతో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించాడు. 'ఆపరేషన్ సిందూర్' అనే టైటిల్‌తో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం కోసం ఆయన ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్‌తో (టీ-సిరీస్) చేతులు కలిపినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టైనీ' ధిల్లాన్ రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, భారత సాయుధ దళాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో సాగించిన లోతైన పరిశోధనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. కేవలం శబ్దం చేయడం కోసం కాకుండా, వాస్తవాలను క్లారిటీతో, సినిమా మాయాజాలంతో ప్రపంచానికి చాటి చెప్పడమే తమ లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. పల్లవి జోషి, వివేక్ అగ్నిహోత్రి తమ 'ఐ యామ్ బుద్ధ' ప్రొడక్షన్స్‌పై టీ-సిరీస్‌తో కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# రామ్‌చరణ్ కంటికి స్వల్ప సర్జరీ


**డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిరు**



**టాకీస్:** 'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబంతో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరించారు.డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పెద్ది టీమ్ కూడా స్పందించింది. చరణ్ తిరిగి షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టుగా తెలిపింది. గాయం చిన్నదే కావడంతో సినిమా పనులకు పెద్దగా ఆటంకం కలగదని రామ్ చరణ్‌తో పాటు చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

# ధురంధర్ ప్రచారంపై చర్యలు తప్పవు

**దర్శకుడు ఆదిత్య ధర్ హెచ్చరిక**



**టాకీస్:** దర్శకుడు ఆదిత్య ధర్ తన తాజా చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై స్పందించారు. నెట్టింట వైరల్ అవుతున్న ఒక మార్ఫింగ్ ఫోటోపై ఆయన స్పష్టతనిచ్చారు. అది సినిమాకు సంబంధించినది కాదంటూ పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా 'ధురంధర్2' చిత్రానికి లభిస్తోన్న ఆదరణ చూసి నా హృదయం ఆనందంతో ఉప్పొంగుతోంది. అయితే, కొంతమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి మా అధికారిక ప్రోమోలను మారుస్తూ తప్పుడు కథనాలను సృష్టిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ముఖ్యంగా, ఈ చిత్రంలోని హంజా (జస్కీరత్) పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పూర్తిగా అబద్ధం. మా సినిమాలో కానీ, మేము విడుదల చేసిన ఏ ఇతర అధికారిక వీడియోల్లో కానీ అలాంటి సీన్ లేదు. ఇది కేవలం ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించాలని కొందరు చేస్తోన్న పని. సిక్కులు అంటే నాకెంతో గౌరవం. ఈ చిత్రంలో ప్రతి పాత్రను ఎంతో బాధ్యతతో వారిపై గౌరవంతోనే చిత్రీకరించాం. ఏఐతో సృష్టించిన ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరుతున్నాను. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటాను అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'ధురంధర్ 2' మార్చి 19న విడుదలైంది. తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఏడు రోజుల్లో రూ.1000కోట్ల క్లబ్‌లో చేరినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటివరకూ రూ.1,006 కోట్లు తన ఖాతాలో వేసుకుంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341